Published from Eluru PRGI NO:APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఏలూరు ELURU

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| సంపుటి:01 | సంచిక:259 | బుధవారం | అక్టోబరు 08, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ |
| Vol.No.01 | Issue No.259 | Wednesday | 08,October 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3\- |

published from Vijayawada, Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Tirupathi Circulated at AndhraPradesh & Telangana

# ఆన్‌లైన్‌లో నా డీప్ ఫేక్ వీడియోలు కూడా చూశాను

## నిర్మలా సీతారామన్

**ఆన్‌లైన్‌లో తన డీప్‌ఫేక్ వీడియోలు ఉన్నాయని చెప్పిన నిర్మలా సీతారామన్**

**ఏఐతో గొంతులు, గుర్తింపు మార్చి మోసాలకు పాల్పడుతున్నారని హెచ్చరిక**

**పెట్టుబడిదారుల కోసం సెబీ, ఎన్‌పీసీఐ ప్రత్యేక యూపీఐ హ్యాండిల్స్**

**యూపీఐ ఐడీ, ఖాతా వివరాలు సరిచూసేందుకు 'సెబీ చెక్' ఫీచర్**

**ఏఐ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారే సత్తా భారత్‌కు ఉందని ధీమా**

న్యూఢిల్లీ:కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ డీప్‌ఫేక్ టెక్నాలజీ ప్రమాదంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్‌లో తన ముఖంతోనే సృష్టించిన పలు డీప్‌ఫేక్ వీడియోలు ప్రచారంలో ఉన్నాయని, ప్రజలను తప్పుదోవ పట్టించి, వాస్తవాలను వక్రీకరించేందుకే వీటిని రూపొందిస్తున్నారని ఆమె అన్నారు. ముంబైలో మంగళవారం జరిగిన 'గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025' కార్యక్రమంలో ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. టెక్నాలజీ పెరిగేకొద్దీ ఆర్థిక మోసాల స్వరూపం కూడా పూర్తిగా మారిపోయిందని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇదివరకటిలా ఫైర్‌వాల్స్‌ను బద్దలు కొట్టడం కాద ని, ఇప్పుడు నేరుగా ప్రజల నమ్మకాన్నే హ్యాక్ చేస్తు న్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "కృత్రిమ మేధ (ఏఐ)ను ఉపయోగించి నేర గాళ్లు గొంతులను అనుకరిస్తున్నారు, వ్యక్తుల గుర్తిం పును క్లోన్ చేసి అచ్చం నిజమైన వీడియోల లాంటివి సృష్టిస్తున్నారు. వీటి ద్వారా ప్రజలను సులభంగా మోసం చేస్తున్నారు" అని ఆమె వివరించారు.



మిగతా 2లో



# అత్యంత శోభాయమానంగా గిరి ప్రదక్షిణ

**పౌర్ణమి వేకువజామున అమ్మవారికి పూజలు చేసిన భక్తజనం**

**జై భవాని.. జై జై భవాని నామస్మరణతో మార్మోగిన గిరి ప్రదక్షిణ**

**భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన ఈవో శీనా నాయక్**

**ప్రజాభూమి ప్రతినిధి, ఇంద్రకీలాద్రి,(విజయవాడ):** ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గ అమ్మవారి పౌర్ణమి గిరి ప్రదక్షిణ మంగళవారం వేకువజామున అత్యంత వైభవంగా జరిగింది. అమ్మవారి గిరి ప్రదక్షిణ ప్రారంభానికి ముందు ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) వి.కె. శీనానాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించి, దృష్టి దోష నివారణకు గుమ్మడి కాయను కొట్టారు. కాబోయే నూతన చైర్మన్ బోర్ర రాధాకృష్ణ, దేవాదాయ శాఖ ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ జె సి భ్రమరాంబ ఇరువురు విశేష అతిథులుగా పాల్గొని ఉన్నారు.గిరి ప్రదక్షిణలో అశేష భక్తజనం ఉత్సాహంగా పాల్గొన్నారు.

మిగతా 2లో



# నారావారిపల్లెలో సీఎం చంద్రబాబు కుటుంబం... రామ్మూర్తినాయుడుకు నివాళి

ప్రజాభూమిప్రతినిధి,తిరుపతి: ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులు తమ స్వగ్రామం నారావారిపల్లెను సందర్శించారు. కుటుంబపర మైన ఒక ముఖ్యమైన కార్యక్రమంలో పాల్గొనేందుకు వారు గ్రామానికి విచ్చేశారు. చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తినాయుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా నేడు సంవత్సరీకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో పాటు ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు.



మిగతా 2లో



# ప్రధాని శ్రీశైలం పర్యటన ఖరారు

ప్రజాభూమిప్రతినిధి,నంద్యాల: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 16న శ్రీశైలం క్షేత్ర పర్యటన ఖరారైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తెలిపారు. శ్రీశైలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోది పర్యటించే ప్రదేశాలైన ఛత్రపతి శివాజి స్ఫూర్తి కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించి నట్లు చెప్పారు. ఈరోజు (మంగళవారం) శివాజి రాజదర్బార్, శివాజి ధ్యాన మందిరం ఏర్పాట్లను ఎంపీ బైరెడ్డి, శబరి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పరిశీలించారు. అనంతరం మాధవ్ మాట్లాడుతూ.. సరళీకృత జీఎస్టీ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమానికి ఈనెల 16న కర్నూలులో ప్రధాని మోదీ పాల్గొంటారని తెలిపారు.

మిగతా 2లో

# అక్టోబరు 10 నుంచి రచ్చబండ కార్యక్రమం

**అక్టోబరు 9న నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శించనున్న జగన్**

**అక్టోబరు 10 నుంచి నవంబర్ 22వరకూ రచ్చబండ కార్యక్రమం**

**రచ్చబండ కార్యక్రమాల ద్వారా కోటి సంతకాల సేకరణ**

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి: :- అక్టోబరు 9న నర్సీపట్నం మెడికల్ కాలేజీని వైసిపి అధినేత జగన్ సందర్శించనున్నారు. అక్టోబరు 10 నుంచి నవంబర్ 22వరకూ రచ్చబండ కార్యక్రమం చేపట్టనున్నారు. మెడికల్ కాలేజీల ప్రైవటీకరణపై కరపత్రాలు పంపిణీ చేయనున్నట్టు జగన్ చెప్పారు. కోటి సంతకాలను రచ్చబండ కార్యక్రమాల ద్వారా సేకరిస్తామని ఆయన వెల్లడించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కనీసం ప్రతి పంచాయతీ నుంచి 500 మందితో సంతకాలు సేకరిస్తామన్నారు. మంగళవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నేతలతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక విషయాలను వెల్లడించారు. కాగా, ఈ సమావేశంలో జగన్ మాట్లాడుతూ.. 'అక్టోబరు 28న నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు ఉంటాయి. నియోజకవర్గ స్థాయిలో ఉన్న అధికారికి డిమాండ్ పత్రాలను సమర్పించాలి. జిల్లా కేంద్రాల్లో నవంబర్ 12న ర్యాలీలు జరుగుతాయి. ఒక జిల్లాలో నేను కూడా పాల్గొంటాను. నవంబర్ 23న నియోజకవర్గ కేంద్రాల నుంచి సేకరించిన సంతకాలు జిల్లా కేంద్రానికి చేరుకుంటాయి. నవంబర్ 24న సేకరించిన సంతకాలతో కూడిన వాహనాలను జిల్లా కేంద్రంలో జెండా ఊపి విజయవాడకు తరలిస్తారు. సేకరించిన ఈ సంతకాలు గవర్నర్ గారికి అప్పగించే కార్యక్రమం తదుపరి జరుగుతుంది' అని వైఎస్ జగన్ తెలిపారు. వైసిపి హయాంలో విద్యార్థుల డ్రాపౌట్లు లేవు. కూటమి పాలనలో ప్రభుత్వ స్కూళ్లలో ఐదు లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు.

మిగతా 2లో



**జగన్‌కు హెలికాప్టర్ ఓకే.. రోడ్ షోకు నో పర్మిషన్**

# భౌతికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్ బహుమతి




న్యూఢిల్లీ:2025 సంవత్సరానికి గాను భౌతికశాస్త్ర విభాగంలో నోబెల్ బహుమతిను ముగ్గురు అమెరికన్ శాస్త్రవేత్తలు సంయుక్తంగా గెలుచుకున్నారు. జాన్ క్లార్క్,మైఖేల్ హెచ్. డివోరెట్, మరియు జాన్ ఎం. మార్టినిస్ లను ఈ గౌరవానికి ఎంపిక చేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రకటించింది.

మిగతా 2లో

# పేద విద్యార్థికి వైద్య విద్య.. ఇదే కూటమి సర్కార్ లక్ష్యం -మంత్రి సత్యకుమార్



ప్రజాభూమిప్రతినిధి,విశాఖపట్నం: గత ప్రభుత్వం అసమర్థ పాలన వలన మెడికల్ కళాశాలలకు ఈ దుస్థితి వచ్చిందని మంత్రి సత్య కుమార్ వ్యా ఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పార్వతీపురం జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే గత ఐదేళ్లలో కనీసం భూసేకరణ కూడా చేయలేదని..

మిగతా 2లో

# మున్సిపాల్టీల్లో ఘన,ద్రవ వ్యర్థాలు,డ్రైనేజి,రోడ్లు,వీధి దీపాల నిర్వహణ పక్కాగా చేపట్టాలి



**-రెండేళ్లలో మున్సిపాల్టీల్లో 90 శాతం ఇళ్లకు తాగునీరు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేసాం**

**-ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి**


**-నిర్మాణాలు పూర్తయ్యే టిడ్కో ఇళ్లను ప్రతి శనివారం లబ్ధిదారులకు కేటాయించాలి**

**-వచ్చే జూన్ నాటికి టిడ్కో ఇళ్ల నిర్మాణం వంద శాతం పూర్తి చేయాలి**

**-మున్సిపల్ కమిషనర్లతో వర్క్ షాప్ లో మంత్రి నారాయణ**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- పట్టణాల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి నారాయణ అన్నారు...ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా మున్సిపల్ కమిషనర్లు చొరవ తీసుకోవాలని సూచించారు..మున్సిపల్ కమిషనర్లు, ఇంజినీర్లతో ఆ శాఖ డైరెక్టర్ కార్యాలయంలో మూడు రోజుల పాటు వర్క్ షాప్ జరుగుతుంది...ఈ వర్క్ షాప్ నకు మంత్రి నారాయణ హాజరయ్యారు...రాష్ట్రంలోని 77 మున్సిపాల్టీల కమిషనర్లు, ఇంజినీర్లతో మూడు రోజుల పాటు వేర్వేరుగా వర్క్ షాప్ జరగనుంది.. మొదటి రోజు వర్క్ షాప్ నకు 29 మున్సిపాల్టీల నుంచి అధికారులు హాజరయ్యారు...పట్టణాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఈ వర్క్ షాప్ లో ప్రధానంగా చర్చించారు.2029 లోగా పూర్తి చేయాల్సిన అభివృద్ధి ప్రాజెక్ట్ లపై అధికారులకు పలు సూచనలు చేసారు..ఆ తర్వాత పట్టణాభివృద్ధిపై అధికారులకు మంత్రి నారాయణ దిశానిర్దేశం చేసారు.మున్సిపాల్టీల్లో ఘన,ద్రవ వ్యర్థాల నిర్వహణ, డ్రైనేజి,రోడ్లు, వీధి దీపాల నిర్వహణ

మిగతా 2లో



# ద్రోణి ప్రభావంతో నేడు భారీ వర్షాలు


ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- ద్రోణి ప్రభావంతో బుధవారం అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఉత్తరాంధ్ర, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

మిగతా 2లో

# హర్యానా సీనియర్ ఐపిఎస్ అధికారి ఆత్మహత్య



రాయ్‌పూర్ : హర్యానా సీనియర్ ఐపిఎస్ అధికారి పురాన్ కుమార్ తనను తాను కాల్చుకుని ఆత్మ హత్య చేసుకున్నట్లు సీనియర్ అధికారులు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం చండీగఢ్‌లోని సెక్టార్ 11లోని తన నివాసంలో ఆయన గన్‌తో కాల్చుకున్నారని అన్నారు. ఎస్‌హెచ్‌ఓ మరియు ఆయన బృందం సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్నారు. సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరీ (సిఎఫ్‌ఎస్‌ఎల్) బృందం సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తోందని, దర్యాప్తు కొనసాగుతోందని సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కున్వర్‌దీప్ కౌర్ తెలిపారు.2001 బ్యాచ్ అధికారి అయిన పురాన్‌కుమార్, అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 29న రోVతక్‌లోని సునారియాలోని పోలీస్ శిక్షణా కేంద్రం (పిటిసి)లో నియమితులయ్యారు. ఆయన భార్య అమన్ ఐఎఎస్ అధికారి. ఆమె ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్నారు. బుధవారం సాయంత్రం భారత్‌కు తిరిగి రానున్నారు.




# వైయస్ఆర్‌సీపీ టాక్స్‌కర్నూల్ యూట్యూబ్ ఛానల్ ప్రారంభం

## వైయస్ జగన్ చేతుల మీదుగా ఆవిష్కరణ

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి: :- వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైయ స్ఆర్‌సీపీ టాక్స్ - కర్నూల్ యూట్యూబ్ ఛానల్‌ను పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిం చా రు. పార్టీకి సంబంధించిన అన్ని కార్యక్ర మా లు ప్రజలకు, పార్టీ శ్రేణులకు చేరవేసేందుకు యూట్యూబ్ ఛానల్ ఉపయోగకరంగా ఉం టుందని వైయస్ జగన్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డిని అభినందించారు. కూట మి ప్రభుత్వ వైఫల్యాలను సోషల్ మీడియా వేదికగా ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని సూచించారు.

కార్యక్రమంలో వైయస్ఆ ర్‌సీ పీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, కర్నూలు జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎస్.వి. మోహన్ రెడ్డి, నంద్యాల జిల్లా పార్టీ అధ్యక్షుడు కాటసాని రామ్‌భూపాల్ రెడ్డి, కర్నూలు నగర మేయర్ బి.వై.రామయ్య, కర్నూలు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి హనుమంత రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# సంపాదకీయం

## బీజేపీ హవాను తట్టుకుంటేనే.. నితీష్ భవిత!

బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు రంగం రెడీ అయింది. వచ్చే నెల 6, 11 తేదీలలో రెండు దశల్లో 243 స్థానాలు ఉన్న బీహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. అయితే.. ఈ పోరు సాదాసీదా కాదు!. ఏదో ఒక ఎన్నికలు మాత్రమే కాదు.. ఒక పార్టీకి, ఒక నేతకు.. కూడా పెద్ద పరీక్ష. అంతకన్నా.. అగ్నిపరీక్షేనని చెప్పాలి. అయితే.. చిత్రం ఏంటంటే.. ఆ పార్టీ-ఆనేత ఇద్దరూ కూడా కలిసే ఉన్నా రు. కలి విడిగానే ఇప్ప టి వరకు ప్రభు త్వాన్ని నడిపి స్తున్నారు. అటు కేంద్రంలోనూ కలిసి సాగుతున్నారు. అయితే.. చిత్త చాప ల్యం.. చాంచల్యం రెండూ ఉన్న ఆ నేత.. సీఎం నితీష్ కుమార్.. ఎలాంటిఅడుగులు వేస్తా రన్నది ఇప్పుడు ప్రశ్నా ర్థకం.ఎందుకంటే.. కలిసి ఉంటే కలదు సుఖం.. అని అనుకునే పరిస్థితి బీజేపీకి లేదు. ఎందుకంటే.. 2020లో బీజేపీ.. నితీష్ పార్టీ జేడీయూతో కలిసి అడుగులు వేసింది. రెండు పార్టీలు కూడా.. కలివిడిగానే ఎన్నికలకు వెళ్లాయి. ఇరు పార్టీలు కలిస్తే.. మెజారిటీ కూడా వచ్చింది. 2020 ఎన్నికల్లో జేడీయూకు.. 71 సీట్లు, బీజేపీకి 80 సీట్లు వచ్చాయి. రెండూ కలిపితే.. 151.. అంటే.. మెజారి టీ సాధించారు. కానీ, సీఎంసీటు విషయంలో బీజేపీ-నితీష్‌కు మధ్య ఏర్పడిన వివాదంతో ఆయన చెప్పాపెట్టకుండానే.. ఆర్జేడీతో చేతులు కలిపారు. అంటే.. అప్పటి వరకు మోసిన బీజేపీని పక్కన పెట్టేశారు. అయితే.. తర్వాత.. కాలంలో అంటే.. 2023లో మాత్రం మరోసారి బీజేపీని అక్కున చేర్చుకున్నారు. గత ఏడాది కలిసి ఎన్నికల్లో పోటీ చేశారు.సో.. దీనిని బట్టి.. నితీష్ చిత్త చాంచల్యంపై ముందుగానే ఒక అంచనా కువ చ్చిన.. బీజేపీ.. ఆయనను నమ్ముతున్నట్టే నటిస్తోం ది.. కలిసి ఉన్నట్టే వ్యవహరిస్తోంది. కానీ.. అవకాశం-అవసరం కోసం.. ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో ఇప్పుడు నితీష్ తనపట్టును నిలబెట్టుకుం టారా... లేదా అనేది చూడాలి. ప్రస్తుతం ఆయన మతిమ రుపుతో ఇబ్బంది పడుతున్నారు. తరచుగా అనారోగ్యానికి కూడా గురవు తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడుపొత్తుపై ఎన్నికలకు వెళ్లినా.. నవంబరు 14న(ఎన్నికల ఫలితం వచ్చే నాటికి) మళ్లీ సీఎం సీటుపై వివాదం ఖాయమన్న వాదన బలంగా వినిపిస్తోంది. ఎందుకంటే.. మళ్లీ సీఎం నేనే అని నితీష్ బహిరంగంగా అనలేక పోతున్నారు. ఈ విషయంలో బీజేపీ కూడా అంతర్మథనంతోనే ఉంది. ఈ నేపథ్యంలో కలిసి ఉన్నా.. సుఖం లేని ప్రయాణం మాదిరిగానే బీహార్‌లో బీజేపీ-నితీష్ వ్యవహారాలు ముందుకు సాగుతు న్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీదూకు డును తట్టుకునే అవసరం నితీష్‌కు ఉంటుంది. ఎందుకంటే.. ప్రస్తుత ఎన్నికల్లో కనీసంలో కనీసం తామే 150 స్థానాల్లో పోటీకి దిగుతామని.. బీజేపీ అంతర్గత చర్చల్లో చెబుతోంది. తద్వారా.. ఏకపక్షంగా విజయం దక్కించుకుంటే.. రేపు నితీష్‌ను పార్టీనే పక్కన పెడుతుంది. అందునా.. నితీష్ మతిమరుపు, అనారోగ్యాలపై అంతర్గత ప్రచారం కూడా జరుగుతోంది. అలాగని బహిరంగంగా వ్యాఖ్యలు చేస్తే.. కేంద్రంలో తమకు మద్దతు ఉపసంహరించే అవకాశం ఉంటుందన్న భీతి కూడా బీజేపీని వెంటాడుతోంది. సో.. ఎలా చూసుకున్నా.. బీజేపీ హవాను తట్టుకోవాల్సింది.. నితీషేనన్నది సుస్పష్టం. మరి ఏం చేస్తారో చూడాలి.





## అత్యంత శోభాయమానంగా గిరి ప్రదక్షిణ

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఈవో శీనా నాయక్ పాల్గొన్నారు. వారు ఆలయ స్థానాచార్యులు శివ ప్రసాద్ శర్మ , ముఖ్య అతిథులు శ్రీనివాస్ శాస్త్రి తో కలసి భక్తులతో శ్రీ అమ్మవారి గిరిప్రదక్షిణకు పాదయాత్రగా ముందుకు సాగారు. దీంతో భక్తుల్లో, ఆలయ సిబ్బందిలో మరింత ఉత్సాహం పెరిగింది. వేకువజామునే వేలాది మంది భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కనుల పండువగా జరిగిన ఈ దృశ్యాన్ని తిలకించిన భక్తులు ఆనందంలో మునిగిపోయారు. పౌర్ణమి గిరి ప్రదక్షిణ విజయవంతంగా ముగిసింది. పౌర్ణమి రోజున ఇంద్రకీలాద్రి చుట్టూ గిరి ప్రదక్షిణ చేయడం వల్ల కోరికలు నెరవేరి, సుఖసంతోషాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. గిరి ప్రదక్షిణ సాంప్రదాయాన్ని అనుసరించి వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆశీస్సులు పొందుతారు.

ఆధ్యాత్మిక వాతావరణం: ఈ గిరి ప్రదక్షిణలో సంప్రదాయ కళా ప్రదర్శనలతో ఆధ్యాత్మిక వాతావరణం తీసుకొని వచ్చారు.

## భౌతికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్ బహుమతి

మొదటిపేజీ తరువాయి

అణువుల స్థాయిలో మాత్రమే సాధ్యమనుకున్న క్వాంటం భౌతికశాస్త్ర సూత్రాలను, కంటికి కనిపించేంత పెద్ద ఎలక్ట్రిక్ సర్క్యూట్లో విజయవంతంగా ప్రదర్శించినందుకు వారికి ఈ అవార్డు దక్కింది.

క్వాంటం టన్నెలింగ్ పై విప్లవాత్మక పరిశోధన

క్వాంటం మెకానిక్స్ ప్రకారం, ఒక కణం తనకు అడ్డుగా ఉన్న గోడను దాటగలదనే సూత్రాన్ని టన్నెలింగ్ అంటారు. ఇది సూక్ష్మ స్థాయిలో మాత్రమే సాధ్యమని భావించిన అభిప్రా యాన్ని ముగ్గురు శాస్త్రవేత్తలు 1984-85 మధ్య చేసిన ప్రయోగాలతో తప్పు అని నిరూ పిం చారు. వారు రూపొందించిన సూపర్ కండక్టర్ సర్క్యూట్‌లో విద్యుత్ ప్రవహింపజేసినప్పుడు అందులోని కణాలు ఒక్కటిగా ప్రవర్తించడం గమనించి, క్వాంటం టన్నెలింగ్‌ను స్థూల స్థాయిలో నిరూపించారు. అదేవిధంగా, ఈ సర్క్యూట్ నిర్దిష్ట పరిమాణంలోనే శక్తిని గ్రహించడం లేదా విడుదల చేయడం ద్వారా ఎనర్జీ క్వాంటైజేషన్ను కూడా ప్రదర్శించారు.నోబెల్ కమిటీ ఛైర్ ఓల్ ఎరిక్సన్ మాట్లాడుతూ, క్వాంటం మెకానిక్స్ శతాబ్దాలుగా కొత్త ఆశ్చర్యాలను అందిస్తోంది. ఇది భవిష్యత్ డిజిటల్ టెక్నాలజీలకు పునాది అని అన్నారు.ఈ పరిశోధనల ఫలితంగా క్వాంటం కంప్యూటర్లు, క్వాంటం సెన్సార్లు, మరియు క్వాంటం క్రిప్టోగ్రఫీ వంటి సాంకేతికతలకు కొత్త దిశ లభించనున్నదని నిపుణులు భావిస్తున్నారు.

## ద్రోణి ప్రభావంతో నేడు భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి

మంగళవారం సాయంత్రం 5 గంటలకు కాకినాడ(జి) డి.పోలవరంలో 90మిమీ, అనకాపల్లిలో 70.5మిమీ, విజయనగరం(జి) చీపురుపల్లిలో 66.5మిమీ, కాకినాడ (జి) కోటనందూరులో64.7మిమీ, నెల్లూరు(జి) చినపవానిలో 57మిమీ, అల్లూరి (జి) పైనంపాడు 56. 5మిమీ వర్షపాతం నమోదైందని వెల్లడించింది.

## అక్టోబరు 10 నుంచి రచ్చబండ కార్యక్రమం

మొదటిపేజీ తరువాయి

రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కుతున్నారు. ఎరువుల పంపిణీలో కూడా స్కాంలు జరుగుతున్నాయి. దళారీలతో చేతులు కలిపారు. ప్రజారోగ్య వ్యవస్థను పూర్తిగా దెబ్బతీశారు. పేదలను ఇంకా అన్యాయం చేస్తున్నారు. వారిని మరింత పేదరికంలోని నెడుతున్నారు అని జగన్ మండిపడ్డారు.భవిష్యత్తులో కూడా ఉచితంగా నాణ్యమైన వైద్యం అందనీయకుండా కూటమి ప్రభుత్వం చేస్తున్నదని విమర్శించారు. ప్రతి జిల్లాల్లో గవర్నమెంటు కాలేజీ ఉండాలన్న సంకల్పంతో వైసిపి హయాంలో 17 మెడికల్ కాలేజీలు పెట్టాం. ప్రభుత్వం స్కూళ్లు, ఆస్పత్రులు, బస్సులు ఎందుకు నడుపుతుంది?. అలా చేయకపోతే ప్రైవేటు వాళ్లు ప్రజలను దోచుకుంటారు. ఇవి నడపకపోతే ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. ఈ విషయాన్ని ప్రజలకు బాగా అర్థమయ్యేలా చెప్పాలి అని జగన్ సూచించారు. అమరావతికి 50వేల ఎకరాలు సరిపోవని, మరో 50వేల ఎకరాలు సిఎం చంద్రబాబు సేకరిస్తున్నారు. మొదటి 50 వేల ఎకరాలకే మౌలిక సదుపాయాల కోసం రూ.1లక్ష కోట్లు ఖర్చు అవుతుందని చంద్రబాబు చెప్పారు. ఇప్పుడు కేవలం మౌలిక సదుపాయాలకే రూ. 2 లక్షల కోట్లు అవుతుందని చెప్తున్నారు. అలాంటి లక్షల మందికి, కోట్ల మందికి వైద్యం అందించి, చిరస్థాయిగా నిలబడే ఆస్తులైన మెడికల్ కాలేజీలను అప్పనంగా అమ్మేస్తున్నారు?. ఐదేళ్లలో రూ.5వేల కోట్లు పెట్టలేరా?. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి, ప్రజల్లో చైతన్యం చేయాల్సిన అవసరం ఉంది' అని నేతలను ఉద్దేశించి జగన్ అన్నారు.

## ప్రధాని శ్రీశైలం పర్యటన ఖరారు

మొదటిపేజీ తరువాయి

ప్రధాన మంత్రి మోదీ మొదటిసారిగా శ్రీశైలం రావడం శుభ పరిణామమని అన్నారు. ప్రధాని శ్రీశైలం పర్యటనతో క్షేత్ర వైభవం మరింత పెరుగుతుందన్నారు. శ్రీశైలం ప్రాంతం యొక్క విశిష్టత టూరిజం అభివృద్ధి ఈ ప్రాంతం యొక్క విశేషాలు ప్రపంచానికి తెలిసే అవకాశం ఉందని చెప్పారు. శ్రీశైలం మల్లన్న దర్శనం అనంతరం శివాజీ స్ఫూర్తి కేంద్రానికి ప్రధాన మంత్రి మోదీ చేరుకుంటారని మాధవ్ పేర్కొన్నారు.

## ఆన్‌లైన్‌లో నా డీప్ ఫేక్ వీడియోలు కూడా చూశాను

మొదటిపేజీ తరువాయి

ఇలాంటి మోసాల నుంచి పెట్టుబడిదారులను కాపాడేందుకు సెబీ, ఎన్‌పీసీఐ కీలక చర్యలు చేపట్టాయని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా సెబీలో రిజిస్టర్ అయిన బ్రోకర్ల కోసం '.brk', మ్యూచువల్ ఫండ్ సంస్థల కోసం '.mf' అనే ప్రత్యేకమైన యూపీఐ హ్యాండిల్స్‌ను ప్రారంభించినట్లు వెల్లడించారు. ఇప్పటికే 90 శాతానికి పైగా బ్రోకర్లు, అన్ని మ్యూచువల్ ఫండ్స్ ఈ విధానాన్ని అమలు చేస్తున్నాయని చెప్పారు.అంతేకాకుండా, 'సెబీ చెక్' అనే కొత్త ఫీచర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు.

దీని ద్వారా పెట్టుబడిదారులు డబ్బు పంపే ముందే బ్రోకర్లు లేదా సంస్థల యూపీఐ ఐడీ, బ్యాంకు ఖాతా వివరాలను (అకౌంట్ నంబర్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్) వెరిఫై చేసుకోవచ్చని సూచించారు. ఈ సదుపాయం వెబ్ పోర్టల్, సార్థి యాప్‌లో అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఫిన్‌టెక్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందని, ఆధార్, యూపీఐ, డిజిలాకర్ వంటివి ఆర్థిక కార్యకలాపాల స్వరూపాన్నే మార్చేశాయని అన్నారు. 1.3 బిలియన్ డాలర్లతో 'ఇండియా ఏఐ మిషన్' ప్రారంభించి భారత్ గ్లోబల్ ఏఐ రంగంలోకి దూసుకెళ్లిందని ఆమె గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ ఉత్పత్తులు, సేవలకు భారత్ ఒక గ్లోబల్ హబ్‌గా మారే సత్తా ఉందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. "బాధ్యతాయుతమైన నియంత్రణ అనేది పురోగతికి అడ్డుకట్ట కాదు, అది సురక్షితమైన ప్రయాణానికి సీట్‌బెల్ట్ లాంటిది" అని ఆమె వ్యాఖ్యానించారు.

## జగన్‌కు హెలికాప్టర్ ఓకే.. రోడ్ షోకు నో పర్మిషన్

ప్రజాభూమిప్రతినిధి,అనకాపల్లి జిల్లా: విశాఖపట్నం నుంచి మాకవరపాలెం వరకూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రోడ్ షోకు అనుమతి ఇవ్వలేమని అనకాపల్లి జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా ప్రకటించారు. మాకవరపాలెంలో నిర్మితమవుతున్న మెడికల్ కాలేజీ పనులను పరిశీలించడానికి ఈ నెల 9వ తేదీన జగన్ రానున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం అనకాపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ విశాఖ నుంచి మాకవరపాలెం వరకు 63 కిలో మీటర్ల జాతీయ రహదారిపై కాన్వాయ్‌తో రావడానికి వైసీపీ శ్రేణులు అనుమతులు కోరినట్లు తెలిపారు. విశాఖ నుంచి మాకవరపాలెం వరకు హెలికాప్టర్‌పై మాజీ సీఎం జగన్ వచ్చేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించినట్లు చెప్పారు. జాతీయ రహదారి రోడ్డు మార్గంలో కూడళ్ల వద్ద జన సమీకరణ చేసే ఆలోచనలు చేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు, ప్రజలకు అసౌకర్యం కలగకుండా రోడ్డు మార్గంలో మాజీ సీఎం జగన్ పర్యటించేందుకు అనుమతులు నిరాకరిస్తున్నట్లు చెప్పారు. మాకవరపాలెం మెడికల్ కళాశాల వద్ద హెలిపాడ్ ఏర్పాటు చేసి జగన్ మోహన్ రెడ్డి హెలికాప్టర్‌లో వచ్చేలా అనుమతి ఇచ్చామన్నారు.

తమిళనాడులో ఇటీవల విజ య్ నిర్వహించిన రోడ్ షోలో 41 మంది ప్రాణాలు కోల్పోగా, వందమందికి పైగా గాయపడ్డారని గుర్తుచేశారు. ఇలాంటి దురదృష్టకరమైన సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఇందులో భాగంగానే మాజీ సీఎం జగన్ 63 కిలోమీటర్ల మేర కాన్వాయ్‌తో ప్రయాణించేందుకు అనుమతిని నిరాకరించామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా స్పష్టం చేశారు.

## పేద విద్యార్థికి వైద్య విద్య..ఇదే కూటమి సర్కార్ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

హాస్పిటల్ నిర్మాణానికి టెండర్లు కూడా పిలవలేదని మండిపడ్డారు.గత ఐదేళ్లలో మెడికల్ కళాశాలల నిర్మాణం కోసం పట్టించుకోలేని వైసీపీ నాయకులు ఇప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. పాడేరులో మెడికల్ కళాశాలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా చేయకపోతే కూటమి ప్రభు త్వం వచ్చిన తర్వాత పూర్తి చేశామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గిరిజన ప్రాంతాలను విస్మరించిందని.. గిరిజన విశ్వవిద్యాలయం రాకుండా అడ్డుకున్నారని విమర్శించారు.

గత వైసీపీ ప్రభుత్వం పాపాలు తమకు శాపాలుగా మారాయని వ్యాఖ్యలు చేశారు. పీపీపీకి ప్రైవేటైజేషన్‌కు తేడా తెలియకుండా వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారని మంత్రి దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో వైద్య కళాశాలలో నిర్మించి ఉంటే ఇప్పుడు ఈ సమస్య ఉండేది కాదన్నారు. వైద్య విద్యను రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందని స్పష్టం చేశారు. గతంలో తాము చేయలేని పనిని కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుందని వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారుని వ్యాఖ్యలు చేశారు.వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అనారోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చితే.. తాము ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా నిర్మాణం చేస్తున్నామని వెల్లడించారు. పాఠశాలలలో కనీసం నిర్వహణ పనులు గత ప్రభుత్వం చేయలేదన్నారు. 'జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం మెడికల్ కళాశాలల పరిశీలనకు వస్తే అదే సమయంలో నేను వస్తాను. మెడికల్ కళాశాలల పరిస్థితిని జగన్‌మోహన్ రెడ్డికి వివరిస్తాను. జగన్ ప్యాలెస్ పూర్తిస్థాయిలో నిర్మాణం చేసే వరకు లోపలికి వెళ్లారా. నర్సీపట్నం మెడికల్ కళాశాల పరిశీలనకు వస్తున్న జగన్ పార్వతీపురంలో నిర్మించిన మెడికల్ కళాశాల చూసి అక్కడ పరిస్థితిని వివరించాలి. జగన్ ప్రజలను అసత్యాలు చెప్పి నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలు జగన్ కు గుణపాఠం చెప్పిన మార్పు రావడం లేదు. జగన్ ఆత్మ పరిశీలన చేసుకొని బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నాయకునిలా వ్యవహరించాలి. జగన్‌కు అసెంబ్లీకి రమ్మని సవాల్ విసిరినా రాలేదు' అంటూ మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యలు చేశారు.

## నారావారిపల్లెలో సీఎం చంద్రబాబు కుటుంబం...

మొదటిపేజీ తరువాయి



నారావారిపల్లెలోని వారి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో రామ్మూర్తినాయుడు తన యుడు, నటుడు నారా రోహిత్ సంవత్సరీకం క్రతువు నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులందరూ కలిసి రామ్మూర్తినాయుడు స్మృతివనం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన స్మృతులను గుర్తుచేసుకుని పుష్పాంజలి అర్పించారు.

ఈ కుటుంబ కార్యక్రమానికి సంబంధించిన పలు ఫొటోలను మంత్రి నారా లోకేశ్ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు.

చంద్రబాబు, లోకేశ్, భువనేశ్వరి, నారా రోహిత్‌తో పాటు ఇతర బంధువులు కూడా ఈ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మున్సిపాల్టీల్లో ఘన,ద్రవ వ్యర్థాలు,డ్రైనేజి,రోడ్లు,వీధి దీపాల నిర్వహణ పక్కాగా చేపట్టాలి

మొదటిపేజీ తరువాయి

పక్కాగా చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు.రాష్ట్రంలో పేరుకుపోయిన లెగసీ వేస్ట్ 85 లక్షల మెట్రిక్ టన్నులు ఇప్పటికే తొలగించగా....మరో 20 లక్షల టన్నుల లెగసీ వేస్ట్ ను డిసెంబర్ నెలాఖరుకు తొలగిస్తామన్నారు...జనవరి నుంచి ఘన వ్యర్థాలు పూర్తిగా ప్రాసెస్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు...అలాగే ప్రస్తుతం ఉన్న రెండు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల లకు అదనంగా కొత్తగా మరో 6 ప్లాంట్లను ఏర్పాటుచేస్తున్నామని...ఇవన్నీ పూర్తయితే రాష్ట్రంలోని మున్సిపాల్టీలు డంపింగ్ యార్డ్ రహితంగా మారతాయన్నారు.మరోవైపు ద్రవ వ్యర్థాల నిర్వహణ అత్యంత కీలకం అన్న మంత్రి నారాయణ....ప్రతిరోజూ ఇళ్లలో ఉపయోగించిన నీటితో పాటు వర్షపు నీరు కోసం కాలువల నిర్మాణం చేపడుతున్నామన్నారు...అమృత్ పథకం 2 ద్వారా మున్సిపాల్టీల్లో రాబోయే రెండేళ్లలో 90 శాతం ఇళ్లకు తాగునీరు అందించేలా ముందుకెళ్తున్నామన్నారు..ఇక డ్రైనేజిలు,రోడ్లు,వీధి దీపాల కోసం వివిధ పథకాల నిధులతో పాటు మున్సిపాల్టీల నిధులు వినియోగించాల్సి ఉందన్నారు.ప్రాధాన్యతా క్రమంలో ఈ అభివృద్ధి పనులను పూర్తి చేయాలి.. అమృత్,ఆసియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్ మెంట్ బ్యాంక్(AIIB),అర్బన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్(UIDF) నిధుల ద్వారా డ్రింకింగ్ వాటర్,డ్రైనేజి నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు..మరోవైపు మున్సిపాల్టీల్లో టిడ్కో ఇళ్ల నిర్మాణం,ప్రస్తుత పరిస్థితిపైనా అధికారులకు పలు సూచనలు చేసారు ...నిర్మాణాలు పూర్తవుతున్న ఇళ్లను ప్రతి శనివారం లబ్దిదారులకు కేటాయించాలని ఆదేశిం చారు. ..వచ్చే జూన్ నాటికి టిడ్కో ఇళ్ల నిర్మాణం వంద శాతం పూర్తి చేయాలని సూచిం చారు. .బుధవారం,గురువారం మరికొన్ని మున్సిపాల్టీల అధికారులతో జరిగే వర్క్ షాప్ లోనూ మంత్రి నారాయణ పాల్గొనున్నారు.ఈ వర్క్ షాప్ లో మున్సిపల్ శాఖ డైరెక్టర్ సంపత్ కుమార్, టిడ్కో ఎండీ సునీల్ కుమార్ రెడ్డి,ప్రజారోగ్య విభాగం ఇంజినీర్ ఇన్ చీఫ్ ప్రభాకర రావు పాల్గొన్నారు.

## పవన్ కల్యాణ్ సూచన మేరకు ఉప్పాడ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కమిటీ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

కాకినాడ జిల్లా ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచన మేరకు, ఈ సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించేందుకు ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.ఈ కమిటీలో పలువురు కీలక అధికారులు సభ్యులుగా వ్యవహరించనున్నారు. పరిశ్రమల శాఖ, మత్స్యశాఖ కమిషనర్లతో పాటు ఏపీ కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ, కాకినాడ జిల్లా కలెక్టర్ ఇందులో ఉంటారు. స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన కోసం, మత్స్యకార వర్గం నుంచి జిల్లా కలెక్టర్ నామినేట్ చేసే ప్రతినిధులకు కూడా ఈ కమిటీలో స్థానం కల్పించారు. ఉప్పాడ మత్స్యకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు త్వరితగతిన శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ఈ కమిటీ పనిచేయనుంది.

## మంత్రి పాలెం కాలనీలో నీళ్లు, వీధిలైట్లు లేక ప్రజలు అవస్థలు



ప్రజాభూమి ప్రతినిధి, అనకాపల్లి జిల్లా:

జిల్లాలోని పరవాడ మండలం లోని 85 వ వార్డు కాలనీలో కొళాయిలు రాకపోతే తమకు త్రాగడానికి నీళ్లు కూడా దొరకవని చేతి బోర్ కావాలని, కొళాయిలు వచ్చిన కొళాయి నీళ్లు చెరువులో నీళ్లు ఉన్నట్టే బురద నీళ్లు లాగా కనిపిస్తాయని కాలనీ మహిళలు ఆవేదన చెందుతున్నారు. తమకు త్రాగడానికి మంచి నీళ్లు బోరు కావాలి కొలాయిలు రాకపోతే పది రోజుల వరకు నీళ్లే దొరకవని మంచినీటి సమస్య, కాలనీలో సాయంత్రం అయితే చీకటి ,వీధిలో కరెంటు పోల్స్ లేక లైట్లు లేక చీకటి పడితే బయటకు రావడానికి భయం వేస్తోందని మహిళలు వాపోతున్నారు. కరెంటు పోల్స్ కావాలి, లైట్లు కావాలని సాయంత్రం అయితే చీకటి సమస్య, వెనకబడ్డ జిల్లా లాగా, వెనకబడ్డ మంత్రి పాలెం కాలనీ కష్టాలు ఎవరితో చెప్పుకోవాలో తెలియట్లేదని ఎప్పుడో ఎలక్షన్ అయినప్పుడు చూసాం , మళ్లీ ఎలక్షన్ వచ్చినప్పుడే దర్శనం ఇస్తారా సార్ అనిస్థానిక కార్పొరేటర్ పై స్థానికులు మండిపడుతున్నారు మంత్రిపాలెం కాలనీ వాసులు.

## డాక్టర్ పురాణం రాజేశ్వర శర్మకు ఉపాధ్యాయ పురస్కార అవార్డు



ప్రజాభూమి, బుట్టాయగూడెం.

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా డాక్టర్ పురాణం రాజేశ్వర శర్మకు జై ఉపాధ్యాయ పురస్కారం లభించింది. మండలంలోని బూసరాజుపల్లి ఏపీ టీ డబ్ల్యూ ఆర్ పాఠశాలలో ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ పురాణం రాజేశ్వర శర్మను అంతర్జాతీయ ఉపాధ్యాయ పురస్కారం వరించింది. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విజయవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వివిపిఎస్ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్సీ చిగురుపాటి వరప్రసాద్ చేతుల మీదుగా శర్మ ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాజేశ్వర శర్మ చేసిన సమాజ సేవలను, ఉపాధ్యాయునిగా విధి నిర్వహణలో విద్యార్థుల ఉన్నతికి చేసిన సేవలను కొనియాడారు. గతంలో రాజేశ్వర శర్మ మదర్ థెరిసా నేషనల్ ఇంటిగ్రేషన్, విద్యారత్న, రాష్ట్ర ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డులు అందుకున్నట్లు చెప్పారు. పాఠశాలల విద్యార్థుల అడ్మిషన్లు, ఎస్ ఎస్ సి లో 100% ఫలితాలు సాధించి అధికారుల ప్రశంసలను పొందినట్లు వివరించారు. లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆంజనేయులు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ద్వారా శర్మ చేస్తున్న సేవలు అమూల్యమైనమని కొనియాడారు. తనకు అంతర్జాతీయ ఉపాధ్యాయ పురస్కారం అందించడం పట్ల శర్మ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శర్మను పలువురు స్నేహితులు కుటుంబ సభ్యులు మివాన్, వియాన్, శ్రీలక్ష్మి, దుర్గ, పూర్ణ సుధ, తదితరులు అభినందించారు.

## కొమరం భీమ్ విగ్రహానికి ఘన నివాళులు.....



కూనవరం,అక్టోబర్ ప్రజా భూమి

దేశంలో కొమరం భీం ఆశయ సాధనకై నేటి ఆదివాసి యువతరం ఉద్యమించాలని,నీ హక్కుల కోసం పోరాడకపోతే ఆ మహనీయుల త్యాగాలకు విలువ ఉండదని, ఈ సమాజం నిన్ను ప్రతిరోజు అణచివేస్తూనే ఉంటుందని ఆదివాసీ ఉద్యమాలకు ప్రతి ఒక్కరు కదిలి రావాలని ఆదివాసి జెఏసి రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్ పిలుపునిచ్చారు కొమరం భీమ్ 85వ వర్ధంతి సందర్భంగా స్థానిక మండలంలోని జగ్గవరం పంచాయతీ కోతులగుట్ట గ్రామంలో ఉన్న కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం సోడే ముత్తయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు మాట్లాడుతూ కొమరం భీమ్ నిజం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక బెబ్బులిలా పోరాడాడని, అతను అడవిని జీవన ఉపాధిగా మలుచుకుని, నిజం నవాబ్ సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు సేకరించి,ఆసఫ్ జహీ రాజవాసం కు వ్యతిరేకంగా పోరాడాడని,అలాగే నిజాం ప్రభుత్వం పశువుల కాపర్లపై విధించిన సుంకాలు వ్యతిరేకంగా పోరాడడని,అదేవిదంగా జల్ జంగిల్ జమీన్ నినాదంతో అందరిని ఐక్యం చేస్తూ పోరాటాన్ని సాగించాడని ఈ పోరాటపటిమా ప్రతి ఆదివాసి అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ డివిజన్ నాయకులు మదల.చంటి,ఆదివాసీ ఉపాధ్యాయులు చిచ్చడి బాబురావు, చిచ్చడి అప్పారావు, చిచ్చడి చంద్రరావు, సీత, రాధా,కట్టం రమేష్,సోడే. అర్జున్, బేతి ముత్తయ్య,కరక అర్జున్, కుడియం కామరాజు,తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీమ్ కోర్టు చీఫ్ జస్టిస్ గవాయిపై దాడిని ఖండించిన బార్ అసోషి యేషన్

అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి,



సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయు పై జరిగిన దాడిని అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం బార్ అసోసియేషన్ సభ్యులు ఖండించారు. మంగళవారం విధులు బహిష్కరించి నిరసన తెలిపారు.దాడికి పాల్పడ్డ న్యాయవాది కిషోర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. న్యాయస్థానంలో ఇంత అవమాన సంఘటనకు పాల్పడిన వ్యక్తిని ఎట్టిపరిస్థితులలో క్షమించరాదని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు డిబీ లోక్. చింతపల్లి అజయ్ కుమార్. నందేపు చిన వెంకటేశ్వరరావు . దొమ్మేటి వెంకటేశ్వరరావు. యార్లగడ్డ రవీంద్ర. కుడుపూడి త్రినాధ రావు. మాకిరెడ్డి ఆదినారాయణ. మట్టపర్తి అచ్యుత్. కటిదల సత్యనారాయణ. కాట్రు చంద్రమోహన్. పెయ్యల పవన్. మట్టపర్తి కిరణ్ పాల్గొన్నారు..

## కొల్లేరు ప్రాంత ప్రజలు మనోభావాలకు అనుగుణంగా ప్రభుత్వానికి నివేదించి, తదనంతరం చర్యలు చేపడతాం

### రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే.

ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి




జిల్లా కలెక్టరేటు గౌతమి సమావేశ మందిరంలో మంగళవారం కొల్లేరు ప్రాంతం అభివృద్ధి, ప్రజలు సమస్యలు పరిష్కారంపై జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, అటవీ, పర్యావరణం శాఖల ప్రత్యేక కార్యదర్శి శరవణనన్, ఏపి ఆప్కాబ్, ఉమ్మడి జిల్లాల డిసిసిబి చైర్మన్ గన్ని వీరాంజనేయులు, కైకలూరు ఎమ్మెల్యేలు డా.కామినేని శ్రీనివాస్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా 2:40 గంటలు పాటు కొల్లేరు ప్రాంత మండలాలు వారీగా రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ, ఏలూరు జిల్లాలో ఏలూరు అర్బన్, ఏలూరు రూరల్, భీమడోలు, దెందులూరు, పెదపాడు, నిడమర్రు, ఉంగుటూరు, కైకలూరు, మండవల్లి, పశ్చిమగోదావరి జిల్లాలో ఆకివీడు మండలం కలిపి మొత్తం ఉమ్మడి జిల్లాలో పది మండలాలు కొల్లేరు ప్రాంతం ఉందని వివరించారు. ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి పనులు, తీసుకున్న చర్యలు, కొల్లేరు విస్తీర్ణం మ్యాపు ద్వారా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, అటవీ, పర్యావరణం శాఖల ప్రత్యేక కార్యదర్శి శరవణనన్ కు వివరించారు. గత వరదల సమయంలో బుడమేరు నుండి ఎక్కువ వరదనీరు కొల్లేరుకు చేరినా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి కొల్లేరు ప్రాంతంలో ఒక గ్రామాన్ని కూడా ముప్పుబారిన పడకుండా పటిష్టమైన చర్యలు చేపట్టామన్నారు.

రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే మాట్లాడుతూ కొల్లేరు ప్రాంత మనోభావాలకు అనుగుణంగా ప్రభుత్వానికి నివేదించి, తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఏపి అప్కాబ్, ఉమ్మడి జిల్లాల చైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు పైగా అవుతుందని, కొల్లేరు ప్రాంత సమస్యలు తీరి అభివృద్ధికోసం కొల్లేరు ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. జిల్లాలో కొల్లేరు, అటవీ భూములు సరిహద్దులకు సంబందించిన సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని అన్నారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ మాకు, అటవీశాఖ అధికార్లకు సమన్వయం కొరవడిందని, కనీసం మాకు సమాచారాన్ని కూడా ఇవ్వడం లేదన్నారు. కోమటిలంకకు చాలా సమస్యలు ఉన్నాయని, బ్రిడ్జి నిర్మాణంకు ఇంకా అనుమతులు రాలేదని చెప్పారు. కొల్లేరు సమస్యలు పోరాటం చేస్తే గత ప్రభుత్వం నామీద క్రిమినల్ కేసులు పెట్టారని, నాతో పాటు 35 మంది కోర్టులు చుట్టూ తిరుగుతున్నామని అన్నారు. కొల్లేరు ఆపరేషన్ లో 14 వేల ఏకరాలు భూములకు సంబంధించి నష్టపరిహారం అందించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. కైకలూరు శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంత అభివృద్ధి చాలామటుకు చేసుకోగలిగామని, మిగిలిన పనులు కూడా పూర్తయ్యేలా చూడాలని కోరారు. బుడమనేరు వరదతో కొల్లేరు ప్రాంతం ఒక గ్రామాన్ని కూడా ముప్పు బారిన పడకుండా జిల్లాయంత్రాంగంసహకారంతో చూడగలిగామన్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ, మా నియోజక వర్గంలో ప్రభుత్వ భూముల్లో ఆక్వా చెరువులు లేవని, అంతా క్లియరుగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో కొల్లేరు ప్రాంత అభివృద్ధికి కొల్లేరు ప్రజలు ఎదురుచూస్తున్నారని, కోర్టు అనుమతులు అనుకూలంగా వచ్చేలా చూసి కొల్లేరు రక్షణకు, అభివృద్ధికి ఈ ప్రాంత ప్రజలకు మేలు జరిగేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, ఆయా మండలాలు తహశీదార్లు, పారెస్టురేంజి అధికారులు పి.మోహిని విజయలక్ష్మి, కె.వి.రామ లింగాఆచార్యులు, డిప్యూటీ తహశీదార్లు, సర్వే అధికార్లు, రెవిన్యూ, అటవీశాఖ సూపర్డెంట్లు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లాలో వాల్మీకి మహర్షి జయంతి మహొత్సవాలు

### కలెక్టర్ కె.వెట్రిసెల్వి.




ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి

జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి మహొత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ముఖ్యఅతిథిగా పాల్గొని, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, మహర్షి వాల్మీకి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ నేడు మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలను మనం రాష్ట్ర పండుగగా రాష్ట్రం అంతా ఘనంగా జరుపు కుంటున్నారని, రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన వాల్మీకి మహర్షి అని అన్నారు. రామాయణ మహాకావ్యాన్ని రచించడం ద్వారా సీతారాములు సద్గుణాలను, గొప్పదనాన్ని చెప్పడంతో పాటు ఆదర్శవంతమైన జీవితం, కుటుంబవిలువలు నుంచి పాలనా సూత్రాలు వరకు నేటితరం నుండి రాబోయే అన్నితరాలు వారికి ఎంతో స్పూర్తిదాయకం అన్నారు. సమాజ శ్రేయస్సుకు అవసరమైన ఎన్నో జీవన సూత్రాలను తెలియచేసిన వాల్మీకి మహర్షికి మనమందరం జన్మజన్మలు రుణపడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వాల్మీకి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దైనందిన జీవితంలో స్పూర్తితో జీవించాలని అన్నారు. వేల సంవత్సరాలు క్రితమే జ్ఞానం సంపాదించారని, జ్ఞానం ఒకరి సొత్తు కాదని అన్నారు. కృషి చేస్తే జ్ఞాన సముపార్జన ఎవరికైనా సాధ్యమే అని, అది బోయ వర్గానికి చెందిన మహర్షి వాల్మీకి విషయంలో నిరూపితమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి టి.వెంకటేశ్వర రావు, బిసి కార్పొరేషన్ ఇడి పుష్పలత, జిల్లా కలెక్టరేటు, బిసి కార్పొరేషన్, వివిధ శాఖలు ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు .

## ప్రమాదంలో మృతి చెందిన రైతు భార్యకు రూ.4.30 లక్షల చెక్కు అందజేత



ప్రజాభూమి, ముదిగుబ్బ

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రైతు భార్యకు స్థానిక కెనరా బ్యాంకు, బజాజ్ అలియాన్ అధికారులు రూ.4.30 లక్షల చెక్కును మంగళవారం అందజేశారు. ముదిగుబ్బ మండలంలోని నాగలగుబ్బలకు చెందిన శుద్ధ కిష్టప్ప వ్యవసాయ పొలంకు వెళ్లి తన ద్విచక్ర వాహనంలో ఇంటికి వస్తూ అదుపుతప్పి కింద పడ్డాడు. తీవ్ర గాయాలవ్వడంతో బత్తలపల్లికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ నెల క్రితం మృతి చెందాడు. అయితే రైతు కిష్టప్ప కెనరా బ్యాంకులో పంట రుణం పొందినప్పుడు బజాజ్ అలియాన్ బీమాకు రూ.400 చెల్లించాడు. దీంతో ఆ బీమా రూ.4.30 లక్షలు భార్యకు మంజూరు అయింది. అందుకు సంబంధించి కెనరా బ్యాంక్ మేనేజర్ లక్ష్మీనరసింహుడు, ఫీల్డ్ ఆఫీసర్ భాస్కర్ రెడ్డి, బీమా అధికారి నాగరాజు మృతిచెందిన రైతు కిష్టప్ప భార్య అనసూయమ్మకు చెక్కును అందజేశారు. ఈ బీమాను పంట రుణం ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

## సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

ప్రజా భూమి, జీలుగుమిల్లి




భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారపల్లి రమణారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు మండలాల్లోని ములగలంపల్లి గ్రామంలో మదర్ దేరిస్సా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ 2వ వార్షికోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి అనంతరం వార్షికోత్సవం సభ మడకం కృష్ణ, మస్తాన్, పల్లంటి రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షలకు పైగా భవన నిర్మాణ కార్మికులకు నిర్మాణ రంగంలో ఉపాధి పొందుతూ 18 లక్షల పైగా రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డులో తమ పేర్లు నమోదు చేసుకున్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ మాట్లాడుతూ సిఐటియు ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్లో సిఐటియు 18 వ జాతీయ మహాసభలు జరగటం రాష్ట్రంలోని కార్మికులందరికీ గర్వకారణం. దేశవ్యాప్తంగా కార్మిక వర్గాన్ని ఐక్యపరచితం సిఐటియు ఆశయం కార్మిక కర్షిక ఐక్యతతో పెట్టుబడిదారీ విధానాన్ని కూర్చి కార్మిక రాజ్యాన్ని స్థాపించిన సిఐటియు లక్ష్యం. ఈ ఆశ సాధన ద్వారానే కార్మిక వర్గం, నేడే ఎదుర్కొనే సర్వ సమస్యలను పరిష్కరిస్తుంది.2026 జనవరి 4 వరకు జరిగే ఐదు రోజులు సిఐటియు మహాసభలు జయప్రదం చేయాలని సాయికిరణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎర్ర రాంబాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పసల సూర్యారావు, సిఐటియు మండల కన్వీనర్ చిట్టి బొమ్మ కొండలరావు,కార్మికులు పాల్గొన్నారు.

## మహత్తర రామాయణం గ్రంథాన్ని అందించిన మహానుభావుడు మహర్షి వాల్మీకి

### - రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి




సర్వ మానవాళికి రామాయణం అనే మహత్తర గ్రంధాన్ని అందించిన మహానుభావుడు శ్రీ వాల్మీకి మహర్షి అని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ మహర్షి వాల్మీకి జయంతోత్సవం సందర్భంగా మంగళవారం అనంతపురం నగరంలోని పాతూరు విద్యుత్ కార్యాలయం సమీపంలోని శ్రీ వాల్మీకి సర్కిల్లో ఉన్న శ్రీ మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి పయ్యావుల కేశవ్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా శ్రీ మహర్షి వాల్మీకి జయంతోత్సవంను జరుపుతోందన్నారు. ప్రధాన కేంద్రంగా కర్నూలులో పెద్ద ఎత్తున ఒక ఉత్సవంలా, పండుగలా ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు.ఈరోజు బీసీలకు చెందిన బోయ, వాల్మీకిలు రాజకీయాల్లో రాణించగలిగారంటే అది తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతే జరిగిందని, ప్రధాన రాజకీయ డిమాండ్ ని కూడా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తామన్నారు.అనంతరం శ్రీ మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, తదితరులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిపిఓ నాగరాజునాయుడు, వాల్మీకి డైరెక్టర్, నాయిబ్రాహ్మణ, ఇతర డైరెక్టర్లు, ఆయా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్స్ కు కనీస వేతనం అమలు చేయాలంటూ ధర్నా

ప్రజా భూమి కుకునూరు



ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేసి పని భారం తగ్గించాలని సిఐటియు మండల కన్వీనర ఎర్నం సాయికిరణ్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు సిఐటి రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కుక్కునూరుఅమరవరం పిహెచ్సి ల వద్ద ధర్నా చేసి హాస్పిటల్స్ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం కోసం ప్రతిరోజు వాళ్ళ ఇంటికి వెళ్లి వారి ఆరోగ్యం ఎలా ఉందో తెలుసుకుంటూ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతూ పెరుగుతున్న బాధతో పాటు నెలలో అనేక సందర్భాలలో పి హెచ్ సి ల సమావేశాలు లోను పీహెచ్ యూపీహెచ్లకు తీసుకు వెళ్ళటం వల్ల వచ్చే వేతనంలో ఎక్కువ భాగం విధినిర్వానికి ఖర్చవుతున్నాయని తెలిపారు మరణించిన ఆశలకు మట్టి ఖర్చులు ఇవ్వాలని నాణ్యమైన ఫోన్ యూనిఫామ్ రికార్డ్స్ మెడికల్ లీవులు పండగ సెలవులు క్యాజువల్ లీవులు ఇవ్వాలని కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ కు ఆశాలగా మార్పు చేయాలని ఇతర డిమాండ్స్ పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ కార్యదర్శి కాక బాపనమ్మ నాగమణి సునీత సరస్వతి సరోజిని ఆదెమ్మ రమణ మార్తమ్మ కుమారి స్వర్ణలత ఈశ్వరమ్మ విజయ తదితరులు పాల్గొన్నారు

## భారత సరుకుల పై అమెరికా ట్రంప్ సుంకాల పెంపు వల్ల తీవ్ర మవుతున్న నిరుద్యోగ సమస్యను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలి

### ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు

ప్రజాభూమి, జగ్గంపేట

భారత సరుకుల పై అమెరికా ట్రంప్ భారీగా విధిస్తున్న సుంకాల కు వ్యతిరేకంగా ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్ టు యు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జగ్గంపేట శివారు, రామవరం గ్రామ పరిధి రంగవల్లి నగర్ లో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగ ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ అమెరికా లో ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత అమెరికన్ కార్పొరేట్ల ప్రయోజనాలు కొరకు భారత్ వంటి వర్ధమాన దేశాలపై ఆర్థిక దాడి చేస్తున్నారని విమర్శించారు. అమెరికాలో చదువుతున్న భారత విద్యార్థుల పట్ల విసా పేరులో అవమానకరంగా వ్యవహరించారని దుయ్యబట్టారు. తాజాగా వివిధ రకాల భారత సరుకుల దిగుమతులపై భారీగా సుంకాలు పెంచడం వల్ల మన దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రతరం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో మన జిల్లాలో ఆక్వా రంగం దెబ్బతిని వేలాదిమంది ఉపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలో వస్త్ర పరిశ్రమ కూడా దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మన దేశ ప్రయోజనాల కోసం, సార్వభౌమత్వ పరిరక్షణ కొరకు నిలబడాలన్నారు. కేంద్ర




పాలకులు చైనాను బూచిగా చూపించడం మానుకుని మన దేశ ప్రయోజనాల కోసం సరిహద్దు దేశాలతో సానుకూల సంబంధాలు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రజలంతా అమెరికన్ సామ్రాజ్య వాదాన్ని వ్యతిరేకించాలని ప్రజా సంఘాల తరఫున విజ్ఞప్తి చేశారు..ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్ టు యు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచే అంజిబాబు, సూరిబాబు, గంగమ్మ, భారతి, రాంబాబు , వీరబాబు, రవణ, తాతబాబు తదితరుల పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ కార్యాలయం అధికారి ఎక్కడ..

**ఎప్పుడు చూసినా కార్యాలయానికి తాళాలే..**

**మండల కేంద్రానికి సుదూర ప్రాంతంలో వ్యవసాయ కార్యాలయం....**



**కూనవరం, ప్రజా భూమి ప్రతినిధి** మండలంలోని వ్యవసాయ కార్యాలయం ఎక్కడ ఉన్నదో రైతులకు తెలియక నానా ఇబ్బందులు పడుతున్నారు అప్పటికి వారిని విరిని అడిగి కార్యాలయానికి చేరుకుంటే కార్యాలయానికి తాళాలు వేసి ఉంటాయి మరలా కార్యాలయం నుండి మండల కేంద్రానికి రావాలి అంటే సుమారు నాలుగు కిలోమీటర్లు ఉంటుంది వ్యవసాయ కార్యాలయం మండల కేంద్రంలో ఉన్నప్పుడు వ్యవసాయ శాఖ అధికారి అందుబాటులో ఉండేవారు నేడు ఆ కార్యాలయం ఎక్కడో మండల కేంద్రానికి జన అరణ్యానికి దూరంగా ఉండటంతో అక్కడ ఎవరు ఉంటున్నారు ఎవరు ఉండటం లేదు తెలియడం లేదు అసలే మండలంలో నాలుగు ఐదు సార్లు వరదలు వచ్చి పంటలన్నీ నష్టపోయి రైతులు నానా ఇబ్బందులు పడుతూ ఉంటే వారి ఇబ్బందులు తెలుసుకొని వారికి తక్షణ సాయం అందించే విధంగా ప్రయత్నాలు మునిగిన పంటలకు ప్రత్యామ్నాయంగా ఏ పంట వెయ్యాలో లేదా ఏ మందు కొట్టాలో తెలియచేయడానికి వ్యవసాయ శాఖ అధికారి రావటం లేదని రైతులు వాపోతున్నారు కనీసం ప్రత్యనయ చర్యలు కొనసాగించాలి కానీ నేటి వరకు అటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు అసలు మండల వ్యవసాయ శాఖ అధికారి ఎవరో కూడా చాలామంది రైతులకు తెలియదు దయచేసి ఉన్నత అధికారులు చొరవ తీసుకొని వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేసి అక్కడ వ్యవసాయ అధికారి ఎప్పుడూ ఉండేటట్టు చూడాలని రైతులు కోరుకుంటున్నారు..

## రాష్ట్రస్థాయి అవార్డును సైతం హైజాక్ చేయగల సమర్థులు

**పంచాయతీ ప్రెసిడెంట్,కార్యదర్శి పక్కనపెట్టి అవార్డు పట్టిన ఎంపీటీసీ**

**ప్రజాభూమి, జీలుగుమిల్లి**



స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఏలూరు జిల్లాలో జీలుగుమిల్లి మండలంలోని పరింపూడి అంకంపాలెం రాష్ట్రస్థాయి ఉత్తమ స్వచ్ఛగ్రీన్ అంబాసిడర్ గా ఎన్ సూరమ్మ ఎంపికైంది. మండలంలో పి అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీను ఆమెకు అభినందన సభ ఏర్పాటు చేసి సన్మానం చేశారు. అక్కడ వరకు బాగానే ఉన్నా రాష్ట్రస్థాయి అవార్డు అందుకునేటప్పుడు మాత్రం గ్రామపంచాయతీ సర్పంచ్ గాని గ్రామపంచాయతీ కార్యదర్శి గాని కలుపుకోకుండా ఏకపక్షంగా ఆమె తీసుకుని వెళ్లి విజయవాడలో అవార్డు అందుకున్నారు. అప్పటికే ఈయన మీద పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ ఆమెకు మేము లేకుండా సభా ప్రాంగణంలోకి వెళ్ళొద్దని చెప్పు ఉంచారు. అయినప్పటికీ ఆమెను తీసుకొని మీటింగ్ లోనికి ప్రవేశించి అవార్డు తీసుకోవడంతో పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్కు మైండ్ బ్లోయింగ్ అయింది. అన్ని రకాలుగా చెప్పినా అవార్డు నువ్వు ఎలా అందుకుంటావని నిలదీసిన నిమ్మకు నిముకున్నాడు. అప్పటికే ఈయన పైన గ్రామపంచాయతీలో అనేకమైన తీవ్ర విమర్శలు వచ్చి నేపథ్యంలో తగు జాగ్రత్తలు పడిన అవార్డు మాత్రం హైజాక్ చేయగలిగాడు. కళాక్షేత్రం దగ్గరికి వెళ్ళిన ఫోన్లు పనిచేయు, సీఎం ప్రోగ్రాం వల్ల జామ్ అయిపోతాయి. అప్పటికి సభాస్థానంలోకి స్టేజి పక్కకు చేరుకొని ముందు స్టేజి మీదకి వెళ్లి అవార్డు తీసుకున్న సందర్భంగా భావిస్తున్నారు. ఒకరు కారును కల ఒకరు వెళ్లినప్పటికీ కూడా ఇంత జరుగుతూ నూరేళ్లు పెట్టారు. ఏది ఏమైనా గిరిజనులకు వచ్చే అవార్డులను ఈ విధంగా హైజాక్ తీసుకోవడం పట్ల సర్వత్రి విమర్శలకు దారి ఇచ్చింది. పంచాయతీ సిబ్బంది ఎంతో ఓర్పు నేర్పు, తగు విధంగా ప్రణాళికలను రక్షించుకొని ముందుకు వెళితేనే తప్ప రాష్ట్రస్థాయి అవార్డు పొందడం అంటే ఆషామాషీ కాదు. అటువంటి అవార్డును గిరిజనులు కాకుండా గిరిజనేతరులు అందుకోవడం ఇస్మాయం వ్యక్తం చేస్తున్నారు.

## కె కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జీఎస్టీ పై అవగాహన



**ప్రజాభూమి, కామవరపుకోట**

స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు సూచనల మేరకు కళాశాల విద్య డైరెక్టర్ ఉత్తర్వులను అనుసరించి ఇంఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జి శ్రీనివాసరావు అధ్యక్షతన జీఎస్టీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జి శ్రీనివాసరావు విద్యార్థులకు జీఎస్టీ యొక్క ప్రాముఖ్యత, జిఎస్టీ రకాలు, మరియు భారత ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జీఎస్టీ పై అవగాహన కల్పిస్తూ విద్యార్థులు నిర్వహించిన పోస్టర్ ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జి శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎం ఉషారాణి కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, బి రాజు, పి ఏడుకొండలు ఎం విజయ కృష్ణ అధ్యాపకేతర సిబ్బంది కుమార్ రాజా తో పాటు విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## బెల్ట్ షాప్ నిర్వాహకుడు అరెస్టు, ఆరు మద్యం సీసాలు స్వాధీనం



**భీమవరం రూరల్ ప్రజభూమి.** భీమవరం రూరల్ మండలం కోమరాడ గ్రామంలో అక్రమంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న ఒక వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. కోమరాడ గ్రామానికి చెందిన సోమకుమార్ అనే వ్యక్తిని ఎక్సైజ్ సీఐ బలరామరాజు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుండి అక్రమంగా విక్రయించడానికి ఉంచిన ఆరు మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బెల్ట్ షాపులు నడుపుతూ అక్రమ మద్యం విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ హెచ్చరించారు. ఈ దాడిలో ఎస్ఐతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచి హక్కులను కాలరాస్తున్నారు: లక్ష్మీచంద్రిక

**ప్రమేయం లేకుండానే అత్యవసర సమావేశంలో మినిట్స్ ఏర్పాటు**

**పోడూరు ప్రజాభూమి ప్రతినిధి**




ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచి హక్కులను రాజ్యాంగం కల్పించినా ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా హక్కులను కాలరాయడం అధికారులే సహకరించడం ఎంతవరకు సమంజసమని పోడూరు మండలం పండితవిల్లూరు గ్రామ సర్పంచి ఇళ్ల లక్ష్మీచంద్రిక తన ఆవేదన వ్యక్తీ చేశారు. పండితవిల్లూరు గ్రామ సచివాలయంలో మంగళవారం ఆమె పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి లక్ష్మీచంద్రిక మాట్లాడుతూ స్థానిక పంచాయితీ కార్యదర్శి పారిశుద్ధ్య కార్మికుల టెండర్లు, జీతాల నిమిత్తం అత్యవసర సమావేశం మంగళవారం నిర్వహిస్తున్నామని తెలిపారు అన్నారు. తన ప్రమేయం లేకుండా అత్యవసర సమావేశానికి ఎజెండాను తయారుచేసి తనకంట్టే ముందుగానే వార్డు సభ్యులకు నోటీసులు అందించి ఆ తర్వాత నాకు విషయాన్ని తెలియజేశారు అన్నారు. అనారోగ్య కారణంగా తాను రాలేనని బుధ,గురువారాలలో ఏర్పాటు చేయాలని కోరినప్పటికీ సమావేశాన్ని మంగళవారమే నిర్వహించడంతో తప్పేది లేక అనారోగ్యంతోనే సమావేశానికి హాజరయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర సమావేశానికి హాజరైన ఈఓపిఆర్డి వైభవతికి పాత టెండర్లు కొనసాగించి, పారిశుద్ధ్య కార్మికులకు వేతన బకాయిలు అందించాలని, గతంలో పాలకవర్గం చేసిన తీర్మానాలను ఆమోదించాలని డీసెంట్ రాసి ఇచ్చాను అన్నారు. గతంలోనే పారిశుద్ధ్య కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలని ఉన్నతాధికారులకు రాతపూర్వకంగా తెలియజేశామన్నారు. 15 ఏళ్లగా పంచాయతీ కార్మికుడిగా పని చేస్తున్న వేంద్ర వెంకటేశ్వరరావును తొలగించాలన్న గ్రామ పెద్దలు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పాలకవర్గం తీర్మానం చేసినప్పటికిని అధికారులు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. కొత్త పోస్టు ఏర్పాటుకు పాలకవర్గం వ్యతిరేకం కాదని చెప్పినప్పటికిని బోర్డు తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ కొందరి ఇష్టారాజ్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

## భీమవరం జిల్లాలో క్రీడా సంబరాలు

**మండల స్థాయి పోటీలకు సర్వం సిద్ధం!తాడేపల్లిగూడెం, అత్తిలి ఎం.ఇ.ఓ.ల ప్రకటన.**

**ప్రజభూమి భీమవరం జిల్లా:**



జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారి ఆదేశాల మేరకు భీమవరం జిల్లాలోని అన్ని మండలాల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పాఠశాల విద్యార్థులలో దేహదారుఢ్యం, క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలను అండర్-14, అండర్-17 బాలబాలికల విభాగాల్లో నిర్వహించనున్నారు. తాడేపల్లిగూడెం మరియు అత్తిలిమండలాల విద్యాశాఖ అధికారులు వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. తాడేపల్లిగూడెం మండల విద్యాశాఖాధికారి హనుమతాడేపల్లిగూడెం మండలంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు ఈ నెల 09,10 తేదీలలో స్థానిక బాలికొన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జరుగుతాయని ఎం.ఇ.ఓ. ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, చదరంగం వంటి ప్రధాన క్రీడాంశాలలో పోటీలు ఉంటాయి అన్నారు. నమోదు: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీడీ/పీఈటీలు తమ విద్యార్థుల పేర్లను విధిగా నమోదు చేయించాలని ఆదేశించారు. విద్యార్థులు పూర్తి క్రీడా దుస్తులతో హాజరు కావాలని సూచించారు. అత్తిలి మండల ఏ. సి.ఎఫ్ కో ఆర్డినటర్ దిలీప్ కుమార్అత్తిలి మండలంలో కూడా మండల స్థాయి ఎంపిక పోటీలను ఈ నెల 08,09 తేదీలలో అత్తిలిలోని జడ్పీ హైస్కూల్ మైదానంలో పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు.

## వ్యవస్థ నిర్మూలన కాదు వ్యక్తిత్వ వికాసం ముఖ్యం

**ఆర్ఎస్ఎస్ ప్రముఖుల పిలుపు**

**ప్రజాభూమి, జీలుగుమిల్లి**



వ్యవస్థ నిర్మూలన కాదు వ్యక్తిత్వ వికాసమే ముఖ్యం అనే లక్ష్య సాధన తో దేశభక్తి,జాతీయత, సేవ భావం, క్రమశిక్షణ తో కూడిన సమ సమాజ నిర్మాణానికి, సామాజిక సమరసతకు నిరంతరం పనిచేస్తున్న నిరంతరం శ్రమిస్తున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్( ఆర్ఎస్ఎస్) అని, ప్రధాన వక్తగా విచ్చేసిన జిల్లా ఆర్ఎస్ఎస్ బౌద్ధిక్ ప్రముఖ్ సుధాకర్ జి అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా జీలుగుమిల్లి శ్రీ విద్యా నిధి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందు తొలుత శస్త్ర(ఆయుధ) పూజలు జరిగినాయి. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ భాగ్యనగర్ క్షేత్ర కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్ మాట్లాడుతూ శీలవంతులైన వ్యక్తుల నిర్మాణం ద్వారా దేశ పరమ వైభవ్ స్థితికి చేర్చుటకు దేశం కోసం ధర్మం కోసం సంఘం నుంచి ఉద్భవించిన ధార్మికపరమైన విశ్వహిందూ పరిషత్ విద్యార్థులలో నైతిక విలువలు కోసం అఖిల భారత విద్యార్థి పరిషత్ కార్మికుల్లో చైతన్యానికి బిఎంఎస్ రైతాంగంలో బి కే ఎస్ నిరంతరం సేవా కార్యక్రమాల కోసం సేవా భారతి వంటి సంస్థలు పనిచేస్తున్నాయని ప్రతి ఒక్కరూ స్వయంసేవకులుగా తయారవ్వాలని రవికుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ గూడెం ఖండ కార్యవాహ సిహెచ్ వెంకటస్వామి, ఊకా సూర్యచంద్రరావు, కొత్తూరి మోహన్ రావు, గంధం వెంకటేశ్వరరావు, కూరాకుల లక్ష్మణ్, పసుపులేటి కృష్ణమోహన్, బొంతు నాగరాజు, తిప్పాబొట్ల రామకృష్ణ, మృత్యుంజయ శర్మ రేపాక గోపాలం, బొంతు రామకృష్ణ,గుడ్ల రాంబాబు, చా ట్రాతి ప్రసాద్, కే ఎల్ ఎం ప్రసాద్ వేదుల జనార్దన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్కు గురైన వంశీకి కోటి రూపాయలు నష్టపరిహారివ్వాలి



**వైఎస్ఆర్సిపి చింతలపూడి కన్వీనర్- విజయ్ రాజు**

**ప్రజా భూమి, కామవరపుకోట**

ఆడమిల్లి గ్రామంలో విద్యుత్ షాక్ గురైన వంశీకి కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని చింతలపూడి నియోజకవర్గ వైఎస్ఆర్ కన్వీనర్ కంభం విజయరాజు అన్నారు. చింతలపూడి నియోజకవర్గం కన్వీనర్ కంభం విజయరాజు కామవరపుకోట మండల వైసీపీ కన్వీనర్ రాయంకుల సత్యనారాయణ ఆదేశాల మేరకు విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వలన ఆడమిల్లి గ్రామం లో కరెంట్ షాక్ వలన ప్రమాదం కి గురై తీవ్రమైన ప్రాణప్రాయ స్థితిలో ఉన్న దళిత యువకుడు బాణాల వంశీ ని ఏలూరు పట్టణం లో ఆయుష్ హాస్పిటల్ ఐసియు లో పరామర్శించడం జరిగింది.. ఆసుపత్రి వైద్యులు తో వంశీ ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసు కోవడం జరిగింది..ఈ ప్రమాదం కి కారుకులైన విద్యుత్ అధికారులు వంశీ కి మెరుగైన వైద్యం అందించాలి అని, ఇది విద్యుత్ అధికారులు నిర్లక్షంగా ప్రభుత్వం గుర్తించి వంశీ కి ప్రభుత్వం నుంచి కోటి రూపాయలు ఆర్థిక సహాయం తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం..ప్రభుత్వ నిబంధనలకి వ్యతిరేకంగా కనీస భద్రతలు కూడా లేకుండా నిరుద్యోగులైన యువకులను స్తంబాలు ఎక్కించి వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్న విద్యుత్ శాఖ అధికారులు తీరు చాలా దుర్మార్గం..విద్యుత్ శాఖ ఉన్నత అధికారులు సహితం ఇప్పటి వరకు స్పందించకపోవడం చాలా అన్యాయం..సంఘటన కి కారకులైన వారి పై యస్సి ఎస్టీ ఎట్రాసిటి కేసు నమోదు చేయాలని జరిగిన సంఘటన పై చింతలపూడి శాసన సభ్యులు తక్షణమే స్పందించి ప్రభుత్వం నుంచి వైద్య ఖర్చులు నిమిత్తం దళిత యువకుడు వంశీ కి కోటి రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నాము... ఇలాంటి ఘటన లు ఇప్పటికే చింతలపూడి నియోజకవర్గం లో రెండు జరగడం విశేషం..తక్షణమే ప్రభుత్వం స్పందించి ప్రాణాప్రాయ స్థితి లో ఉన్న వంశీ కి వైద్య ఖర్చులు నిమిత్తం కోటి రూపాయలు ఆర్థిక సహాయం ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమం లో తడికలపూడి సొసైటీ మాజీ చైర్మన్ గుర్రాల రవికుమార్, కామవరపుకోట టౌన్ ప్రెసిడెంట్ నానాది సాగర్, చింతలపూడి నియోజకవర్గ మేధావులు విభాగం అధ్యక్షులు రుద్రపాక నాగమల్లేశ్వరావు, చింతపల్లి ప్రసాద్తదితరులు పాల్గొన్నారు.

## చల్లపల్లి రోడ్డు ప్రజలు కష్టాలు తీరనున్నాయ్ బీఎస్పీ నాయకులు మోహన్ బాబు

**అమలాపురం ప్రజా భూమి ప్రతినిధి,**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా చల్లపల్లి ఎర్ర వంతెన దీనిపట్ల బహుజన సమాజ్ పార్టీ బీఎస్పీ అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొలమూరి మోహన్ బాబు స్పందిస్తూ ఎర్ర వంతెన నుండి చల్లపల్లి ప్రజల కష్టాలు తీరుతున్నాయని ఆయన ఆనందం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ కి మరియు యంత్రాంగానికి అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనంద్ రావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జనవాణి సమస్యలను సత్వరం పరిష్కారం చేయాలి



**ప్రజా భూమి, జీలుగుమిల్లి**

మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజలు తమ సమస్యలు, వినతులు ఎమ్మెల్యే కి అందజేశారు. ప్రజల అర్జీలను శ్రద్ధగా స్వీకరించిన ఆయన, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కల్పించేందుకు భరోసా ఇచ్చారు. సత్వరం పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి నగర జనసేన అధ్యక్షుడు వై. శ్రీనివాస్, వీరమహిళ ప్రాంతీయ కో ఆర్డినేటర్ కిరణ్ ప్రసాద్, లీగల్ సెల్ ప్రతినిధి బి. నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టి , బిసి మైనారిటీలకు సముచిత స్థానం

**క్రియశీలకంగా కష్టపడిన ప్రతీ కార్యకర్తను పార్టీ కచ్చితంగా గుర్తిస్తుంది**



**ప్రజాభూమి (చింతలపూడి) ఏలూరు జిల్లా ప్రతినిధి**

ఒక ప్రక్కన రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్నా కూడా అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళుగా భావించే నారా చంద్రబాబు నాయుడు ఆగుడుజాడల్లో నడుస్తూ కష్టకాలంలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలను గుర్తిస్తూ ఒక్కొక్కరిని రాష్ట్ర స్థాయిలో నామీనేటెడ్ పదవులకు ఎంపిక చేస్తూ ఏలూరు పార్లమెంట్ ను,చింతలపూడి నియోజకవర్గంను అభివృద్ధి చేయటమే లక్ష్యంగా అనునిత్యం ఆలోచించే బలరామకృష్ణులు,కంప్యూటర్ టెక్నాలజీ కన్నా వేగంగా మేధాశక్తికీ పదునుపెడుతూ డైరెక్ట్ చేయగల యువ కెరటాలు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ కి, సొంగా రోషన్ కుమార్ కి కృతజ్ఞతలు తెలుపుతున్న ప్రజానీకం

## అభయ ఆంజనేయ స్వామి సన్నిధిలో భక్తులకు అన్నదానం



**ప్రజా భూమి పెదపాడు ప్రతినిధి**

ఏలూరు జిల్లా పెదపాడు మండలం అప్పనవీడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం సందర్భంగా 350మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. కాళ్ల మల్లికార్జునరావు రాధిక, షష్మి త, ప్రీతమ్ హనుమాన్ జంక్షన్ వాస్తవ్యుల ధన సహాయంతో అన్నదాన కార్యక్రమానికి ధన సహాయాన్ని అందించినట్లు దేవస్థానం ఈవో పీ తారకేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలిసభ్యులు, ఆలయ సిబ్బంది అర్చకులు సేవా బృందం వారు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

**తణుకు ప్రజా భూమి**



తణుకు - పట్టణంలోని చిట్టూరి ఇందయ్య స్మారక ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఖాళీగా ఉన్న వ్యాయామ ఉపాధ్యాయ గెస్ట్ లెక్చరర్ పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి. కొండలు ప్రకటించారు. డిగ్రీ కోర్సులలోని వ్యాయామ ఉపాధ్యాయుడు పోస్టుకు ఈ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఈ నియామక ప్రక్రియలో, సంబంధిత సబ్జెక్టులో కనీసం 55% మార్కులు సాధించి, నెట్ , సెట్ , లేదా పీహెచ్డీ విద్యార్హతలు కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ప్రిన్సిపాల్ వెల్లడించారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎడవెల్లి విద్యార్థులు ఎంపిక

**ప్రజాభూమి, కామవరపుకోట**

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్థాయి ప్రాతిపదికన ఎస్ జి ఎఫ్ ఐ త్వైకాండో సెలక్షన్స్ ఇండోర్ స్టేడియం ఏలూరు నందు జరిగిన అండర్ 17 బాలుర విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఈస్ట్ యడవల్లి లో 10వ తరగతి చదువుచున్న ఎం. హేమంత్ (41to45) జి. వెంకటేశ్వరరావు (45to48)బరువు కేటగిరీలలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు అని వ్యాయామ ఉపాధ్యాయులు జి. రవి ఒక ప్రకటనలో తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.



ప్రజాభూమి

కాకినాడ, కోనసీమ 5

బుధవారం , 8 అక్టోబర్, 2025

## సగర పేట మోడల్ ప్రైమరీ స్కూల్ కు 50,000 విరాళం అందించిన పడాల వీర వెంకట సత్యనారాయణ



ప్రజాభూమి ప్రతినిధి జగ్గంపేట.

జగ్గంపేట మండలం గుర్రంపాలెం గ్రామపంచాయతీ లోని సగర పేట మోడల్ ప్రైమరీ స్కూల్ అభివృద్ధికి జిల్లా యుటిఎఫ్ నాయకులు పి వీ మాస్టర్ , చిన్నాన్న గుర్రంపాలెం గ్రామానికి చెందిన రిటైర్డ్ డిప్యూటీ పేరా మెడికల్ ఆఫీసర్ పడాల వీర వెంకట సత్యనారాయణ 50 వేల రూపాయలు విరాళం అందించారు. ఈ మొత్తాన్ని మంగళవారం ప్రధానోపాధ్యాయులు హరిబాబు కు అందజేశారు. స్కూల్ అభివృద్ధికి సహకారం అందించిన పడాల వీర వెంకట సత్యనారాయణ ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ కార్యదర్శి పరాల వీర వెంకట సత్యనారాయణ (పి వీ మాస్టర్) ఉపాధ్యాయులు రామమూర్తి, దుర్గా భవాని, శిల్ప తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 13న చింతూరులో జరిగే మహాధర్నా ను జయప్రదం చేయండి.



ప్రజాభూమి, వీ.ఆర్.పురం

ఏజెన్సీ ప్రాంతంలో 100% ఉద్యోగ రిజర్వేషన్ కోసం ఏజెన్సీ లో ప్రత్యేక డిఎస్సీ ప్రకటించడం కోసం, ఆదివాసి హక్కులు చట్టాలు పటిష్టంగా అమలు చేయడం కోసం, అక్టోబర్ 13వ తేదీన చింతూరులో జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని అన్నవరం గ్రామంలో ఆదివాసి నిరుద్యోగ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆదివాసి నిరుద్యోగ సంఘం మండల నాయకులు బీరబోయిన గౌతమ్ కుమార్ అధ్యక్షత వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు పాయం లక్ష్మణరావు మాట్లాడుతూ అరకు బహిరంగ సభలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం ఏజెన్సీలో 100% ఉద్యోగాలు స్థానిక ఆదివాసులతోనే భర్తీ చేసే విధంగా ప్రత్యేక జి ఓ తీసుకురావాలని, అవసరమైతే దానికి చట్టబద్ధత కల్పించే విధంగా ఏజెన్సీ ప్రత్యేక ఉద్యోగ నియామక చట్టం చేయాలని అన్నారు. 2025 లో నిర్వహించిన మెగా డీఎస్సీలో 5వ షెడ్యూల్ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరిగిందని, ఏజెన్సీ ప్రాంతంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకటించడం వలన ఆదివాసీలకు కేవలం 6% మాత్రమే రిజర్వేషన్ వర్తించిందని, ఏజెన్సీలో ఈ విధమైనటువంటి రూల్ ఆఫ్ రిజర్వేషన్ దారుణం అన్నారు. సామాజికంగా విద్యాపరంగా ఇప్పుడిప్పుడే అభివృద్ధి లోకి వస్తున్న ఏజెన్సీ ఆదివాసులపై ప్రభుత్వం అవలంబించే విధానాలు వలన తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక ఉద్యోగాలు స్థానిక ఆదివాసులతోనే భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, లేకపోతే భవిష్యత్తులో ఆదివాసి పోరాటాలను తీవ్రతరం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నవరం గ్రామ పెద్దలు, పెసా అధ్యక్షులు బురక మారయ్య, సోడె సత్తిబాబు, సోడె దినిష, ఆదివాసి నిరుద్యోగ సంఘం మండల నాయకులు పాయం కన్నారావు, సోడె రాజేష్, సోంది విశ్వనాథ్, కథల ముత్యాల రెడ్డి, ఆదిత్య, నితిన్, దుర్గాప్రసాద్, శివుడు, గ్రామ ప్రజలు నిరుద్యోగులు పాల్గొన్నారు.

## రగ్బీ ఆట నందు భాష్యం పాఠశాల విద్యార్థులు ప్రతిభ



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో స్థానిక భాష్యం పాఠశాల విద్యార్థులు స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ లో ఎస్ జి కే కాకినాడ వారు నిర్వహించిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో రగ్బీ ఆట నందు భాష్యం పాఠశాల విద్యార్థులు ప్రతిభ బి.జస్వంత్అండర్ 14 క్యాటగిరి అలాగే %చీ%.పెద్దరాజు అండర్ 17 క్యాటగిరిలో రాష్ట్రస్థాయి రగ్బి పోటీలకు ఎంపికయారు చక్కని ఆటని ప్రదర్శించిన విద్యార్థులను భాష్యం విద్యాసంస్థల చైర్మన్ శ్రీ భాష్యం రామకృష్ణ వైస్ చైర్మన్ శ్రీ హనుమంతరావు జోనల్ ఇన్చార్జ్ వి గోవిందరాజు ప్రత్యేక అభినందనలు తెలియచేసారు పిఠాపురం భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ పోలుపర్తి వేణు ప్రైమరీ హెచ్ఎం శ్రీమతి అరుణ విద్యార్దులకు శిక్షణ నిచ్చిన పిఈటి కృష్ణార్జున మరియు కోచ్ లక్ష్మణరావులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు అలాగే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి రాష్ట్రస్థాయిలో కూడా తమ ప్రతిభను కనబరిచాలని తెలిపారు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు

## స్పార్క్ ఫౌండేషన్‌కు జాతీయ గౌరవం దక్కింది

### కేంద్ర ప్రభుత్వ మంత్రి భూపేంద్ర యాదవ్ చేతుల మీదుగా స్పార్క్ చైర్మన్ సాయి సందీప్ కి సన్మానం



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామానికి చెందిన స్పార్క్ చైర్మన్ సాయి సందీప్ సోదరుడు స్పార్క్ సీఈఓ సాయి ప్రదీప్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పేరును భారతదేశం వ్యాప్తంగా తెలిసేలా చేశాడు. ఈ కార్యక్రమంలో స్పార్క్ ఫౌండేషన్ సీఈఓ ఎస్.సాయి ప్రదీప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్య రమ్యశ్రీ ముఖ్య అతిథి చేతుల మీదుగా సర్టిఫికేట్ స్వీకరించారు. ఈ కార్యక్రమం ఇండియన్ ఫారెస్ట్ అకాడమీ, దెహరాదూన్‌లో జరిగింది. తెలుగు విద్యార్థుల ప్రతిభకు జాతీయ గుర్తింపు. ఈ హ్యాకథాన్ హ్యూమన్-వైల్డ్‌లైఫ్ కోఎక్సిస్టెన్స్ అంశంపై దేశవ్యాప్తంగా నిర్వహించబడగా మొత్తం భారతదేశం నుంచి టాప్ 7 ఫైనలిస్ట్ జట్లలో స్పార్క్ ఫౌండేషన్ ఒకటిగా ఎంపికైంది. గమనించదగిన విషయం ఏంటంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎంపికైన ఏకైక జట్టు ఇదే కావడం గర్వ కారణంఅన్నారు .దేహరాదూన్ వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం పర్యావరణ,అరణ్య మరియు వాతావరణ మార్పుల శాఖ కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ సమక్షంలో నిర్వహించిన జాతీయ స్థాయి హ్యాకథాన్‌లో స్పార్క్ ఫౌండేషన్ గౌరవార్థం ప్రశంసా పత్రాన్ని అందుకుంది. ఈ సందర్భంగా స్పార్క్ ఫౌండేషన్ చైర్మన్ సాయి సందీప్ మాట్లాడుతూ ఇది కేవలం మన ఫౌండేషన్‌కే కాదు మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణమైన గౌరవం అన్నారు.

## ఘనంగా శబరిమాతా ఉత్సవం"శబరి స్మృతి యాత్ర"

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



శబరి మాత ఉత్సవం, "శబరి స్మృతి యాత్ర" పేరుతో అశ్వయుజ పౌర్ణమి నాడు భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయంలో దశాబ్ద కాలంగా ఆనవాయితీగా నిర్వహిస్తున్నారు, ఇది ఆమెను స్మరించుకుంటూ చేసే ఆధ్యాత్మిక యాత్ర. ఈ శబరి స్మృతి యాత్ర"లో భాగంగా కూనవరం విఆర్ పురం మండలాలకు మధ్యలో ఉన్న జీవనది శబరి నదికి



భద్రాచలం శ్రీ సీత రామ చంద్ర స్వామి ఆలయం పూజారులు, మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి, పసుపు కుంకుమ పూలు నూతన వస్త్రాలను నదిలో వదిలారు. అలాగే నది ఒడ్డున ఉన్న శబరిమాతా విగ్రహాన్ని శుద్ధిచేసి, నూతన వస్త్రాలను కట్టి వేద మంత్రాలతో, పసుపు, కుంకుమ పూలు పండ్లతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ శబరి స్మృతి యాత్ర అశ్వయుజ పౌర్ణమి రోజున భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయం వద్ద ఈ వేడుకను జరుపుతారు. శబరి మాత ధర్మ నిపుణురాలని, ఆమె గొప్పతనాన్ని స్మరించుకోవడానికి ఈ యాత్ర నిర్వహిస్తారు. ఇది దశాబ్ద కాలంగా ఆనవాయితీగా వస్తున్న ఆచారం, శబరి మాత పేరిట జరిగే ఈ ఉత్సవం, గిరిబిడ్డల ఆధ్యాత్మిక వైభవాన్ని తెలియజేస్తుంది. శబరి అనగానే రామునికి ఎంగిలి రేగిపండ్లు పెట్టిన విషయం గుర్తుకు వస్తుంది, దేవుడైన రాముడు ఒకే ఒక్కసారి ఒకరి ఎంగిలి తిన్నాడని, అదే శబరి ఎంగిలి అని మనకు పురాణాల ద్వారా తెలుస్తుంది. ఎంగిలి పండ్లను తిన్న శ్రీరాముడు ఆమెను ఆశీర్వదించడంతో, శబరి మాత భౌతిక శరీరాన్ని విడిచిపెట్టి, ఆధ్యాత్మిక శాశ్వత నివాసాన్ని పొందిందనీ పురాణాలు చెబుతున్నాయి. శబరి మాతా కు శ్రీరాముడు మోక్షమిచ్చింది ఈ ప్రాంతంలోనే అని, అందుకే శబరి నది ఇక్కడ ప్రవహిస్తుందని, అలాగే శబరిమాత మతంగ మహర్షికి శిష్యురాలై చాలా ఏళ్లు సేవ చేసింది, ఆ మాతంగ మహర్షి ముని ఆలయం శ్రీరామగిరి గ్రామం వద్ద కొండపై ఉండేదని తదితర స్థల పురాణాలు ఈ ప్రాంత విశిష్టత గురించి స్థానికులు చెబుతుంటారు.

## జ్యోతుల శ్రీనివాసును సేవారత్న అవార్డుతో సత్కరించిన ఏ పీ యు ఎస్ ఉపాధ్యాయసంఘం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామానికి చెందిన జ్యోతుల శ్రీనివాసు సామాజికసేవ స్ఫూర్తితో దుర్గాడ గ్రామంలో గత 15 సంవత్సరాల క్రితం సాయిప్రియసేవాసమితి స్థాపించి నేడు కాకినాడజిల్లా స్థాయిలో అనేక సేవ కార్యక్రమాలను,పేద బడుగు బలహీన వర్గ ప్రజలకు తనదైన శైలీలో తగు సహాయసహకారాలను అందిస్తూన్నా వైనంను గొల్లప్రోలుమండలం ఏపీ యుఎస్ ఉపాధ్యాయసంఘం వారు గుర్తించి సాయంత్రం గొల్లప్రోలు నగర పంచాయతీ నందు గల అచ్యుతకృష్ణ కళ్యాణమండపం నందు జరిగిన గురుబ్రహ్మ అవార్డుల పురస్కారం కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయుల సన్మానసభ ఏ పి యు ఎస్ జిల్లా కార్యదర్శి సిహెచ్ నూకిరెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపకఅధ్యక్షులు జ్యోతుల శ్రీనివాసు హజరై ముందుగా ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం అనంతరం సాయిప్రియ సేవాసమితి స్దాపించి అనేక సేవలను ప్రజలకు అందిస్తూన్నా జ్యోతుల శ్రీనివాసును సేవారత్న అవార్డుతో ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ జ్యోతుల శ్రీనివాసు గత 15 సంవత్సరాలుగా పేద,బడుగు బలహీనవర్గాలకు అనేక రకాల సహాయసహకారాలు అందిస్తూన్నారని అదేవిధంగా అనేక రక్తదాన శిబిరాలు,ఉచిత వైద్యశిభిరాలు,అదే విధంగా గత 3 సంవత్సరాల నుండి పిఠాపురం ప్రతి సంవత్సరం పశువులసంతకు వచ్చే రైతులకు అవిరామంగా అన్నపానీయ వసతులను కల్పిస్తున్నారని,పేద ప్రజలకు ఆపద సమయంలో ఆపద్బాంధవునిగా అందరికీ సేవలు అందిస్తున్నారని జ్యోతుల శ్రీనివాసు సేవలను పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా సేవరత్న అవార్డు గ్రహీత జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ ప్రతి మనిషి కూడా జీవితంలో తన స్దాయికి తగిన సహాయసహకారాలను తన చుట్టూ ఉన్నవారికి అందించాలని ఆ విధమైన సేవాస్ఫూర్తి ఉన్నప్పుడే ఈ సమాజంలో శాంతి,సౌభ్రతృత్వం నెలకొంటుందని జ్యోతుల శ్రీనివాసు తెలియజేస్తూ ఈ సందర్భంగా తనను సేవారత్న అవార్డుతో సన్మానించిన ఉపాధ్యాయినిఉపాధ్యాయలకు అందరికీ కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏ పి యు ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓలేటి వి వి శాస్త్రి,గొల్లప్రోలు మండల ఎంఈఓ 1 వెన్న శ్రీనివాసరావు, ఎంఈఓ 2 బి వెంకట శివప్రసాద్ ఏ పి యు ఎస్, కాకినాడ జిల్లా గౌరవఅధ్యక్షులు కె నారాయణరెడ్డి,జిల్లాఅధ్యక్షులు ఎస్ వి వి ఎస్ చలపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఎన్ శ్రీనివాస్ సభ నిర్వాహకులు కేవీ కృష్ణారెడ్డి కందా శ్రీనివాస్,జ్యోతుల సీతరాంబాబు,కాపారపు వెంజటరమణ పూసలు ,కొలా శివ,సఖినాల లచ్చబాబు,మండలం గల ఏ పి యు ఎస్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## న్యాయ వ్యవస్థ పై దాడికి న్యాయవాదులు నిరసన

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో అంబేద్కర్ సెంటర్లో పిఠాపురం లాయర్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి పై చెప్పు విసిరిన సంఘటనకు నిరసనగా మంగళవారం న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేరుగ రాజారావు, ట్రెజరర్ గౌతు రాజా, లైబ్రరీ సెక్రటరీ గుదిమెళ్ళ శ్రీ భాస్కరాచార్యులు, సీనియర్ న్యాయవాదులు ఎస్ .ఎం .అలీ, కె ఎస్ ఆర్ భాస్కర్, కొంగు నూకరాజు, వేలంగి వెంకటేష్ పిల్లి రవికుమార్ మహిళా న్యాయవాదులు లక్ష్మి పాల్గొన్నారు. అంతకుముందు రదల పేట వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి న్యాయవాదులు, ఏవైఎం సభ్యులు ప్రజా సంఘాల నాయకులు పూల పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. సోమవారం సుప్రీంకోర్టు లో వాదనలు ప్రారంభం కాగానే వృద్దుడైన ఓ న్యాయవాది -భారతదేశం నూతన ధర్మంపై అవమానాన్ని సహించదని సహించదని" అంటూ వైపు చెప్పు విసిరాడని, కానీ భద్రతా సిబ్బంది అప్రమత్తం అవడంతో ఆ చెప్పు ధర్మాసనంపై పడకుండా అడ్డుకోవడం జరిగిందన్నారు. పోలీసులు వృద్ధ లాయర్ ను బయటకు తీసుకువెళ్లారని తెలిపారు. ఈ ఘటన సుప్రీంకోర్టు పైనే కాకుండా న్యాయ వ్యవస్థ మీద జరిగిన దాడిగా న్యాయవాదులు భావిస్తున్నారని తెలిపారు. ఇది ఓ వ్యక్తి చేసిన చర్యగా భావించకూడదని, న్యాయ వ్యవస్థ పైన, దాని స్వయం ప్రతిపత్తి పైన, న్యాయ పరిశీలన అధికారం పైన జరిగిన దాడిగా భావిస్తున్నట్లు తెలిపారు. బయట సమాజంలో ఉన్న పరిస్థితి సోమవారం కోర్టులో జరిగిన సంఘటన అద్దం పడుతుందన్నారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేసి నిందితుడిని అతను వెనకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్( ఐలు) జిల్లా ప్రధాన కార్యదర్శి గుదిమెళ్ళ శ్రీ భాస్కరాచార్యులు, ఐల పిఠాపురం అధ్యక్షులు కొంగు నూకరాజు, న్యాయవాదులు వేలంగి వెంకటేష్, దల్లి శ్రీనివాస్ ,కాలివిజయ్ కుమార్ . పెదపాటి రాజేష్. పిల్లి రవికుమార్. గుబ్బల సత్యనారాయణ. పింజరపు లక్ష్మి . ప్రజా సంఘాల నాయకులు శాఖ నాగేశ్వరరావు, బాబురావు,గుల్ల సత్యనారాయణ . మాత నాగేశ్వరరావు. యాల సత్తిరాజు. శాఖ రామకృష్ణ. ఏవైఎం అసోసియేషన్. సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ కాంటీన్ లో అన్నదానం చేసిన తుమ్మలపల్లి రమేష్

### ప్రతీమంగళవారం నిర్విరామంగా నిర్వహణ.



ప్రజా భూమి ప్రతినిధిజగ్గంపేట.

జగ్గంపేట నియోజకవర్గం జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు. ఈరోజు ఈ కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను మా పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ పవన్ కళ్యాణ్ గారిని స్ఫూర్తి గా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. ఈరోజు డొక్కా సీతమ్మ కాంటీన్ ద్వారా సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సిజేఐపై దాడికి యత్నించడం దేశ ప్రతిష్టను దెబ్బతీయడమే

### కొత్తపేట బార్అసోసియేషన్ సభ్యుల ఆందోళన.




ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

కొత్తపేట - భారతదేశ అత్యున్నత ధర్మాసనమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై సనాతన ధర్మం పేరుతో దాడికి యత్నించడం భారతదేశ ప్రతిష్టను దెబ్బతీయడమేనని కొత్తపేట బార్ అసోసియేషన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమజిల్లా కొత్తపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్ మోహన్ రావు ఆధ్వర్యంలో జస్టిస్ గవాయ్ పై దాడికి యత్నించిన సంఘటనను వ్యతిరేకిస్తూ కొత్తపేట కోర్ట్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాకర రాజారావు మాట్లాడుతూ జస్టిస్ గవాయ్ పై దాడికి యత్నించడం ప్రజాస్వామ్య విలువలకు, న్యాయప్రస్థానానికి, రాజ్యాంగ స్ఫూర్తికి తిలోదాకాలు ఇవ్వడమేనన్నారు. కేంద్ర ప్రభుత్వ మద్దత్తు దారులలతో సనాతన ధర్మం పేరుతో సీజేఐ గవాయ్ పై దాడికి యత్నించడం జరిగిందని న్యాయవాదులు తీవ్రస్థాయిలో నినాదాలు చేశారు. సీజేఐపై దాడికి యత్నించిన వ్యక్తిపై దేశద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని మాట్లాడారు. అనంతరం కొత్తపేట కోర్టు జడ్జి కి మెమోరాండం ఇచ్చారు. సత్యమోహన్, ఎ పరమేశ్వర రావు, పి సత్యనారాయణ, సిహెచ్ శాస్త్రి, బండారు రామకృష్ణ పాల్గొన్నారు

## నిర్వాసితుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలి ! ఎస్టీ కమిషన్కు విన్నవించిన నేతలు

ప్రజాభూమి, వేలేరుపాడు



పోలవరం ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులుగా మారే ప్రజల సమస్యలను సానుకూల దృష్టిలో పరిష్కరించాలని ఎస్టీ కమిషన్ కు విన్నవించిన వేలేరుపాడు మండల తెలుగుదేశం నేతలు. మంగళవారం కేఆర్ పురం ఐటిడిఏ లో జాతీయ ఎస్టీ కమిషనర్ జటోత్ హుస్సేన్ నాయక్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్ ఆధ్వర్యంలో మండలం నుంచి నిర్వాసితులు తీసుకువెళ్లి నిర్వాసితులు పడుతున్న కష్టాలను ,ఎస్టి కమిషనర్ కి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశోక్ మాట్లాడుతూ, 18 సంవత్సరాల నిండిన యువతి, యువకులకు 2017 సంవత్సరంలో కట్ ఆఫ్ డేట్ తీసేసి, చింతూరు మండలంలో లాగా 2022 సంవత్సరానికి పెంచాలని, నాన్ లోకల్ గా ప్రకటించిన నిర్వాసితులకు కూడా పరిహారం అందించాలని, 45 కాంటూర్ లో ఉన్న నడిమిగుమ్ము, తాట్కూర్గోమ్ము కాలనీ, ఎర్రబోరు,చాగలపల్లి,బోళ్లపల్లి, కొత్తూరు, పుచిరాల, మద్దిగట్ల, సుధగుంపు ఇలా మొదలగు గ్రామాలను 41 కాంటూర్ పరిధిలో కలపాలని, గత రెండు నెలలుగా ముంపు లోనే ఉన్న ఎద్దువాగు దిగువనున్న గ్రామాలన్నిటిని యూనిట్గా తీసుకొని పరిహారం అందించి త్వరగా ఇక్కడి నుండి పంపించాలని, 385 భూమిని సర్వే చేసి పరిహారం అందించాలని, చాలా చోట్ల ల్యాండ్ టు ల్యాండ్ సమస్యను త్వరగా పరిష్కరించాలని, మరీ ముఖ్యంగా విద్యుత్, వోల్టేజ్ సమస్య, మరియు పెద్దవాగు ప్రాజెక్టుకు మరమ్మతులు చేయించాలని వారి దృష్టికి తీసుకు వెళ్ళటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కురిమల సుధాకర్, చాపర్ల శ్రీను, కోటిపల్లి ముత్యాలరావు, కన్నారావు, నూపా శ్రీరాములు, సోడే రామకృష్ణ, నిర్వాసితులు అందరూ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలుగా యర్రవరం లోని ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సంబరాలు.

### ఎన్డీఏ కూటమి నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఆటో డ్రైవర్ల సేవలో అనే కార్యక్రమంలో భాగంగా ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో ఆటో యూనియన్ సభ్యులు కూటమి నేతల సమక్షంలో మిఠాయిలు మంగళవారం పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు,నాయకులు బస్వా ప్రసాద్ మైరాల కనకరావు చేతులు మీదుగా అటో యూనియన్ సభ్యులు పాలాభిషేకం చేపట్టారు.ఆటో కార్మికులు కష్టాలను గుర్తించి ప్రతి ఆటో కార్మికుడికి 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం పై స్థానిక ఎమ్మెల్యే సత్య ప్రభ కు కూటమి ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ,గంగిరెడ్ల మణికంఠ,తోట వెంకటేశ్వరరావు,ఆకుల నాని,బండారు




సూరిబాబు,వాయుపుత్ర ఆటో యూనియన్ సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా

బుధవారం , 8 అక్టోబర్, 2025



## అగ్నిమాపక కేంద్రానికి భద్రతా పరికరాల వితరణ



ప్రజాభూమి హిందూపురం టౌన్

సామాజిక బాధ్యతలో భాగంగా హిందూపురం రూరల్ మండల పరిధిలోని గోళ్లాపురంలో ఉన్న పీ.కే. స్టీల్ కాస్టింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మంగళవారం హిందూపురం అగ్నిమాపక శాఖకు వివిధ రకాల అగ్ని భద్రతా పరికరాలను వితరణగా అందజేశారు.హిందూపురం అగ్నిమాపక అధికారి ప్రభాకర్ అభ్యర్థన మేరకు ఈ పరికరాలు అందచేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ పరికరాలు అగ్నిప్రమాదాల సమయంలో ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించడంలో అగ్నిమాపక సిబ్బందికి ఉపయోగపడతాయని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే విధంగా సంస్థ తరపున ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. అగ్నిమాపక శాఖ సమాజ రక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని, ఆ శాఖకు అవసరమైన సహకారం అందించడం మా బాధ్యతగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అగ్నిమాపక శాఖ అధికారి ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రజల రక్షణ కోసం కృషి చేస్తున్న అగ్నిమాపక శాఖకు సహకారం అందించడం అభినందనీయమన్నారు. ఇతర సంస్థలు కూడా ఇలా తమ వంతు సహకారం అందిస్తే ప్రజలకు మరింత మెరుగైన సేవలందించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పీ.కే. స్టీల్ కాస్టింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అడ్మిన్ మేనేజర్ అలీ, సేఫ్టీ మేనేజర్ షేక్ చాంద్ బాషా, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.25 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు భూమి పూజ



ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:

పట్టణంలోని మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పలుచోట్ల రూ.25 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంగళవారం గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు, గుంతకల్లు టిడిపి ఇంచార్జి గుమ్మనూరు నారాయణస్వామి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని 33 వ వార్డు పరిధిలోని బెంచి కొట్టాల ప్రాంతంలో రూ.10బీ లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు, రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజీ పనులకు ఆయన భూమి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల లోపే ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసిందన్నారు. తాజాగా వాహన మిత్ర పేరుతో ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ టిడిపి కన్వీనర్ మొక్కన్న గారి గుణశేఖర్, సింగిల్ విండో అధ్యక్షుడు తలారి మస్తానప్ప, 33 వ వార్డు కౌన్సిలరు విద్యారాణి, కేవల్ శీన, నగర డోన వీరేష్ మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వంత వనరుల సమీకరణపై శిక్షణ



ప్రజాభూమి, ఆలూరు ప్రతినిధి (చిప్పగిరి) :

గ్రామపంచాయతీలకు అవసరమైన స్వంత ఆర్థిక వనరుల సమీకరణ పై మంగళవారం మండల పరిధిలోని సర్పంచులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ బుధవారం కూడా కొనసాగనుంది.ఈ కార్యక్రమం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామపంచాయతీల్లో సొంతంగా ఆర్థిక వనరులను ఎలా సమీకరించుకోవాలన్న అంశంపై సర్పంచులకు, సచివాలయ సిబ్బందికి తర్ఫీదును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ ఏఓ ఎం. శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు,ఆయా గ్రామాల సర్పంచులు, సచివాలయాల డిజిటల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## నైపుణ్య ప్రదర్శనలు భేష్!
## సదుపాయాల కల్పనపై సంతృప్తి

ప్రజాభూమి, హిందూపురం ప్రతినిధి

ఉపాధ్యాయులు బోధనలో కాలానుగుణంగా నైపుణ్యాలను ప్రదర్శించాల్సిన అవసరం ఎంతో ముఖ్యమని యస్ సి ఇ ర్ టి రాష్ట్ర పరిశీలకులు వగోలు వెంకటేశ్వరులు పేర్కొన్నారు. గత నాలుగు రోజులుగా హిందూపురం సమీపం లోని బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో 2025 డియస్సి లో ఎంపికయిన నూతన ఉపాధ్యాయులకు శిక్షణ తరగుతులను ఆయన తో పాటు భారత్ విద్యా సంస్థ వ్యవస్థపకులు రమణారెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సంధర్బంగా నూతన ఉపాధ్యాయులు ప్రదర్శించిన వివిధ నైపుణ్య ప్రదర్శనలు చాలా బాగున్నాయని వారు అభినందించారు. ఇలాగే విధుల్లోకి చేరిన తరువాత బోధనతో పాటు విద్యార్థుల్లో కూడా నైపుణ్య ప్రదర్శనల ద్వారా విషయ పరిజ్ఞాం పై అవగాహన పెంపోందించాలన్నారు. ఇకపోతే భారత్ విద్యా సంస్థ వ్యవస్థాపకులు రమణారెడ్డి స్వయంగా శిక్షణ పొందుతున్న నూతన ఉపాధ్యాయులతో సౌకర్యాలు, సదుపాయాలపై అభిప్రాయాలు ఆడికి తెలుసుకోగా సంతృప్తి వ్యక్తం చేశారు. కొందరు నూతన ఉపాధ్యాయులు పలు సమస్యలు రమణారెడ్డి దృష్టికి తీసుకుపోగా వెంటనే చర్యలు తీసుకొని సరి చేస్తాం అన్నారు. మండల విద్యాశాఖ అధికారులు గంగప్ప, శేషాచలం, ప్రసన్న లక్ష్మి, భారత్ విద్యా సంస్థ ప్రతినిధి డాక్టర్ శ్రీనివాస రెడ్డి, ఈశ్వరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# యుగపురుషుడు వాల్మీకి మహర్షి

## - గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

ప్రజా భూమి, గుంతకల్లు ప్రతినిధి:



లోకానికి ఆదర్శప్రాయుడైన శ్రీరాముడి చరిత్రను రామాయణ కావ్యంగా రచించి వాల్మీకి మహర్షి యుగపురుషుడిగా నిలిచిపోయారని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం గుంతకల్లు పట్టణంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం హాజరయ్యారు. పట్టణంలోని వాల్మీకి సర్కిల్ లో ఉన్న వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వాల్మీకి మహర్షి ఔన్నత్యాన్ని కొనియాడారు. కుల మతాలకతీతంగా శ్రీరాముడి ఆదర్శాన్ని లోకానికి అందించిన మహోన్నత వ్యక్తిగా ఆయనను అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు గుంతకల్లు టిడిపి ఇంచార్జి గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు బి.ఎస్. కృష్ణారెడ్డి, గుంతకల్లు పట్టణ టిడిపి కన్వీనర్ గుణశేఖర్, సింగిల్ విండో అధ్యక్షుడు తలారి మస్తానప్ప, మాచర్ల ఎల్లప్ప, చాముండేశ్వర, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యం దిశగా విద్యాభ్యాసం సాగాలి...

### -విద్యార్థులకు ప్రతిభా అవార్డులు అందజేసిన అదనపు జిల్లా జడ్జి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యం దిశగా ముందుకు సాగాలని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సూచించారు. లక్ష్యం లేని చదువు నిరర్థకమన్నారు. మంగళవారం పట్టణంలోని రినౌల్డ్ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షీల్డ్, మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా జడ్జి మాట్లాడుతూ, విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, మంచి నిర్ణయాలు తీసుకుని భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. పట్టుదల, క్రమశిక్షణతో విద్యాభ్యాసం సాగించి ఉత్తమ పౌరులుగా గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. తల్లిదండ్రులను, గురువులను గౌరవిస్తూ ఉన్నత లక్ష్యాలతో విద్యాభ్యాసం సాగించి సమాజాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని సూచించారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆశయాలకు అనుగుణంగా కలలను సాకారం చేసుకోవాలన్నారు. చెడు అలవాట్లకు, చెడు మనుషులకు దూరంగా ఉంటూ ఉత్తములుగా ఎదిగినప్పుడే సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ చట్టంపై అవగాహన పెంచుకోవాలన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని తెలిపారు. చట్టాలపై కనీస పరిజ్ఞానం కలిగి ఉండడం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, ర్యాంప్ వాక్ ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం టాలెంట్ టెస్ట్ లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఎడిజే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సంతోషి కుమారి, పాఠశాల నిర్వాహకులు ముస్తఫా అలీ ఖాన్, బీబీ హజీరా, సర్ఫరాజ్ అలీ ఖాన్, నాజినిన్, సాకీబ్ అలీఖాన్, నాజీమా, సల్మాన్ అలీ ఖాన్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వాల్మీకులకు తొలి నుంచి న్యాయం చేసింది టీడీపీనే

### ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనతో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

ప్రజాభూమి, అనంతపురము



వాల్మీకులకు మొదటి నుంచి ప్రాధాన్యత ఇచ్చింది.. ఆ సామాజిక వర్గానికి న్యాయం చేసింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని అనంతపురం అర్బన్ నియోజకవర్గ టిడిపి నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచన మేరకు అర్బన్ టిడిపి కార్యాలయంలో మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించామన్నారు. బోయలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది కేవలం తెలుగుదేశం పార్టీనేనన్నారు. ఎమ్మెల్యే, ఎంపీలతో పాటు స్థానిక సంస్థల్లో కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారన్నారుఎస్టీ జాబితా జగన్ చేసిన తప్పిదాల వల్ల ఆలస్యమైందన్నారు. ప్రస్తుతం దీనిపై పార్లమెంటులో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఎంపీలు గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. త్వరలోనే ఆ కల సాకారమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, వాల్మీకి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పి. ఎల్. ఎన్. మూర్తి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ కడియాల కొండన్న, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, బిజెపి రాష్ట్ర నాయకుడు లలిత్ కుమార్, టిడిపి సీనియర్ నాయకుడు కొండవీటి సుధాకర్ నాయుడు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుమహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి, టిడిపి వాల్మీకి సాధికార సమితి రాష్ట్ర నాయకుడు మణిరవి, కాశీ విశ్వేశ్వర దేవాలయం ఆలయ కమిటీ చైర్మన్ నరేంద్ర చౌదరి, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, నారాయణస్వామి యాదవ్, మహిళా నాయకురాళ్లు కంటాదేవి, నాయుడమ్మ, రమాదేవి వాల్మీకి నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలలో పాల్గొన్న ఎంపీ అంబిక

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



శ్రీ మహర్షి వాల్మీకి జయంతోత్సవం సందర్భంగా మంగళవారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని పాతూరు విద్యుత్ కార్యాలయం సమీపంలోని శ్రీ వాల్మీకి సర్కిల్లో ఉన్న శ్రీ మహర్షి వాల్మీకి విగ్రహానికి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆనాడు నాగరికత పూర్తిగా అభివృద్ధి చెందని కాలంలో సమాజ అభివృద్ధిలో శ్రీ మహర్షి వాల్మీకి రచనలు కీలక పాత్ర వహించినట్లు తెలిపారు. భావితరాలకు మహర్షి వాల్మీకి జీవితం ఆదర్శమనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి కుష్బూ కొఠారి, ప్రముఖ న్యాయవాది భాస్కర్ రాయుడు, తెలుగుదేశం నాయకులు వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీజేఐపై దాడికి నిరసనగా న్యాయవాదుల విధుల బహిష్కరణ

### -మూకుమ్మడిగా దాడిని ఖండించిన న్యాయవాదులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ పై దాడిని హిందూపురం న్యాయవాదుల సంఘం మూకుమ్మడి గా ఖండించింది. బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వన్నేరువప్ప, రామచంద్రప్పల ఆధ్వర్యంలో ప్రధాన న్యాయమూర్తి పై దాడిని నిరసిస్తూ మంగళవారం విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలందరూ దేవాలయంగా భావించే న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తి పైనే దాడికి పాల్పడడం సమంజసం కాదన్నారు. కేసులకు సంబంధించి విషయాలను న్యాయస్థానాల ద్వారా తేల్చుకోవాలే తప్ప భౌతిక దాడులకు తావు లేదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు ఎదురుగా కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రామచంద్రారెడ్డి, నాగరాజు రెడ్డి, రఘునాథ్ రెడ్డి, నాగప్ప, రామిరెడ్డి, హిదయతుల్లా ఖాన్, గోపాలకృష్ణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ - పంట నమోదుకు గడువు పొడిగింపు

ప్రజాభూమి ఆలూరు ప్రతినిధి(చిప్పగిరి):



కూటమి ప్రభుత్వం ఈ – పంట నమోదు గడువు పొడిగించింది. వివిధ కారణాలతో పంట నమోదు ప్రక్రియ ఆశించిన మేరకు జరగలేదు. తొలిసారి పంటల సాగు విస్తీర్ణంతో పాటు ఖాళీ భూముల వివరాలు నమోదు చేస్తున్నారు. సాంకేతిక సమస్యలు కూడా ఎదురవుతుండడంతో నమోదు గడువును ఈ నెల 25వ తేదీ వరకు అవకాశం ఇచ్చారు. ప్రతి ఎకరా ఈ – పంట నమోదుతో పంట ఉత్పత్తుల విక్రయానికి రైతులకు ఇబ్బందులు ఉండవని, బీమా ప్రయోజనాలతో పాటు విపత్తుల సమయంలో నష్టపోయిన అందరికీ లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇలాంటి అవకాశాన్ని రైతులు వదులుకోకుండా నమోదు చేయించుకోవాల్సిన అవసరం ఉంది.

తాజా షెడ్యూల్ ఇలా:నమోదుకు చివరి గడువు ఈనెల 25వ తేదీ, సామాజిక తనిఖీలు పూర్తి 26 వ తేదీ నుంచి 30 తేదీ వరకు, రైతు సేవ కేంద్రాల్లో జాబితాల ప్రచురణ 31వ తేదీ

చిప్పగిరి మండలంలో నమోదు ఇలా:మొత్తం ల్యాండ్ పార్సిల్స్ – 28441, ఇప్పటివరకు పూర్తయినవి – 6124

## ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన పీ.ఆర్. ఎస్ఈ. సుబ్బరాయుడు

ప్రజాభూమి, అనంతపురము



రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను అనంతపురం పంచాయతీ రాజ్ సర్కిల్ కార్యాలయ నూతన సూపరింటెండెంట్ ఇంజినీర్ వై.చిన్న సుబ్బరాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన ఎమ్మెల్యేలు కలిసి పుష్పగుచ్చం అందించారు. ఆయన వెంట అనంతపురం సబ్ డివిజన్ –1 డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ లక్ష్మీనారాయణ ఉన్నారు.

## భారత న్యాయమూర్తిపై దాడి పట్ల ఐక్యవేదిక నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ పై దాడి చేయడానికి ప్రజా ఐక్య సంఘాల వేదిక నాయకులు ఖండించారు. దాడిని నిరసిస్తూ మంగళవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో ఫ్ల కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థ గౌరవాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని కాపాడాలని నినాదాలు చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడలేని పరిస్థితులో అసమర్థ కేంద్ర ప్రభుత్వం ఉందన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన ఆర్ఎస్ఎస్ ఏజెంట్ దేశభక్తులను చెప్పుకుంటున్న దేశద్రోహి న్యాయవాది కిషోర్ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగంపై దాడి చేసిన వ్యక్తిగా అతనిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి తక్షణమే కఠినచర్యలు తీసుకోవాలన్నారు. అత్యున్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తిపైనే ఇలాంటి దాడి జరిగిందంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, మేధావులు, ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూటీయూసి రాష్ట్ర కన్వీనర్ ఏ.శ్రీనివాసులు, ఎం.ఎస్.ఎఫ్.జిల్లా అధ్యక్షులు రవికుమార్, దళిత సమైక్య జిల్లా అధ్యక్షులు ఎస్.నారాయణ, జై భారత్ భీమ్ రావ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఊటుకూరు నాగరాజ్, ఏపీ ఆర్.ఎస్.పార్టీ నాయకులు కోడుమూరు నౌషాద్, ఆర్.వై. ఎఫ్. జిల్లా అధ్యక్షులు ఊటుకూరు నరసింహామూర్తి, పట్టణ అభివృద్ధి సంక్షేమ సంఘం నరసింహామూర్తి, కిరణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

ప్రజాభూమి, ముదిగుబ్బ

ముదిగుబ్బ తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. తహశీల్దార్ నారాయణస్వామి వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహర్షి రచించిన రామాయణం గొప్ప జ్ఞానంతో పాటు మానవుల్లో అన్ని బంధాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మహర్షి మహోన్నత వ్యక్తిగా వివరిస్తూ సంస్కృతంలో మొదటి కవి వాల్మీకని ఆయన రచించిన రామాయణం ప్రతి ప్రతి వ్యక్తి చదవి ధర్మం, న్యాయం, జ్ఞానం, బంధాలు పెంపొందించుకోవాలని కోరారు. అదేవిధంగా హైస్కూలు కూడలిలో గల వాల్మీకి విగ్రహానికి టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ పూలమాలలు వేసి పూజలు చేశారు. లోకానికి ఆదర్శ ప్రాయుడైన శ్రీరాముడు చరిత్రను రామాయణం కావ్యంగా రచించి వాల్మీకి




మహర్షి యుగాపురుషుడిగా నిలిచిపోయాడని తెలిపారు. కుల మతాలకతీతంగా శ్రీరాముడు ఆదర్శాన్ని లోకానికి తెలిపిన మహర్షి వాల్మీకి ఔన్నత్యాన్ని వివరించారు. మండలంలోని వాల్మీకి సంఘం సభ్యులు, సిపిఐ నాయకులు వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నమస్కరించుకున్నారు.

# ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

బుధవారం , 8 అక్టోబర్, 2025


## కొద్దిపాటి వర్షానికి జలమయం

**- సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం**

**- జనసేన పార్టీ సమన్వయ కర్త డా.హరీష్**



ప్రజాభూమి, వేంపల్లె

కొద్దిపాటి వర్షానికే స్థానిక పట్టణంలోని ఇమామ్ నగర్ ప్రాంతం జలమయం అవుతుందని స్థానిక ప్రజలు జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సమన్వయ కర్త డా.హరీష్ దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం ఆ ప్రాంతాలను జనసేన పార్టీ నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ప్లాస్టిక్ వర్థ్యాలు మురికి కాల్వల్లో పెరుకుపోయి.. కొద్దిపాటి వర్షానికే తమ ప్రాంత వీధులు చెరువుల్లా తలపిస్తున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్య పరిష్కారం చేయాలని కోరారు. దీంతో ఆయన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ మల్లికార్జున, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నూతన చర్చి నిర్మాణంలో అందరి సహకారం కావాలి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

కడపజిల్లా కాశినాయన మండలం లోని అమగంపల్లి విచారణ పెద్ద చర్చి శిథిలావస్థకుచేరిందని, దాని స్థానంలో నూతన చర్చి నిర్మాణం చేపట్టేందుకు విచారణలోని అన్ని గ్రామాల ప్రజలు, పెద్దమనుష్యులు, యువతి, యువకులు,దాతల సహకారం కావాలని కడప డయాసిస్ బిషప్ డాక్టర్ సగినాల పాల్ ప్రకాష్ పిలుపునిచ్చారు. అమగంపల్లిలో గురు నిలయం నూత్నీకరణ భవనాలను ఆయన ప్రారంభించారు.ఈకార్యక్ర మంలో ముందుగా బిషప్ కువిచారణ గురువులు సగిలి థామస్ జూని యర్ ఆధ్వర్యంలో ప్రజలు బాణా సంచా పేల్చుతూ నృత్యాలు చేస్తూ భారీగా స్వాగతం పలికారు.అనంత రం ఆయన మాట్లాడుతూ నేను అమగంపల్లి విచారణ లోని పలుగు రాళ్లపల్లి గ్రామంలో పుట్టిపెరిగి ఇక్క డే భద్రమైన అభ్యంగణంతీసుకొన్నా న్నారు.అమగంపల్లి విచారణపవిత్ర మైన ప్రాంతమని,ఇక్కడ పనిచేసిన గురువులు పోప్ కార్డినల్,బిషప్ లు గా వెళ్లారని, అదే కోవలో ఇక్కడ నుండి నేను బిషప్ గా వచ్చానన్నా రు.అమగంపల్లి విచారణ అభివృద్ధి కోసం దయనమిక్ గురువు థామస్ ను నియమించడం జరిగింది ఆయ నకు అందరి సహకారం అందించా లని,వారి ద్వారా విచారణ అభివృ ద్ధి చేస్తామన్నారు.నూతన చర్చి నిర్మాణం త్వరలో మొదలు పెట్టడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో కడప దయాసిస్ వికార్ జనరల్ ఎం.డి.ప్రసాద్ రావు,ఛాన్సలర్ ఆరోగ్యరాజ్,కోశాధికారి సురేష్,గురువు లుసగిలిథామస్,విజయరావు,ప్రభు,పెద్ద మనుష్యులు, ప్రజలు, యువకులు, ఉపదేశిలు తదితరులు పాల్గొ న్నారు

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్..

**డబుల్ ఇంజన్ సర్కార్. ఏపీలో డబుల్ బెనిఫిట్స్. సూపర్ జీఎస్టీ.**



ప్రజాభూమి పోరుమామిళ్ల :

మన ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజలకు వివరించాలని ఉద్దేశంతో ప్రవేశపెట్టిన సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్.. పోరుమామిళ్ల పట్టణంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ పట్టణంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ వివరించారు, అన్ని రకాల వస్తువులపై 5% నుండి18%వరకు జిఎస్టి తగ్గించిన కారణంగా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు వివరించారు, ప్రజలు రోజువారి గా ఉపయోగించే వస్తువులపై 0% నుండి 5% ఇప్పుడు ప్రధానంగా 2 పన్ను స్లాబులుమాత్రమే,,ప్రభుత్వం జీఎస్టీ తగ్గించిన కారణంగా అన్ని వస్తువులపై. ధరలు తగ్గడంతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని పోరుమామిళ్ల పట్టణ సర్పంచి యనమలసుధాకర్ హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడి గా హరినాథ రెడ్డి ఎంపిక

ప్రజాభూమి, పులివెందుల

కడప ఎయిడెడ్ స్కూల్స్ ఆధ్వర్యంలో సింహాద్రి పురం శ్రీమేధ హైస్కూల్ ఉపాధ్యాయుడు అవార్డు కు ఎంపికైనట్లు పాఠశాల క రెస్పాండెంట్ కర్ణ చంద్ర శేఖరెడ్డి తెలిపారు.ప్రొద్దుటూరులో నిర్వహించిన సమావేశంలో కడప డిప్యూటీ డీఈఓ రాజగోపాల్ రెడ్డి ఎంఈఓ సరస్వతి చేతుల మీదుగా కర్ణ హరి నాథ్ రెడ్డి ఉత్తమఅవార్డు షీల్డ్ ను మంగళవారం అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠ శాల కరస్పా డెంట్ కర్ణ చంద్ర శేఖర్ రెడ్డి,విజయలక్ష్మి, బయపు రెడ్డి,వెంకటనాథ రెడ్డి,తదితరులు ఉపాధ్యాయు డు హరినాథరెడ్డికి అభినందనలు తెలిపారు.



## రెండు రంగాల్లోను ప్రజల మనసు గెలుచుకున్న వ్యక్తి పవన్ కళ్యాణ్

**- జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి**

ప్రజాభూమి, వేంపల్లె



అటు సినీ రంగంలోనూ, ఇటు రాజకీయ రంగంలోనూ, రెండు రంగాల్లోను ప్రజల మనసు గెలుచుకున్న నిజమైన వ్యక్తి జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని ఇడుపులపాయ జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన ఓజి సినిమా తెలుగు రాష్ట్రాల్లో సూపర్ హిట్ కావడంతో అభిమానులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ మేరకు ఆయన ఓజి పేరు గల 100 టీ షర్ట్ లను తన సొంత నిధులతో కొనుగోలు చేసి పవన్ కళ్యాణ్ అభిమానులకు పంచి పెట్టారు. అనంతరం అభిమానుల మధ్య కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పోతిరెడ్డి చలపతి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నటించిన ఓజి సినిమా సూపర్ హిట్ కావడం ఆనందానికి గురి చేసిందని అన్నారు. ఓజి సినిమా ద్వారా ఆయన మళ్లీ ఒకసారి తన ప్రతిభను, వ్యక్తిత్వాన్ని నిరూపించుకున్నారని అన్నారు. సినిమా సూపర్ హిట్ కావడం ఆయన అభిమానులకే కాదు, మొత్తం జనసేన కుటుంబాలకే గర్వకారణమని తెలిపారు. పవన్ కళ్యాణ్ నటుడిగా, రాజకీయ నాయకుడిగా రెండు రంగాలలోనూ ప్రజల మనసును గెలుచుకున్న వ్యక్తి అని, ఆయనలో ఉన్న దేశభక్తి, త్యాగం, సేవా మనోభావం ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. పవన్ కళ్యాణ్ అభిమానులు ఎప్పటికప్పుడు సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక బాధ్యతను చాటుతున్నారని ఆయన తెలిపారు. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో యువత సమాజం పట్ల బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండి ప్రజలకు సేవ చేస్తూ రాష్ట్ర ప్రజల మన్ననలను పొందాలని పోతిరెడ్డి చలపతి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, నాగ మల్లికార్జున, మారుతి, సాయి, శివ, రాజేష్, రెడ్డయ్య, సాయినాథ్ , హరీష్, నిఖిలేంద్ర, అమర్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ నివాసుల సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం

**రాష్ట్ర నూర్ భాషా దూదేకుల సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు**

ప్రజాభూమి ఒంటిమిట్ట



సిద్ధవటం మండలం వన్ మాధవరం గ్రామంలోని జగనన్న కాలనీలో నివసిస్తున్న గృహనివాసులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిపై అధికారులు సరైన స్పందన కనబరచడంలేదని రాష్ట్ర నూర్ భాషాదూదేకుల సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ డా. వీరభద్రుడు ఆవేదన వ్యక్తం చేశారు మండలంలోని మాధవరం గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిశీలించేందుకు మంగళవారం ఆయన కాలనీకి పర్యటన చేపట్టారు. ఈ పర్యటన టిడిపి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ చమ్మర్ది జగన్మోహన్ రాజు సూచన మేరకు జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం 'జగనన్న కాలనీ' పేరుతో గృహాల్లేని నిరుపేదల కోసం పక్కా ఇళ్లు మంజూరు చేశామంటూ ప్రచారం చేసింది. కానీ వాస్తవంలో బినామీలకు, ధనవంతులకు గృహాలు కేటాయించి, అసలు లబ్ధిదారులను విస్మరించింది. కాలనీలో మౌలిక వసతుల కొరత తలెత్తింది. ముళ్ళ పొదల మధ్య విషపురుగులు సంచరిస్తున్న పరిస్థితి ఉంది. రాత్రి వేళ విద్యుత్ దీపాలు లేవు, రోడ్ల నిర్మాణం పూర్తిగా మరచిపోయారు. ఈ నేపథ్యంలో గృహనివాసులు భయాందోళనతో బిక్కుబిక్కుమంటూ జీవనం గడుపుతున్నారు," అని ఆయన విమర్శించారు అయితే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే, ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి లిఖిత పూర్వకంగా తీసుకెళ్లతానని డాక్టర్ వీరభద్రుడు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మురళి, హరి తదితర కాలనీ నివాసులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికునికి స్వచ్ఛ వారియర్ అవార్డు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికునికి అవార్డు లభించింది.స్వచ్ఛాంధ్ర పుర స్కారాలు-2025 లో భాగంగా కడప సభాభవన్ లో జరిగిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్, జమ్మలమడుగు శాసన సభ్యులు ఆదినారాయణ రెడ్డి, జాయింట్ కలెక్టర్ అతిధి సింగ్ లు పులివెందుల పురపాలక సంఘంలోని పారిశుధ్య కార్మికునిగా పనిచేస్తూ బాకరపురం ఏరియాలో ఇంటింటి చెత్త సేకరణ చేయు భాస్కర్ కు స్వచ్ఛ వారియర్ అవార్డు అందజేశారు.

## విద్యార్థినీ విద్యార్థులకు క్రీడల పోటీలు

ప్రజా భూమి ముద్దనూరు

మండల పరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఉప్పులూరు ప్రధానోపాధ్యాయుడు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల తొమ్మిది నుండి ప్రారంభం అవుతాయని తెలిపారు అలాగే 10వ తేదీన వాలీబాల్ ,కబడ్డీ ,కోకో ,యోగ, సెటిల్, బ్యాట్మెంటన్ చెస్ తదితర పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఆటలలో పాల్గొనే విద్యార్థులు ప్రతి కేటగిరికి ఇద్దరు మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుందన్నారు అలాగే అండర్ 14, 17 బాల బాలికలు మాత్రమే పాల్గొనడానికి అర్హులు గా తెలిపారు. ఈ పోటీలలో ప్రభుత్వ , ప్రభుత్వ హేతర విద్యార్థులు మాత్రమే పాల్గొనాలన్నారు. అతిలిటిక్స్ గురువారం ఉదయం9 నుండి ప్రారంభమవుతాయన్నారు. అలాగే 10వ తేదీ న శుక్రవారం 9 గంటల నుండి గేమ్స్ ప్రారంభోత్సవం చేస్తామన్నారు. ఆటలలో పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు గ్రామ పెద్దల సహకారంతో భోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు.

## సనాతన ధర్మం, భగవద్గీత ప్రచారంలో ఇస్కాన్

**నగర సంకీర్తన పాదయాత్ర**

ప్రజాభూమి, పులివెందుల

ప్రొద్దుటూరు ఇస్కాన్ వారి సంకీర్తన రథంతో సనాతన ధర్మం, భగవద్గీత, భాగవతం గురించి వివరిస్తూ పులివెందుల పట్టణంలో మంగళవారం సంకీర్తన చేశారు. హరే రామ హరే కృష్ణ, కృష్ణ హరే హరే సంకీర్తనలతో భగవద్గీత పుస్తకాలను ప్రవచ కులు పట్టుకుని పురవీధులలో తిరిగారు. ప్రత్యేక రథంతో పట్టణంలోని ముద్దనూరు రోడ్డు, గాడిచర్ల వారి వీధి, గుంత బజార్, మెయిన్ బజార్ మీదుగా నగర సంక్తీరన చేశారు. మూడు రోజులపాటు పులి వెందులలో నగర సంకీర్తన చేసి అనంతపురం జిల్లాకు వెళ్లనున్నట్లు వారు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సనాతన ధర్మం గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరిలో శ్రీకృష్ణుడి లీలలను, ధర్మ ప్రచారాన్ని వివరిస్తూ ఈ సంకీర్తన కొనసాగిస్తున్నట్లు తెలిపారు.



## స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ 2025 లో రంగసముద్రం పంచాయతీని వరించిన మూడు అవార్డులు

ప్రజాభూమి పోరుమామిళ్ల



స్వచ్ఛ ఆంధ్ర అవార్డు 2025 జిల్లా అవార్డు కార్యక్రమంలో రంగసముద్రం పంచా యతీకి మూడు అవార్డులు రావడం జరిగింది. జిల్లా ఉత్తమ స్వచ్ఛ పంచాయతీగా రంగసముద్రం పంచాయతీ తరపున సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి విలేజ్ సెక్రటరీ ప్రసాద్ రెడ్డి, జిల్లా ఉత్తమ హరిత రాయబారిగా మణిరత్నం, జిల్లా ఉత్తమ స్వచ్ఛ అంగన్వాడి కేంద్రం విజయ జ్యోతి కి జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ప్రభుత్వ విప్ జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 16 కేటగిరీలలో 48 మందికి ఈ అవార్డు ప్రధానం చేయడం జరిగిందని అందులో రంగసముద్రం పంచాయతీకి మూడు అవార్డులు రావడం అన్నది పంచాయతీకి గర్వకారణం అని, రంగసముద్రం పంచాయతీకి స్వచ్ఛ రంగ సముద్రం అవార్డు రావడానికి పంచాయతీ కార్యదర్శులు రాజీవ్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, భాస్కర్ బాబు, రాజేశ్వరి గతంలో పనిచేసిన యి ఓ పి ఆర్ డి రమణారెడ్డి ల అంకితభావంతో పాటు పారిశుద్ధ్య కార్మికుల కష్టం ఎంతో ఉందని ఈ అవార్డును వారికి అంకితమిస్తున్నట్లు తెలియజేశారు. ఈ అవార్డు బాధ్యతతో ఇంకా రంగసముద్రాన్ని స్వచ్ఛత గా ఉంచడానికి అహర్నిశలు ప్రయత్నం చేస్తానని ప్రజలు ఇంకా బాగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ మండల అంగన్వాడి సూపర్వైజర్ శ్రీలక్ష్మి యువ నాయకులు చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని కదిరి రోడ్డు వాల్మీకి సర్కిల్ లో వాల్మీకి జయంతిని పురస్కరించుకొని వాల్మీకి గ్రహానికి పులివెందుల నియోజకవర్గ వాల్మీకి సంఘ అధ్యక్షుడు అంబకపల్లె బాలుడు ఆధ్వ ర్యం లో వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మంగళవారం వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి పూజలు నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి మహర్షి కేవలం వాల్మీకులకు మాత్రమే దేవుడు కాదని, ప్రతి ఒక్కరికి దేవుడు అన్నారు. భారత దేశానికి రామాయణాన్ని పరిచయం చేసిన మహా నుభావుడు వాల్మీకి అన్నారు. రామాయణాన్ని మధుర కావ్యముగా మలచి జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అన్నా రు. రాముడి వ్యక్తిత్వాన్ని తొలిసారిగా రామాయ ణంలో ఆవిష్కరించిన గొప్ప కవి వాల్మీకి మహర్షి అన్నారు. సాంస్కృత సాహిత్యంలో ఆదికవి రామాయణ మహాకావ్యాన్ని లెక్కించిన జ్ఞాననిధి వాల్మీకి మహర్షి అన్నారు.వాల్మీకులను ఎస్టీ జాబి తాలో చేర్చాలన్నారు. అనంతరం అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వాల్మీకు లు తదితరులు పాల్గొన్నారు.

## సర్వోన్నత న్యాయమూర్తిని అవమానించడం చాలా బాధాకరం

ప్రజాభూమి పోరుమామిళ్ల :




సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి పై ఒక న్యాయవాది బూటు విసరడం న్యాయస్థానంలో అలా జరగడం సరైన పద్ధతి కాదు. అందులోనూ ఒక దళితుడు సర్వోన్నత న్యాయస్థానానికి ప్రధాన న్యాయమూర్తిగా రావడం దేశానికి గర్వకారణం .సుప్రీంకోర్టు అంటే దేశానికి ఒక న్యాయమైన మందిరం లాంటిది ఏదైనా చట్టపరంగా చూడాలి కానీ న్యాయస్థానాన్ని అవహేళనగా చేయడం సరైన పద్ధతి కాదు. ఆయన మానసిక స్థితి సరిగా లేదా చట్టాలు తెలిసిన ఆ వృద్ధ న్యాయవాది ఇలా చేయడం చట్టాన్ని ఉల్లంఘించినట్టుగా చట్టాన్ని హేళన చేసినట్టుగా న్యాయ దేవతను ఇలా అవమానించడం సరైన పద్ధతి కాదు. కాబట్టి న్యాయస్థానాలను మనం భారతదేశంలో న్యాయస్థానాలను దేవాలయాలుగా గౌరవప్రదంగా గౌరవిస్తాము. ముందు ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా చట్టం తన పని తాను చేసుకోకుండా సరైన పద్ధతిలో న్యాయస్థానాలు ముందు ముందు కొన్ని సవరణలు కూడా చేయాల్సిన పరిస్థితి తీసుకురావాలని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న సెక్రటరీ ఫణి రావు కోరుతున్నారు.మధ్యప్రదేశ్లో మొగలులు పాలించే సమయంలో విష్ణుమూర్తి విగ్రహాన్ని ధ్వంసం చేశారు. ఆ విగ్రహాన్ని పునః ప్రతిష్ట చేయాలని ఈ వృద్ధ న్యాయవాది కోరడం జరిగింది. వాదోపవాలు న్యాయస్థానంలో తెలుసుకోవాలి కానీ ఇలా దాడి చేయడం సరైన పద్ధతి కాదన్నారు.

## నాలుగు అసెంబ్లీ స్థానాలకు ఇంచార్జ్ లను నియమించిన ఆమ్ఆద్మీ పార్టీ

ప్రజాభూమి, కడప



ఆంధ్రప్రదేశ్ లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కడప జిల్లా కు సంబంధించిన నాలుగు నియోజకవర్గాలు అయినటువంటి పులి వెందుల, కడప, కమలాపురం, ప్రొద్దుటూరు, స్థానాలకు ఇంచార్జ్ లను ఆమ్ఆద్మీ పార్టీ జాతీయ నాయకత్వం నుంచి మణి నాయుడు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ఆమ్ఆద్మీ పార్టీ రాష్ట కన్వీనర్ శిర. రమేష్ కుమార్ నాయకత్వం ఆదేశాల అనుసారం, కడప అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ గా సాజిద్ హుసేన్, పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ గా రహమతుల్లా, పొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ గా దస్తగిరి, కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ గా మహబూబ్ షరీఫ్ లను నియమిస్తూ ఆప్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట చలపతి నియామకపత్రం అందజేశారు. ఆమ్ ఆద్మీ పార్టీని ప్రతి గడపకు తీసుకుని వెళ్లే కార్యాచరణ వేగవంతం చేయాలని కడప జిల్లా కమిటీ సభ్యులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమ్ఆద్మీ పార్టీ జిల్లా కో- కన్వీనర్ దాదా పీర్, ఆప్ మండల సభ్యులు పీరు భాష, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

తిరుపతి, చిత్తూరు 8

బుధవారం 08, అక్టోబర్ 2025


# ఎండకు వానకు తడిసి పాడైపోతున్న కల్పాదూలాలు..

- శ్రీకాళహస్తి తహసిల్దార్ కార్యాలయంలో ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం బయటపడుతోంది
- వేళం వేసి ఉపయోగపడే వనరులను వదిలేసిన నిర్వాకం
- వేలం వేస్తే ప్రభుత్వ ఆదాయం అధికారుల స్పందన శూన్యం





ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ : శ్రీకాళహస్తి మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో గత కొన్ని సంవత్సరాలుగా వాడకం లో లేని కల్పాదూలాలు నిర్లక్ష్యంగాపడి ఉన్నాయి. ఎండలు మండుతున్నా, వానలు కురుస్తున్నా ఆ దూలాలు ఎవరి దృష్టికీ రాకుండా అక్కడే అలా మగ్గిపోతున్నాయి. క్రమంగా అవి పాడైపోతున్నా కూడా వాటిని పరిశీలించి, ప్రభుత్వ ప్రయోజనానికి వినియోగించాలనే ఆలోచన సంబంధిత అధికారులకు కనిపించడం లేదు. ఈ నిర్లక్ష్యానికి స్థానిక ప్రజలు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఇక ఆ దూలాల మధ్య ఏర్పడుతున్న ఖాళీల్లో పాములు, తేలు వంటి హానికర జీవులు తాలూకు ప్రమాదం ఏర్పడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అధికారులే పని చేసే ప్రాంగణంలో ఇలాంటి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడడం ఆందోళన కలిగిస్తోంది. ఎవరికైనా గాయాలు జరిగితే బాధ్యత ఎవరిది అన్న ప్రశ్న స్థానికులు వేస్తున్నారు.

**ప్రభుత్వ ఆస్తులు.. వనికిరానివిగా మూలన వడేసిన వాస్తవం**

తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని ఓ మూలనకు వాటిని పనికిరానివిగా పారేసినట్టుగా వదిలేసారు. అనేక సంవత్సరాలుగా వృద్ధిగా మారిన ఈ కల్పాదూలాలు ప్రస్తుతం పూర్తిగా పాడైపోయే దశకు చేరుకున్నాయి. వాస్తవానికి, వాటిని వేలం వేస్తే వచ్చిన డబ్బుతో కార్యాలయ అభివృద్ధికి అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేయవచ్చు. కానీ అలాంటి ప్రణాళికలు ఎక్కడా కనిపించడం లేదు. అధికారులు పట్టించుకోకపోవడం వల్ల ప్రజాధనంగా వచ్చిన ఆ దూలాలు వాడుకలోకి రావడమేకాక, నశించి పోతున్న దశకి చేరుతున్నాయి.

**వేలం వేయండి.. ప్రభుత్వానికి ఆదాయం పొందండి..**

వాటిని వేలం వేయడం ద్వారా వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వ అవసరాలకు వినియోగించవచ్చని, కనీసం శాఖల మధ్య బదిలీ చేసినా ఉపయోగపడుతుందని పలువురు ప్రజలు అభిప్రాయపడుతున్నారు. కానీ వాటిని అలా వదిలేయడం వల్ల ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతుందని స్పష్టం చేస్తున్నారు. ఇరిగేషన్ శాఖాధికారులు స్పందించి వెంటనే ఆ కల్పాదూలాల విషయాన్ని పరిశీలించి, నిర్ణయం తీసుకోవాలన్నది ప్రజల అభిలాష. లేకపోతే ఈ నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వానికి జరిగే నష్టంమరింత పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు.

**ప్రజల ముందు ప్రభుత్వ విఫలతలు..**

కార్యాలయానికి పనుల మీద వచ్చే అర్జీదారులు చాలామంది ఆ కల్పాదూలాలను చూస్తూ అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలో ఇలాంటి వృధా వనరులు పడి ఉండటాన్ని చూసి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాధనాన్ని ఆదా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులదేనని వారు స్పష్టం చేస్తున్నారు.

**ఇంకనైనా స్పందించండి అధికారులూ..**

ఇంకనైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి ఆ కల్పాదూలాలను ప్రభుత్వ అధికారులు భద్రపరిచేటట్టు ఏర్పాటు చేయాలని, లేకపోతే టెండర్ పద్ధతిలో వేలం వేసి వచ్చిన డబ్బుతో ప్రభుత్వ కార్యాలయంకు ఉపయోగించుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేకపోతే ఈ నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వానికి జరిగే నష్టం అపరిపాలనకే నిదర్శనంగా మిగిలిపోతుంది.

# తిరుపతికి తలమానికంగా నిలిచే సి.ఓ.సి. భవనం త్వరగా పూర్తిచేయాలి

- మంత్రి నారా లోకేష్‌ను కోరిన మున్సిపల్ డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునికృష్ణ
- పరిశీలించి తక్షణ చర్యలు తీసుకుంటాం మంత్రి నారా లోకేష్ హామీ




ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి నగరం : తిరుపతి నగరానికి ప్రతిష్ఠాత్మకంగా రూపుదిద్దుకుంటున్న సిటీ ఆపరేషన్ సెంటర్ సిఓసి భవనం పనులు పూర్తిచేయాలని నారా లోకేష్‌ను తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునికృష్ణ విజ్ఞప్తి చేశారు. సోమవారం రాత్రి తిరుపతి ఎయిర్‌పోర్ట్‌కు విచ్చేసిన నారా లోకేష్‌ను కలిసి మునికృష్ణ నగర మున్సిపల్ భవన నిర్మాణం గురించి వివరించారు. 2018లో టీడీపీ హయాంలో స్మార్ట్ సిటీ నిధులతో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు గత ప్రభుత్వం పాలనలో నిలిచిపోయిందని ఆయన గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.71 కోట్ల నిధులతో భూమి పూజ చేసినా రెండు సంవత్సరాలు గడిచినా 25 శాతం పనులు కూడా పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మేము కృషి చేసి 80 శాతం పనులు పూర్తి చేశాం. ఇంకా మిగిలిన 20 శాతం సివిల్ ఇంటీరియర్ పనులు పూర్తి చేయాలంటే సుమారు రూ.40 కోట్లు అవసరం. ఈ భవనం పూర్తయితే తిరుపతికి ఒక ఐకానిక్ గుర్తుగా నిలుస్తుంది, అని మునికృష్ణ వివరించారు. ప్రస్తుతం ప్రసూతి ఆస్పత్రి భవనంలో మున్సిపల్ కార్యకలాపాలు కొనసాగుతుండటంతో ప్రజలకు తీవ్రమైన అసౌకర్యం ఎదురవుతోందని, ముఖ్యంగా పిజిఆర్ఎస్ సమయాల్లో ప్రజలు బయట వేచి ఉండాల్సి వస్తోందని ఆయన తెలిపారు. డిప్యూటీ మేయర్ వినతిని ఆలకించిన నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. విషయాన్ని పరిశీలించి, సి.ఓ.సి. భవనం త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం అని ఆయన హామీ ఇచ్చారు.

# ఆలయాల్లో అవినీతిని తేల్చింది కూటమి ప్రభుత్వమే

## గత పాలకుల నిర్లక్ష్యమే ఆలయాల నిధుల దుర్వినియోగంకు కారణం

## టిడిపి మండల అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట, వాకాడు మండలాల దేవాలయాలలో దేవాలయ సొమ్ము దుర్వినియోగం జరిగిన విషయాన్ని వెలుగులోకి తెచ్చింది కూటమి ప్రభుత్వమేనని వాకాడు టిడిపి మండల అధ్యక్షుడు ఏఎంసి వైస్ చైర్మన్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. దేవాలయాల సొమ్ము గోల్మాల్ విషయం పై వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యల పై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత పాలకులు దేవాలయాల పై శ్రద్ధ చూపకపోవడంతోనే దేవాదాయ శాఖ అధికారులు దేవాలయాల సొమ్మును దుర్వినియోగం చేసే అవకాశం లభించిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేవాలయాల పై దృష్టి సారించి ఆలయ నిధుల పై జరిగిన నిధుల దుర్వినియోగంను వెలుగులోకి తీసుకొచ్చిందన్నారు. వాకాడు దేవాలయంకు సంబంధించి రూ. 20 లక్షల రూపాయల దుర్వినియోగం విషయానికి సంబంధించి ఆలయ అధికారులకు నోటీసులు ఇవ్వడం జరిగిందని కోట మండలం గూడలి, పుచ్చలపల్లి, దేవాలయాలతో పాటు పంత్రంగం దేవాలయంకు చెందిన రూ. 17 లక్షల రూపాయలను దుర్వినియోగం అయినట్లు గుర్తించామన్నారు. దీనికి సంబంధించి ఉన్నతాధికారులతో విచారణ చేపట్టామని విచారణ చేపట్టిన ఉన్నత స్థాయి దేవదాయశాఖ అధికారులు గోల్మాల్ విషయాన్ని నిగ్గుతెల్చి అందుకు సంబంధించిన రికార్డులను సీజ్ చేయడం జరిగింది అన్నారు. త్వరలో అన్ని దేవాలయాలలో జరిగిన నిధుల దుర్వినియోగం పై కూటమి ప్రభుత్వం తప్పనిసరిగా తగు చర్యలు తీసుకుంటుంది అన్నారు...

# తిరుపతిలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

## -మహర్షి విగ్రహానికి పూలమాల వేసినా కలెక్టర్ వెంకటేశ్వర్





సూర్యబ్యూరో – తిరుపతి

వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా తిరుపతి స్విమ్స్ సర్కిల్ నందు ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి పుష్పమాలలతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం ఉదయం వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా, తిరుపతి స్విమ్స్ సర్కిల్‌లో ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పుష్పమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కలెక్టరేట్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జీవిత మార్గం–తపస్సు, ధర్మం, రచనా సంపద –సమాజానికి ఆదర్శప్రాయమైనదని,ఆయన రచించిన రామాయణం భారతీయ సాంస్కృతిక వారసత్వానికి మూలాధారంగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి భరత్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖల సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరుని సేవలో పీవీ ఆర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేషన్ కమిషన్ చైర్మన్ సభ్యులు పీవీ ఆర్ రెడ్డి కుటుంబ సమేతంగా మంగళవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనం చేసుకున్నారు ఆలయ అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించి అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచన ఏర్పాట్లు చేశారు. సందర్భంగా ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, ఇడి అధికారులు జయప్రకాష్, ఏడిఈ చెంచు కృష్ణ, ఏఈ తదితరులు పాల్గొన్నారు.



# సుప్రీంకోర్టు సిజెఐ సనాతన ధర్మాన్ని కించపరచలేదు

## -ఖజూరహోలో ఎపుడో విరిగిన, విగ్రహం కేస్ వాక్యాలే కారణమా?




ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్: ఓపెన్ కోర్టులో సిజెఐ పై ఒక న్యాయవాది (అతన్ని ఇప్పుడు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, అడ్వకేట్ రోల్స్ నుంచి సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది) దాడి చేయడానికి ప్రయత్నించాడనే వార్త అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం అని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. భారత ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పైన సుప్రీంకోర్టులో జరిగిన దాడిని ఖండిస్తూ మంగళవారం శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఎంబీఏ కళాశాల ఎదుట విద్యార్థులతో కలిసి నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎ, నేషనల్ లా స్టూడెంట్ అసోసియేషన్ నాయకులు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు, స్టూడెంట్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ గత నెల సెప్టెంబర్ 2025లో ఒక కేస్ సుప్రీంకోర్టు ముందుకు విచారణకు వచ్చిన సందర్భంగా సుప్రీం కోర్టు సిజెఐ, జస్టిస్ గగోయ్ ఖజూరహో దేవాలయాలు "ఆర్కియాలోజికల్ సర్వే ఆఫ్ ఇండియా" వారి ఆధీనంలో ఉన్నందున, మీరు సుప్రీం కోర్టు తలుపు తట్టే బదులు, పురావస్తు శాఖ వారిని అప్రోచ్ కావడం మంచిదని సూచించారు. ఇంకా ఈ కేస్ లో "ఇది పబ్లిక్ ఇంట్రెస్ట్ కంటే, పబ్లిసిటీ మీద ఇంట్రెస్ట్ తో వేసిన కేస్ లాగా ఉంది, మీరు వెళ్లి ఆ విగ్రహాన్ని ప్రార్థించండి" అని సిజెఐ వ్యాఖ్యానించినట్టుగా చెప్తున్నారు. ఆయన అలా వ్యాఖ్యానించడానికి కూడా ఓ కారణం ఉంది. అదేంటంటే "ఖజురహో లో చాలా దేవాలయాలలో నిత్య పూజలు జరగవు. మొఘలుల కాలంలో ఒక ఆలయ ప్రాంగణంలో, ఓ విగ్రహం తల విరిగి పడిపోయి ఉందని చెప్పబడుతున్న ఆ పర్టిక్యులర్ ఆలయంలో కూడా నిత్య పూజలు జరగవు. సుదీర్ఘ కాలం పాటు, ఏళ్ళ తరబడి ఏ పూజలూ ఎరగని, అక్కడ విరిగి పడి ఉన్న ఓ రాతి విగ్రహాన్ని సరి చేయడానికి, రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించాలని, కేస్ వేయడమే హాస్యాస్పదం. అది నిజంగా పబ్లిసిటీ మీద ఇంట్రెస్ట్ తో వేసిన కేస్ గాక మరేమిటి? నిజానికి ఖజూరహో ఆలయాలలో పూజలు నిర్వహించడానికి భక్తులు రారు. అక్కడి ఆలయాల మీద చెక్కబడి ఉన్న శిల్పసంపదను, ఆ శిల్పకళా ఖండాలను చూడటానికే రెగ్యులర్ గా సందర్శకులు (భక్తితో కాదు, కేవలం శిల్పాల బ్యూటీని ఆస్వాదించడానికే) అక్కడికి వస్తూ ఉంటారు. ఆ ఖజూరహో శిల్పాలను చూడటానికి విదేశీయులు సైతం అత్యధిక సంఖ్యలో ఇండియాకు వస్తూ ఉంటారన్నది వాస్తవం. అంటే ఆ ఆలయాలను, ఎవరూ భక్తితో కాకుండా కేవలం వాటి మీద చెక్కబడి ఉన్న శిల్ప సంపదను చూడటానికి, చూసి ఆస్వాదించడానికి జనం అక్కడికి వెళ్తూ ఉంటారనే మొత్తం ప్రజలందరికీ తెలుసు. పైగా ఆ ప్రాచీన కట్టడాలను అవి ఉన్నవి ఉన్నట్లుగా, వాటికి ఎటువంటి మార్పులు, చేర్పులు చేయకుండా వాటిని పరిరక్షించే బాధ్యత మొత్తాన్ని "భారత పురావస్తు శాఖ" వారికి, అధికారికంగానే అప్పగించడం జరిగింది. ఈ కేస్ విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు సిజెఐ చేసిన వ్యాఖ్యల్లో, ఎక్కడా సనాతన ధర్మాన్ని కించ పరిచినట్టు గానీ, అపహాస్యం చేసినట్టు గానీ లేనేలేదు. మరి అలాంటప్పుడు ఒక సీనియర్ న్యాయవాది అయి ఉండి (అతను 71 సంవత్సరాల వయస్సున్న "రాకేష్ కిషోర్" అని పోలీసుల విచారణలో తేలింది), తాను సనాతన ధర్మ పరిరక్షుణ్ణని ప్రొక్లెయిమ్ చేసుకుంటూ ఓపెన్ కోర్టులో ఈ దేశంలో అత్యున్నత న్యాయస్థానమైన, సుప్రీంకోర్టు సిజెఐ మీదనే దాడీ చేయడానికి ఎలా తెగించగలిగాడు? అతని వెనుక ఇంకా ఎంతటి మతోన్మాదులు ఉన్నారు? ఈ విషయాలన్నీ తేలాల్సి ఉంద న్నారు.

# బి.ఆర్ గవాయి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం - సిపిఎం

## -సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్



ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు: భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి పై జరిగినటువంటి దాడిని ఖండిస్తున్నాం అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్ తెలిపారు. మంగళవారం సత్యవేడులోని సిపిఎం పార్టీ ఆఫీసులో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జనార్ధన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సుప్రీంకోర్టులో జరిగిన సంఘటన యావత్ భారత దేశ దళితులకి, ప్రజాస్వామ్యానికి మరియు భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా దీనినీ పరిగణిస్తూ ప్రజాస్వామ్యవాదులందరూ ఈ దాడిని ఖండించాలన్నారు. సాక్షాత్తు సుప్రీంకోర్టులోనే మతోన్మాదులు రెచ్చిపోతూ రాజ్యాంగ ధర్మాసన అధిపతి పై ఇలా దాడులకు తెగబడడం దారుణమన్నారు. మేధావులు, విద్యావేత్తలు, సామాజిక సేవకులు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ దాడికి పూనుకున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దేశాండి అరుణాచలం, సిపిఎం పార్టీ సత్యవేడు ప్రాంతీయ కార్యదర్శి నెల్లూరు రమేష్ మాట్లాడుతూ సనాతన ధర్మానికి అవమానం జరిగిందన్న పేరుతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి. ఆర్. గవాయ్ పై మతోన్మాద అడ్వకేట్ ఒకరు కోర్టులో అందరూ చూస్తుండగానే చెప్పు విసరటం దేశంలో నెలకొన్న దుస్థితికి అద్దం పడుతున్నదన్నారు. ఇలాంటి ఘటనలే సనాతన ధర్మం యొక్క అసలు రూపాన్ని వ్యక్తపరుస్తున్నదన్నారు. కేవలం దళితుల నుండి ఉన్నత స్థాయికి ఎదిగిన గవాయ్ లాంటి వారిని చూసి సహించలేక చేసిన అగ్రకుల మతోన్మాద చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తిరుమలరెడ్డి, కృష్ణయ్య, భాస్కర్, మునుస్వామి, రాము, లక్ష్మీ, కొల్లాపురి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరి 'మహాప్రస్థానం' (గోవిందధామం) పనులను పరిశీలించిన మంత్రి లోకేష్...!

## -నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహాయ, సహకారాలు అందిస్తాను... మంత్రి లోకేష్ ..



ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, చంద్రగిరిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాప్రస్థానం (గోవిందధామం) నిర్మాణ పనులను మంగళవారం పరిశీలించారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను మంత్రి లోకేష్ కి వివరించారు. ?ముఖ్యంగా, ఎమ్మెల్యే నాని ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాప్రస్థానం (గోవిందధామం) నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి లోకేష్‌కు తెలిపారు. మంత్రి లోకేష్ వీక్షించేందుకు మహాప్రస్థానానికి చేరుకోగా, మంత్రి లోకేష్ కు కమిటీ అధ్యక్షుడు వీరంగారి రమేష్ రెడ్డి, సభ్యులు డాక్టర్ కెపిఎస్ వాసు, టిడిపి చంద్రగిరి మండల పార్టీ అధ్యక్షుడు బాల, కోర్ విశ్వనాథం, జగన్మోహన్ నాయుడు, వేణు, పంచాయతీ ఈవో చంద్రశేఖర్ రెడ్డి ఆయనకు ఘన స్వాగతం పలికారు. శరవేగంగా జరుగుతున్న పనులను క్షుణ్ణంగా పరిశీలించిన మంత్రి లోకేష్, కమిటీ సభ్యులకు పలు సూచనలు, సలహాలు అందించారు. నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహాయ, సహకారాలు అందిస్తాను అనిమంత్రి లోకేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా, ఏ సమయంలోనైనా ఫోన్ చేసి తెలియజేయవచ్చని మంత్రి లోకేష్ ఎమ్మెల్యే పులివర్తి నానికి తెలిపారు. చంద్రగిరి అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే పులివర్తి నాని చేస్తున్న కృషిని మంత్రి ఈ సందర్భంగా అభినందించారు.చంద్రగిరి నియోజకవర్గంలో నిర్మాణంలో ఉన్న 'మహాప్రస్థానం' (గోవిందధామం) ప్రాజెక్టు పూర్తయితే అది పట్టణానికి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని మహాప్రస్థానం కమిటీ సభ్యులు తెలిపారు.

# ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమంలో తలపా దామోదరం రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

రాహుల్ గాంధీ పిలుపు మేరకు, పిసిసి అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలా రెడ్డి, డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు ఆదేశాలపై రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమం భాగంగా శ్రీకాళహస్తి మండలం విశాలాక్ష్మి నగర్‌లో ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో స్వతంత్ర సంస్థగా పనిచేయాల్సిన ముఖ్య ఎన్నికల కమిషన్ అవకతవకలకు పాల్పడుతోంది. ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయడమే ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమం ఉద్దేశ్యం. రాబోయే రోజుల్లో ప్రజలు స్వయంగా ఇటువంటి అవకతవకలపై ఆగ్రహం వ్యక్తం చేసే సమయం దూరంలో లేదు అని ఆయన పేర్కొనారు ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, పట్టణ యువజన అధ్యక్షుడు ఆంటోనీ, బద్రి, మహేష్, తరుణ్, అరుణ్, చంద్రు, ప్రశాంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# దిన దిన అక్రమ అభివృద్ధి

## హిందూ మనోభావాలకు దెబ్బ తీసే కట్టడాలు

ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు



తిరుపతి రూరల్ మండలంలోని తిరుచానూరు గ్రామపంచాయతీ రాష్ట్రంలోనే అధిక ఆదాయాన్ని ఆర్జించే పంచాయతీల్లో అగ్రస్థానంలో ఉంటుంది. కానీ ఈ పంచాయతీలో అక్రమాలు దిన దిన అక్రమాభివృద్ధిగా చెందుతుందని విమర్శకులు చర్చించుకుంటున్నారు. రోడ్లను ఆక్రమించి వాణిజ్య దుకాణాలు, టీ స్టాళ్లకు అనుమతులు లేకుండానే నీటి కనెక్షన్లు ఇచ్చి పంచాయతీ అధికారులు సహకరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్ల పైన చిన్న వ్యాపారాలు సర్వసాధారణం అయినా తిరుచానూరులో మాత్రం అయ్యప్పగుడి ఎదురుగా సగం రహదారిని ఆక్రమించి రోడ్డు పై ఐరన్ షెడ్ వేసి ట్రావెల్స్ కార్యాలయాన్ని నెలకొల్పడమే కాకుండా దానికి అధికారుల ఆశీర్వాదం ఉందని విమర్శలు వినిపిస్తున్నాయి. రోజు వేలాది మంది అమ్మవారి దర్శనానికి భక్తులు, వీఐపీలు వచ్చి వెళ్లే ఈ మార్గంలో ఇలా అక్రమ కట్టడాలు ఉండటం పట్ల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎవరొస్తే మనకు ఏమి లాభం? అనే ధోరణితో అధికారులు వ్యవహరిస్తున్నారని విమర్శకులు అంటున్నారు. పంచాయతీ, రెవిన్యూ, తుడా అధికారులకు ఈ అక్రమాలు కాసుల పంటగా మారాయని రెవిన్యూని అడిగితే పంచాయితీ, పంచాయతీని అడిగితే తుడా ఇలా ఒకరి పై ఒకరు చెప్పుకుంటూ ప్రశ్నించే వారికే విసుగుచ్చేలా వీరి వ్యవహార శైలి నడుస్తుంది. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ గోపురాన్ని మించే ఎత్తులో భవనాలు కట్టకూడదనేది హిందువుల భావన. కానీ ఈ భావనను పట్టించుకోకుండా ఆలయ గోపురాన్ని మించి ఆకాశమే హద్దుగా బహుళ అంతస్తుల భవనాలు, నివాస సముదాయాలు వేగంగా వెలుస్తుండటం పై భక్తులు, హిందువుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, భక్తులు, హిందు సంఘాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు...

# నేదురుమల్లిని కలిసిన దేవుడు మాన్యం రైతులు

## - దేవుడు మాన్యం రైతుల గోడు రామన్నకే ఎరుక

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు



వాకాడు లోని నేదురుమల్లి నివాసంలో మంగళవారం నాడు వెంకటగిరి నియోజవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని వాకాడు గ్రామపంచాయతీ లోని హరిజనవాడ కు చెందిన రైతులు మర్యాదపూర్వం కలిశారు. అనంతరం రైతులు రామ్ కుమార్ రెడ్డి తో మాట్లాడుతూ నిన్న జరిగిన వేలంపాటలో వారి ఇష్టను సారంగా జరుగుతున్న సందర్భంలో మీరు ఏమి చెప్పారో తెలియదు కానీ వేలంపాట అకస్మాత్తుగా రద్దు చేశారని చెప్పారు. ఇదివరకు ఇదే తెలుగుదేశం పార్టీ ఇష్టానుసారంగా వేలం పాట వేస్తే మీరు మా పక్షాన ఉండి పద్ధతి ప్రకారం చేయించి అర్హులందరికీ దేవుడు మన్యం ఇప్పిచ్చి నారని చెప్పారు. గత ఐదు సంవత్సరాలలో అంటే మన ప్రభుత్వం వైఎస్ఆర్సిపి పార్టీ అధికారం లో ఉన్నప్పుడు దేవుడు మాన్యం చేసుకునే మాకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా మాకు అండగా ఉండినారని చెప్పారు. మేము మా పెద్దాయన నేదురుమల్లి జనార్దన్ రెడ్డి కాలం నుండి మీ కుటుంబాన్నే నమ్ముకున్నాము మీరు ఏ విధంగా చెబితే ఆ విధంగా చేస్తామని అన్నారు. అనంతరం రామ్ కుమార్ రెడ్డి రైతులతో మాట్లాడుతూ మీకు ఎవరైనా ఆన్యాయం చేస్తున్నారంటే మిమ్మల్ని కాపాడడానికి నేదురుమల్లి కుటుంబం ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. నిన్న విలేకరుల మిత్రుల ద్వారా అధికారులకు తెలియజేయడం జరిగింది. అది ఏమిటంటే అధికారులు దేవుడు మాన్యం వేసేటప్పుడు పద్ధతి ప్రకారం వేలం వేయాలని అలా వేయకపోతే ఊరుకునేది లేదని చెప్పాను. అందువల్ల మీరెవరు బయపడకండి మీకు లీజుకు ఇచ్చిన దేవుడు మన్యం ని ఎవరు తీసుకోరని మీరందరూ అధైర్పడవద్దని చెప్పారు. మీకు ఏ సమస్య వచ్చినా ఎప్పుడైనా ఏ విధంగా అయినా నాకు తెలియజేయండి నేదురుమల్లి కుటుంబం మీకు ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు.

# ఆదికవి వాల్మీకి మహర్షి జీవితం స్ఫూర్తిదాయకం

## - బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్

ప్రజాభూమిబ్యూరో – తిరుపతి



వాల్మీకి మహర్షి ఆదికవి, మహాకవి, మహనీయులు అని, వారి జీవితం ఆదర్శనీయం, స్ఫూర్తిదాయకమని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం తిరుపతి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడిన జిల్లా స్థాయి వాల్మీకి జయంతి కార్యక్రమంలో వివిధ అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జల్లి మధుసూదన్ మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు. అలాంటి మహనీయులు మన వాల్మీకి మహర్షి. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలవాలని." అలానే, మహర్షి వాల్మీకి రచించిన రామాయణం అనేది భారతీయ సంస్కృతికి మూలస్తంభంగా నిలిచిన గ్రంథమని కొనియాడారు. వాల్మీకి మహర్షి మొట్టమొదటి శ్లోకాన్ని అందించిన ఆదికవి అని, తాను ఎదుర్కొన్న ప్రతికూల పరిస్థితుల మధ్య కూడా తపస్సు ద్వారా మహర్షిగా నిలిచిన మహనీయుడని వివరించారు. యువత వాల్మీకి స్ఫూర్తితో తమ లక్ష్యాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని, ఆయన జీవితం ఒక మార్గదర్శకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి భరత్ కుమార్ రెడ్డి, జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి గురుస్వామి శెట్టి, ఏడి సర్వే అరుణ్ కుమార్ సాంఘిక, బీసీ సంక్షేమ శాఖల సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత పరమ ఔషధం - ఆశా కార్యకర్తల సమీక్ష సమావేశం




ప్రజా భూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

ప్రాథమిక ఆరోగ్య కేంద్రము బుచ్చినాయుడు కండ్రిగ శుభ్రత పరిశుభ్రత సురక్షిత త్రాగునీటి ద్వారా సమాజ ఆరోగ్యం. ప్రతి నెల మొదటి మంగళవారము జరిగేటటువంటి ఆశా కార్యకర్తల సమీక్ష సమావేశము ప్రాథమిక ఆరోగ్య కేంద్రము బుచ్చినాయుడు కండ్రిగ నందు వైద్యాధికారి డాక్టర్ కవిత ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నోడల్ అధికారి జ్యోతి నిర్వహించడమైనది. ఆరోగ్యకరమైన సమాజం ఏర్పాటు కావాలి అంటే గ్రామాలలో శుభ్రత, పరిశుభ్రత, సురక్షిత త్రాగునీరు వీటి పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. అనగా శరీర పరిశుభ్రత ప్రతిదినము పాటిస్తూ చేతులు శుభ్రం చేసుకునేటటువంటి విధానాన్ని అలవర్చుకొని సురక్షిత లెట్రిన్లను వాడడం, ఆడ వారికి రుతుస్రావ సమయములో తీసుకోవలసినటువంటి శుభ్రత గురించి తెలియ చేయడం వలన కొన్ని రకాల జబ్బులను రాకుండా నివారించవచ్చు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అంటే ఇంటి చుట్టూ..ఇంటి లోపల చెత్తా చెదారం లేకుండా పేడ దిబ్బలు మురికి గుంటలు లేకుండా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించడము వర్షపు నీరు నిలవకుండా చేయడం ద్వారా దోమల అభివృద్ధిని లేకుండా చేసి మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు వ్యాధి, బోధకాలు వ్యాధి జబ్బులు రాకుండా..ఈగలు లేకుండా చేయడం ద్వారా అంటు రోగాలు ప్రబలకుండా కాపాడవచ్చు. గ్రామాలలో ఉండేటటువంటి ఓవర్ హెడ్ ట్యాంక్ లను 15 రోజులకు ఒకసారి శుభ్రపరిచి నిరంతర క్లోరినేషన్ చేయడం ద్వారా మరియు నీటిని కాచి చల్లార్చి తాగడం ద్వారా డయేరియా, టైఫాయిడ్, జాండీస్ మొదలుగు జబ్బులు రాకుండా కాపాడుకోవచ్చు. ఈ విషయాలను ప్రజలలో విరివిగా సమావేశాలు ఏర్పాటు చేసి వారికి తెలియజేసి ఉత్తేజితులను చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజమును ఏర్పాటు చేయవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్ పిలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు...

# జాతీయ సహకార వర్క్‌షాప్ కు సంబందించిన అన్ని ఏర్పాట్లు పూర్తి

- ఈ నెల 8,9 వ తేదీలలో తిరుపతిలో తాజ్ హోటల్ వేదికగా కార్యక్రమం
- లైజన్ అధికారులు వారికి కేటాయించబడిన విధులు సమర్థవంతంగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

ప్రజాభూమిబ్యూరో – తిరుపతి



ఈ నెల 8,9 తేదీలలో తిరుపతిలోని తాజ్ హోటల్ వేదికగా జాతీయ సహకార మంత్రిత్వ శాఖ వర్క్ షాప్ నిర్వహణ జరగనున్నదని, ఏర్పాట్లన్నీ పకడ్బందీగా చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతిలోని తాజ్ హోటల్ వేదికగా ఈ నెల 8,9 తేదీలలో జాతీయ సహకార మంత్రిత్వ శాఖ వర్క్ షాప్ నిర్వహణ జరగనున్నదని ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి అయ్యాయని, సహకార రంగాన్ని బలోపేతం చేయడానికి సహకార మంత్రిత్వ శాఖ తీసుకున్న వివిధ కార్యక్రమాల అమలు పై సమీక్షించడానికి త్రైమాసిక సమావేశం జరుగుతుందని, ఈ సమీక్ష సమావేశానికి జాతీయ సహకార మంత్రిత్వ శాఖ సెక్రటరీ ఆశిష్ కుమార్ భుటాని ఐఎఎస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్ ఐఎఎస్, జాయింట్ సెక్రటరీ సిద్ధార్థ్ జైన్ ఐఎఎస్, ఆంధ్ర రాష్ట్ర ఐఎఎస్ లు స్పెషల్ చీఫ్ సెక్రటరీ అగ్రికల్చర్ అండ్ సెరికల్చర్ కోఆపరేషన్, మార్కెటింగ్ బి.రాజశేఖర్ ఐఎఎస్, సహకార కమిషనర్ ఏ.బాబు ఐఎఎస్ , సహకార శాఖ కార్యదర్శులు, సహకార సంఘాల రిజిస్ట్రార్ లతో సహా అన్ని రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాల నుండి సహకార శాఖ సీనియర్ అధికారులు, కీలకమైన జాతీయ స్థాయి సహకార సంస్థల ప్రతినిధులు మరియు సహకార శాఖ (గవర్నమెంట్ ఆఫ్ ఇండియా) అధికారులు హాజరవుతారని, రెండు రోజుల పాటు జరగనున్న జాతీయ సహకార వర్క్ షాప్ ను తిరుపతి జిల్లా యంత్రాంగం ఎలాంటి ఒడిదిడుకులు లేకుండా సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేందుకు కృషి చేయాలన్నారు.

# నారావారిపల్లెలో ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

## -ఎమ్మెల్యే తోపాటు సిఎంను కలిసిన మాజి ఎంపి, ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం

ప్రజాభూమిప్రతినిధి – సూళ్లూరుపేట



తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని నారావారిపల్లెలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజి ఎంపి, మాజి ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం ఇరువురు మర్యాదపూర్వకంగా కలిసారు. ఒక్కరోజు పర్యటన నిమిత్తం ముఖ్యమంత్రి తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లెకు విచ్చేసి తన సోదరుడు రామ్మూర్తి నాయుడు ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆమె తండ్రి మాజీ తిరుపతి ఎంపీ, మాజీ సూళ్లూరుపేట ఎమ్మెల్యే, మాజి టిటిడి బోర్డు సభ్యులు నెలవల సుబ్రహ్మణ్యంతో కలిసి మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రిని కలిసారు. ముఖ్యమంత్రి వెంట జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు స్మృతి వనం వద్దకు చేరుకున్న చంద్రబాబు నాయుడు కుటుంబం...

- రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వెంట చంద్రగిరి ఎమ్మెల్యే నాని...
- మంత్రి లోకేష్ బాబు వెంట యువ నాయకుడు వినీల్ బాబు...



ప్రజాభూమిప్రతినిధి, చంద్రగిరి: మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ నారా రామ్మూర్తి నాయుడు సంవత్సరికం సందర్భంగా నారావారిపల్లెకు చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు వారి కుటుంబ సభ్యులకు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మరియు వారి కుటుంబ సభ్యులు సాదరంగా స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వర్గీయ నారా రామ్మూర్తి నాయుడు స్మృతి వనం (ఎన్ ఆర్ ఎన్ పార్క్)వద్దకు వెళ్లి నివాళులర్పించారు. అనంతరం, ముఖ్యమంత్రి కార్యకర్తల వద్దకు చేరుకోగా, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్యమంత్రికి కార్యకర్తలను పరిచయం చేశారు. ఈ సందర్భంగా, ముఖ్యమంత్రి అక్కడున్న కార్యకర్తలను పేరుపేరునా పలకరిస్తూ, వారు సమర్పించిన సమస్యలతో కూడిన అర్జీలను స్వీకరిస్తూ ప్రజలకు అభివాదం చేస్తూముందుకు సాగారు.

# ఏకవీర సేవా ఫౌండేషన్ అన్నదానం

ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు



ప్రతీ ఏటా తిరుమల పాదయాత్రగా వచ్చే తమిళనాడు చెన్నై భక్తులైన శ్రీ మనుతిరయన్ భక్త మండలి యాత్రికులకు భక్తి పూర్వకంగా మధ్యాహ్న భోజన ప్రసాదం అన్నదానం కార్యక్రమం ఈ సంవత్సరం కూడా నిర్వహిం చారు. ప్రతాప్ స్వామి దివ్య ఆశీర్వాదాలతో ఏకవీర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరుచానూరులోని కేఎస్ఆర్ కళ్యాణ మండపం వద్ద సోమవారం జరిగిన ఈ సేవా కార్యక్రమం ఐదవ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. భక్తుల పట్ల ప్రేమాభిమానంతో సేవా భావంతో ఏకవీర సేవా ఫౌండేషన్ ఈ మహత్తర సేవా సంప్రదాయాన్ని కొనసాగిస్తూ వస్తోంది. ఈ పవిత్ర కార్యక్రమంలో బీజేపీ నాయకులు గుండల గోపీనాథ్ రెడ్డి, తిరుచానూరు సర్పంచ్ రామచంద్ర రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు ప్రవీణ్ రెడ్డి, గంగాధర్, జేజి రెడ్డి, బ్రంహరెడ్డి తదితరులు పాల్గొని విశేషంగా సేవలందించారు. భక్తి, సేవ, సమాజహితం అనే త్రివేణి సంగమంగా ఈ సేవా కార్యక్రమం నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. లోకకల్యాణం సమాజ హితం అనే ప్రధాన ధ్యేయంతో ఆధ్యాత్మికతను సేవాభావాన్ని ప్రజల్లో ప్రేరేపించడం ఏకవీర సేవా ఫౌండేషన్ యొక్క లక్ష్యమని వారు పేర్కొన్నారు...

# విద్యార్థి దశ నుంచే భగవద్గీతను అభ్యసించాలి...

- జీవనశైలికి దిశానిర్దేశం చేసే ఆధ్యాత్మిక గ్రంథం భగవద్గీత
- మల్లెంబాకం మునికృష్ణారెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :



భగవద్గీత మకరందాన్ని విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ అభ్యసించాలని శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డి సూచించారు. మంగళవారం ప్రజాభూమి ఆర్‌సీ ఇన్‌చార్జి, శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన పెరిమిడి రఘు కుమారుడు సాయి తేజకు ఆయన భగవద్గీత మకరందాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మునికృష్ణారెడ్డి మాట్లాడుతూ భగవద్గీత విద్యార్థుల జీవితానికి మార్గదర్శక గ్రంథం. చిన్న వయసులోనే దీన్ని చదవడం ప్రారంభిస్తే క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జీవన విలువలు నేర్చుకుంటారు. గీతా శ్లోకాలు ప్రతి సమస్యకు పరిష్కార దిశ చూపుతాయి అని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునే విధంగా బొమ్మలతో కూడిన తెలుగులో భగవద్గీత సంచికను హైందవ వారి సౌజన్యంతో త్వరలో విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సాయి తేజ మాట్లాడుతూ చిన్ననాటి నుంచే గ్రంథాలు చదవడం నాకు ఆసక్తి. భగవద్గీత చదవాలన్న కోరిక నెరవేరింది. ఈ గ్రంథం నా జీవితానికి మార్గదర్శకం అవుతుందని నమ్ముతున్నాను అని అన్నారు. కార్యక్రమంలో పెరిమిడి రఘు, పెరిమిడి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# వారెవ్వా! శ్యామన్నా!! అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా అదే ఫాలోయింగ్.!!

- కోట మండలంలో వైసీపీ నాయకులు పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డికి ఘనస్వాగతం
- వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యునిగా నియమితులైన పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి
- కోట మండలంలో వైసీపీ నాయకుడు పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డికి తగ్గని క్రేజ్
- 100 బైక్లు, 50 కార్లు, వందలాది అభిమానులు వెంట రాగా భారీ ర్యాలీతో స్వగ్రామం అల్లంపాడులోకి ఎంట్రీ
- వైసీపీ శ్రేణులకు అండగా ఉంటాం.. అవసరమైతే స్టేషన్ లను ముట్టడిస్తాం.. వైసీపీ శ్రేణుల్లో ధైర్యాన్ని నింపిన పేర్నాటి
- హారతులు పట్టి గజమాలలు వేసి బాణాసంచా కాల్చి తీన్మార్ డప్పులతో అపూర్వ స్వాగతం
- వైయస్ జగన్ 2019-2024 ప్రభుత్వ పాలన స్వర్ణయుగం : పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి
- కూటమి ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేసిన పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి
- జోహార్ వైయస్సార్ జై జగన్ శ్యామన్న నాయకత్వం వర్ధిల్లాలి! అంటూ హోరెత్తిన నినాదాలు

ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలానికి చెందిన సీనియర్ వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యునిగా నియమితులైన నేపథ్యంలో తొలి సారిగా తన స్వగ్రామమైన అల్లంపాడుకు రావడంతో ఘన స్వాగతం లభించింది. వైసీపీ నాయకులు దువ్వూరు సాయిరెడ్డి, పాదర్తి రాధాకృష్ణారెడ్డి, చిల్లకూరు సాయిప్రసాద్ రెడ్డిల ఆధ్వర్యంలో స్వాగత ఏర్పాట్లు చేశారు. కోట మండలం విద్యానగర్ నుండి కోట పట్టణం మీదుగా అల్లంపాడు వరకు 100 బైక్లు, 50 కార్లతో భారీ ర్యాలీతో నిర్వహించారు. మార్గ మధ్యలో గాంధీ, అంబేద్కర్, పొట్టి శ్రీ రాములు వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కోట పట్టణంలోకి శ్యాంప్రసాద్ రెడ్డి ఎంట్రీతో సందడి వాతావరణం కనిపించింది. మహిళలు హారతులు పట్టి టెంకాయలు కొట్టి స్వాగతం పలికారు. దారి పొడవునా బాణాసంచా కాల్చుతూ పూల వర్షం కురిపిస్తూ తీన్మార్ బ్యాండ్ శబ్దాలతో..గజమాలలు వేసి తమ అభిమానం చాటుకున్నారు. ఘనంగా సత్కరించిన వందలాది వైసీపీ శ్రేణులు, పేర్నాటి సైన్యం నడుమ ప్రజలకు అభివాదం చేస్తూ ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి, వైసీపీ అధినాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 2019 - 2024 సంవత్సరకాలం పేద బడుగు బలహీన వర్గాలకు స్వర్ణయుగంలా సాగిందని గుర్తు చేసారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నర కాలం నుండి వైయస్సార్ సీపీ నాయకులను నామరూపం లేకుండా చేయాలని దురుద్దేశ్యంతో పాలన





సాగిస్తోందని అన్నారు. చేయని తప్పులకు తప్పుడు కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారని అన్నారు. తామంతా సమిష్టిగా వైసీపీ శ్రేణులకు అండగా ఉంటామని ధైర్యాన్నిచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేద బడుగు బలహీన వర్గాల కోసం వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చారని వీటిని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రైవేటు పరం చేయడాన్ని తప్పుబడుతూ త్వరలో తమ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నిరసన కార్యక్రమం చేపట్టనున్నారని ఈ నిరసన కార్యక్రమాన్ని విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ నాయకులు చిత్తూరు జిల్లా మదనపల్లిలో ఏకంగా కల్తీ మద్యం తయారీ కేంద్రం ఏర్పాటు చేశారని ప్రతి గ్రామంలో బెల్టు షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అరాచకాలని పోరాటాలతో ఎదుర్కొంటామని ప్రతి వైసిపి నాయకుడికి కార్యకర్తకి అండగా ఉంటామని వైసీపీ శ్రేణులను కాపాడుకునేందుకు పోలీస్ స్టేషన్ ల ముట్టడికి సైతం వెనకాడబోమని అధైర్యపడొద్దని భరోసానిచ్చారు. పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతున్నంత సేపు..జోహార్ వైయస్సార్! జై జగన్..జై జై జగన్.! శ్యామన్న నాయకత్వం వర్ధిల్లాలి! అంటూ నినాదాలతో హోరెత్తించారు. వైసీపీ ప్రభుత్వంలో పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా ఆయన సతీమణి హేమా సుష్మిత రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ గా పని చేసారు. ఆ సమయంలో శ్యాంప్రసాద్ రెడ్డి కోట మండలానికి వచ్చిన సందర్భాల్లో ఆయన కాన్వాయ్ వెంట భారీ వాహన శ్రేణి ఉండేది. వైసీపీ ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత తరుణంలో తాజాగా మంగళవారం శ్యాంప్రసాద్ రెడ్డి 100 బైక్లు, 50 కార్లు, వందలాది అభిమానులు వెంట రాగా భారీ ర్యాలీతో కోట మండలంలోకి ప్రవేశించడంతో శ్యాంప్రసాద్ రెడ్డి క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు అని పలువురు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, దువ్వూరు వెంకటరమణారెడ్డి, దువ్వూరు సాయికృష్ణారెడ్డి, ఉప్పల ప్రసాద్ గౌడ్, పాదర్తి రాధాకృష్ణారెడ్డి, దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, సునీల్ రెడ్డి, పాముల సురేంద్ర, ఇన్నమాల వెంకటాద్రి, నర్రమాల రమణయ్య, షేక్ బాష, షేక్ మొయిన్ బాష, ముచ్చకాయల వెంకటకృష్ణయ్య, సూళ్లూరు పరంధామయ్య, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పెద్ద ఎత్తున మహిళలు, యువకులు పాల్గొన్నారు...

## పల్లినేని సుబ్రమణ్యం నాయుడు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన మంత్రి నారా లోకేష్..!

ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:



చంద్రగిరి మండలం,గడ్డం వారి పల్లి లో ఇటీవల పరమపదించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మడి చిత్తూరు జిల్లా కో–ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ పల్లినేని సుబ్రమణ్యం నాయుడు కి నివాళు



లు అర్పించడానికి నారా లోకేష్ నారావారి పల్లి నుండిరోడ్డు మార్గాన ఎమ్మెల్యే పులివర్తి నాని, పులివర్తి వినీల్తో కలిసి సుబ్రహ్మణ్యం నాయుడు స్వగ్రామమైన గడ్డం వారి పల్లికి చేరుకోగానే మంత్రి నారా లోకేష్కి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.నారా లోకేష్ గ్రామస్తులను ఆప్యాయంగా పలకరిస్తూప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.తదుపరి డీసీఎంఎస్ చైర్మన్ దివంగత పల్లినేనిసుబ్రహ్మణ్యం నాయుడు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి,వారి కుటుంబ సభ్యులనుపరామర్శించికుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా కల్పించారు.

## చెవిరెడ్డి బెయిల్ కోసం మల్లయ్యకు మొక్కలు

ప్రజా భూమిప్రతినిధి
రామచంద్రాపురం



మద్యం అక్రమ కేసులో అరెస్ట్ అయిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి త్వరగా బెయిల్ రావాలని కోరుతూ రామచంద్రపురం మండలం అనుపల్లి పంచాయితీ యూత్ ప్రెసిడెంట్ బోడి రెడ్డి హేమంత్ కుమార్ రెడ్డి, ఆధ్వర్యంలో శ్రీబుగ్గ మల్లేశ్వర స్వామి ఆలయంలో మల్లయ్య కు 516 కొబ్బరికాయలు కొట్టి, స్వామివారిని ఆరాధించారు. మంగళవారం పంచాయతీ యువకులు కలిసి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజల సేవ కోసం తిరిగి రావాలని, సత్యం విజయం సాధించాలి అంటూ గట్టిగా నినాదించారు. యూత్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ, చెవిరెడ్డి అన్యాయంగా ఇరికించబడ్డారు. ఆయన సేవలు తిరుపతి జిల్లా అభివృద్ధిలో మైలురాళ్లుగా నిలిచాయి. ప్రజల మద్దతు ఆయనతోనే ఉందని, ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించి, కడిగిన ముత్యంలా బయటకు రావాలని యువకులు అభిలాషించారు. కార్యక్రమంలో, మార్కొండ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, బాబు రెడ్డి, రమేష్ రెడ్డి, కుమార్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, భూపతి రెడ్డి, నరేష్ రెడ్డి, హేమశేఖర్ రెడ్డి, హేమంత్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, భరత్,వెంకటేష్, సతీష్, మహేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికులు పులి.శ్రీకాంత్ కుటుంబానికి డెహ్రాడూన్ ఆర్మీ యూనిట్లో ఘనంగా సన్మానం

ప్రజా భూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్




డెహ్రాడూన్లోని ఆర్మీ యూ నిట్ డైమండ్ సెలబ్రేషన్లో భాగంగా దేశ రక్షణ కొరకు తమ సేవలను అందించి రిటైర్డ్ అయిన మాజీ సైనికులను, వారి కుటుంబ సభ్యులను డెహ్రా డూన్ కు పిలిపించి వారు దేశానికి అందించిన సేవలు ఎప్పటికీ చరిత్ర పుటల్లో నిలిచిపోతాయని అభినందిస్తూ వారిని వారి కుటుంబాన్ని గౌరవ పుష్కారాలతో సన్మానించారు. అందులో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఉన్నా శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన పులి శ్రీకాంత్ కుటుంబాన్ని డెహ్రాడూన్ పిలిపించి ఆయన దేశానికి అందించిన సేవలను కొనియాడుతూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారి కుటుంబాలను డెహ్రాడూన్ దగ్గరగా ఉన్న హరిద్వార్, రిషికేష్ , పుణ్య క్షేత్రాలను దర్శించడానికి ఆర్మీ యూనిట్ ఏర్పాటు చేసి వారికి సకల గౌరవాన్ని కల్పించింది. ఈ సందర్భంగా మాజీ సైనికులు పులి. శ్రీకాంత్ మాట్లాడుతూ..ఈ విధంగా మాజీ సైనికులు పిలిపించి వారి సేవలను గుర్తిస్తూ ఇచ్చిన గౌరవాన్ని ఎప్పటికీ మరువలేమని చెప్పారు. ఈ విధంగా దేశ సేవకు తనను ప్రోత్సహించిన తల్లిదండ్రులను, గురువులను, గుర్తు చేసుకున్నారు. భారత దేశ సైనికుడుగా సేవ చేయడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని తెలియజేశారు. మాజీ సైనికులు దేశ అభివృద్ధిలో ఎప్పుడూ ముందంజలో ఉంటారని తెలియజేశారు. తమను ఈ విధంగా పిలిచి మాజీ సైనికులను వారి కుటుంబాలను గౌరవించిన యూనిట్ కమాండింగ్ ఆఫీసర్ అలావత్ కి లెఫ్టినెంట్ కల్నల్. అజయ్ కుమార్కి, సుబిదార్. మేజర్ అనిల్ కి, ఆర్.హెచ్.ఎం అప్పలరాజు, గ్లోరియస్ కుటుంబ సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా మాజీ సైనికులు తరపున ధన్యవాదాలు తెలియజేశారు...

## వడ్రంగుల సంఘం నూతన కార్యవర్గం

### - ప్రతి నెల 5వ తేదీన సంఘం సభ్యుల తో సమావేశం

ప్రజాభూమిప్రతినిధి –తిరుపతి ప్రెస్ క్లబ్

కులమతాలకు అతీతంగా చేతి వృత్తి దారులు తిరుపతి కార్పెంటర్స్ ( వడ్రంగి ) సంక్షేమ సంఘం లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ప్రధాన కార్యదర్శి వెలిగిరం కుప్పాచారి తెలిపారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా తిరుపతిలోని వడ్రంగి కార్మికులు సమస్యలు సాధనకై ఈ సంఘం కృషి చేస్తుందని, నూతన కమిటీ రాష్ట్ర కార్పెంటర్స్ ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు . గత కమిటీ రెండున్నర సంవత్సరములు కొనసాగుతుందని నూతన కమిటీ ఎన్నుకున్నామని తెలిపారు. కమిటీలో గౌరవ అధ్యక్షులుగా పి. బలరాం రెడ్డి , అధ్యక్షులు కె.వి రత్నం ఆచారి , ఉపాధ్యక్షులు బిఆర్ బాబు ఆచారి , ప్రధాన కార్యదర్శి వెలిగరం కుప్పాచారి, కోశాధికారి దేవరాజులు ఆచారి, గౌరవ సలహాదారులు ఎన్. మురళి ఆచారి , సభ్యులు గా పి. భాష , అంబికా పతి ఆచారి, తదితరులు ఉన్నారని తెలిపారు . ఈ సందర్భంగా ప్రతి నెల 5వ తేదీన వడ్రంగి సంక్షేమ సంఘం సమావేశం జరుగుతుందని అందులో చేరదలచిన వారు 5 వ తేదీన హాజరు కాగలరని తెలిపారు.




## సహజ పద్ధతిలో పెరటి తోటల పెంపకంలో సికె పల్లి గ్రామ సమాఖ్య ప్రథమం

### -స్వచ్ఛ ఆంధ్ర అవార్డు అందుకుంటున్న ఏపీఎం, సంఘమిత్ర, వివో లీడర్

ప్రజాభూమి ప్రతినిధి రామచంద్రపురం

తిరుపతి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రామచంద్రపురం మండలంలోని సి కె పల్లి గ్రామ సమాఖ్య నందు ప్రకృతి పద్ధతులలో పెరటి తోటల పెంపకంలో డ్వాక్రా మహిళలు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గ్రామ సమైక్యకు స్వచ్ఛ ఆంధ్ర అవార్డును ఏపీ రాష్ట్ర గ్రీన్ బ్యూటిఫికేషన్ చైర్మన్ ఎం సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్పర్సన్ జి నరసింహ యాదవ్, రాష్ట్ర నాయ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, డిఆర్డిఏ పిడి టీఎన్ శోభన్ బాబు డిపిఓ సుశీల దేవిలు సోమవారం వెలుగు ఏపీఎం. గురుమూర్తి,, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు గీత, సంఘమిత్ర మునీశ్వరి లకు అందజేశారు. ఆగస్టు 20వ తారీఖున రాష్ట్రస్థాయి అధికారులు కిచెన్ గార్డెన్ సహజ పద్ధతులలో ( పెరటి తోటల పెంపకం ) సికె పల్లి గ్రామ సమైక్యలోని డ్వాక్రా మహిళలు చేపట్టిన పెరటి తోటల పెంపకాన్ని పరిశీలించారు. రాష్ట్ర స్థాయి కమిటీ సభ్యులు పెరటి తోటల పంపకంలో సికె పల్లి గ్రామ సమాఖ్య డ్వాక్రా మహిళలు విషరహితమైన నాణ్యమైన కూరగాయలను, ఆకుకూరలను పండిస్తున్నారని ఆ మహిళలను అభినందించారు. రాష్ట్ర కమిటీ సిఫార్సు మేరకు జిల్లా అధికారులు పెరటి తోటల పెంపకంలో సి కె పల్లి వివో కి స్వచ్ఛంద్ర అవార్డు దక్కిందని వెలుగు ఏపీఎం గురుమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా సంఘమిత్ర మునీశ్వరి మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు, గ్రామ మహిళలు ప్రతి ఒక్కరూ ప్రకృతి పద్ధతులలో పెరటి తోటలు పెంచడం వల్ల మహిళలు ఆరోగ్యం కుటుంబాల ఆరోగ్యం బాగుంటుందని, ఆరోగ్యం బాగుంటే ఆర్థికంగా ఎదుగుదల ఏర్పడుతుందని, గ్రామ



సంఘాలలో, గ్రామ సమైక్య సమావేశాలలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పెరటి తోటల పెంపకం పై అవగాహన కల్పిస్తున్నారని తద్వారా మహిళలుముందుకొస్తున్నారని. నా వంతు బాధ్యతగా ప్రతి ఒక్క మహిళకు పెరటి తోటలు వేసుకోవాలని తెలియజేశానని తెలిపారు. సికె పల్లి గ్రామ సమాఖ్య కు స్వచ్ఛ ఆంధ్ర అవార్డు అవార్డు రావడం పట్ల మండల సమాఖ్య సభ్యులు, సంఘమిత్రలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, డ్వాక్రా మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

## సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి - రాజ్యాంగానికి అవమానకరం

ప్రజా భూమి ప్రతినిధి – తిరుపతి

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయి పై అవమానకరమైన పద్ధతిలో రాజ్యాంగ వ్యతిరేకి దేశద్రోహి, సుప్రీంకోర్టు న్యాయవాది తన చెప్పు తీసి ప్రధాన న్యాయమూర్తి పై విసరడం రాజ్యాంగాన్ని అవమాన పరచడమే ఇందుకు నిరసనగా మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ కాలనీ వద్ద ఉన్న మహాత్మా రావు పూలే విగ్రహం నుండి జిల్లా కోర్టు వరకు ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ చేసి నిరసన చేశారు. ఈ నిరసనలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణ భారత అధ్యక్షులు పి.అంజయ్య, అంబేద్కర్ భవన్ చైర్మన్ పి.పరమశివం, టీటీడీ ఎస్సీ.ఎస్టీ ఉద్యోగ సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎం.ప్రసాదరావు, బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.విజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు చరిత్రలో మొదటిసారి ఇలాంటి సంఘటన జరగడం యావత్తు జాతి సిగ్గుతో తలదించుకునే విధంగా ఉన్నది నిజమైన అంబేద్కర్ వాది బుద్ధిజాన్ని ఆచరిస్తున్న మానవతావాది న్యాయాన్ని నాలుగు పాదాలు మీద నడిపించడానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తూచా తప్పకుండా అమలు చేయడానికి నిబద్ధతో కృషి చేస్తున్న భారత న్యాయమూర్తి బి.ఆర్ గవాయి పై సనాతనవాది దేశ ద్రోహి భారత రాజ్యాంగ వ్యతిరేకి న్యాయవాదిగా ఉన్న రాకేష్ ను అరెస్టు చేసి ఊపిరి ఉన్నంత వరకు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన సంఘటన పై భారత రాష్ట్రపతి ముర్ము స్పందించి సనాతన వాదులను దేశద్రోహులను కఠినంగా శిక్షించడానికి రాజ్యాంగాన్ని అమలు చేయవలసిన అవసరం ఉన్నదని సూచించారు. నిరంతరం విదేశాల్లో పర్యటిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ దేశాలకు చెందిన ప్రముఖులు ఈ సంఘటనపై స్పందించి భారత ప్రధాన న్యాయమూర్తికి రక్షణ లేని దుస్థితిలో మీ దేశం ఉన్నది అని ప్రశ్నిస్తే సమాధానం చెప్పుకోవడానికి ప్రధాని మంత్రి వద్ద సమాధానం లేదనేది ఇక్కడ మనకు స్పష్టంగా అర్థం అవుతున్నది. ఇలాంటి పరిస్థితుల్లో తక్షణం కేంద్ర క్యాబినెట్ సమావేశం తీర్మానం చేసి భవిష్యత్తులో అత్యున్నత మైనటువంటి న్యాయ వ్యవస్థ పై భారతీయులకు నమ్మకం కలిగే విధంగా తీర్మానం చేసే సనాతన వాదులను కట్టడి చేయడానికి స్పష్టమైన హామీ దేశ ప్రజలకు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రచయిత గొడుగు చింత గోవిందయ్య, ఏ.సుబ్రహ్మణ్యం, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సాయి లక్ష్మి, సిపిఐ నాయకులు పద్మనాభరెడ్డి, విజయలక్ష్మి, దళిత ప్రజా సంఘాల నాయకులు ధన శేఖర్, కేశవులు ,డాక్టర్ మునిరత్నం, శ్రీనివాసులు, జయచంద్ర, తదితరులు పాల్గొని నిరసన చేశారు...





ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 11
బుధవారం 08, అక్టోబర్ 2025

# రంగంపేట సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ముఖ్యమంత్రి

- అక్కడ నుండి రోడ్డు మార్గంలో నారావారిపల్లెకు కుటుంబంతో చేరుకున్న సిఎం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం
- అనంతరం ఒక్కరోజు జిల్లాపర్యటన అనంతరం మంగళవారం మధ్యాహ్నం తిరుగు పయనం
- ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు పలికిన జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రజాభూమిబ్యూరో – తిరుపతి(చంద్రగిరి)

తిరుపతి జిల్లా ఒక్కరోజు పర్యటన నిమిత్తం మంగళవారం ఉదయం రంగంపేట సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం లభించింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, మున్సిపల్ కమిషనర్ శ్రీమతి మౌర్య, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, అనంతపురం రేంజ్ డిఐజి షిమోషీ వాజ్పేయి, ఎస్పి సుబ్బరాయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, తిరుపతి, చంద్రగిరి, నగరి, శ్రీకాళహస్తి, గంగాధర నెల్లూరు సూళ్లూరుపేట శాసనసభ్యులు పులివర్తి నాని ఆరణి శ్రీనివాసులు, గాలి భాను ప్రకాష్, బొజ్జల సుధీర్ రెడ్డి, డాక్టర్ థామస్, నెలవల విజయశ్రీ, తుడా చైర్మన్ సి. దివాకర్ రెడ్డి,చూడ చైర్మన్ శ్రీమతి హేమలత, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణ మ్మ,యాదవ కార్పొరేషన్ చైర్మన్ నర్సింహా యాదవ్, వన్యకుల క్షత్రియ కార్పోరేషన్ చైర్మన్ సి ఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్యేలు ఎస్సివి నాయుడు, పరసారత్నం, మోహన్,మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, నాయి బ్రాహ్మణ చైర్మన్ రుద్రకోటి స







దాశివం, డిసిసిబి చైర్మన్ అమావాస రాజశేఖరరెడ్డి, ,తిరుపతి నగరపాలక కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, తిరుపతి రెవెన్యూ అధికారి రామ్మోహన్ ప్రజా ప్రతినిధులు తదితర అధికారులు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. ముఖ్యమంత్రి హెలి ప్యాడ్ వెలుపల కార్యకర్తలు, ప్రజలు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి రోడ్డు మార్గాన నారావారిపల్లెకు బయలుదేరి వెళ్లారు.

**ఒక్కరోజు పర్యటన అనంతరం తిరుగు పయనమైన రాష్ట్ర ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు**

తిరుపతి జిల్లా ఒక్కరోజు పర్యటన అనంతరం తిరుగు పయనం అయిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధిలు సాదర వీడ్కోలు పలికారు. తిరుపతి జిల్లా ఒక్కరోజు పర్యటన ముంగించుకుని తిరుగు పయనమైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు రంగంపేట సమీపం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద సాదర వీడ్కోలు లభించింది. ముఖ్య మంత్రి వర్యులకు హెలి ప్యాడ్ వెలుపల కార్యకర్తలు, ప్రజలు వీడ్కోలు పలికారు. అనంతరం మధ్యాహ్నం 2.25 గంటలకు నారా చంద్రబాబు నాయుడుతో పాటు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఉండవల్లి కి బయలుదేరి వెళ్లారు.

# భక్తుల షెడ్లు.. వాహనాల పార్కింగ్ స్థలాలుగా మారాయి

- ఆలయ నిధులు దుర్వినియోగం, అధికారులు నిర్లక్ష్యం
- ఎండలో భక్తులు, నీడలో వాహనాలు
- మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అధికారులు ఇప్పటికీ తమ తీరును మార్చలేదని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు విమర్శించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో భక్తుల కోసం ఏర్పాటు చేసిన షెడ్లను వారు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆలయ ఒకటో, రెండో, మూడో గేట్ల ద్వారా ప్రవేశించిన భక్తులు నాలుగో గేట్ ద్వారా బయటకు వచ్చినప్పుడు చెప్పులు లేకుండా ఎండలో తారు రోడ్డుపై నడవలేక ఇబ్బందులు పడుతున్నారని వాట్సాప్ పత్రికల్లో వచ్చిన వార్తలకు స్పందించిన నేతలు స్పందించడం మంచిదే కానీ కాంట్రాక్టర్లకు మేలు చేసే విధంగా పనులు జరగడం సరికాదు అన్నారు మొదట కార్పెట్, తర్వాత కూల్ పెయింట్, ఆపై కొబ్బరి మట్టల పందిళ్లు, చివరికి రేకుల షెడ్లు ఇలా ఒక్క పనిని నాలుగు సార్లు మార్చుతూ ఆలయ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తుల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన షెడ్లను ఇప్పుడు వాహనాల పార్కింగ్ స్థలాలుగా మార్చేశారని తెలిపారు. లక్షల రూపాయలు వసూలు చేస్తున్న కాంట్రాక్టర్లు సరైన సూచనలు చేయకపోవడంతో పాటు, అధికారులు కూడా స్పష్టమైన బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వల్ల భక్తులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. భక్తుల కోసం వేసిన నీడలో వాహనాలు, భక్తులు మాత్రం ఎండలో అనే పరిస్థితి నెలకొందని అధికారులు ఏసీ గదుల నుండి బయటకు వచ్చి పరిస్థితిని గమనించి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# రామ్మూర్తి నాయుడు సాంవత్సరిక కార్యక్రమంలో నారా కుటుంబం





ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

తమ్ముడు, దివంగత ఎమ్మెల్యే నారా రామమూర్తి నాయుడు సంవత్సరిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ ఉండవల్లి హేలీ ప్యాడు నుంచి హెలికాప్టర్లో చంద్రగిరి మండలం, ఎ.రంగంపేట సమీపంలో ఏర్పాటుచేసిన హెలి ప్యాడ్ చేరుకున్నారు.రంగంపేట సమీపంలోని హేలీ ప్యాడులో దిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్,మున్సిపల్ కమిషనర్ మౌర్య, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, అనంతపురం రేంజ్ డిఐజి షిమోషీ వాజ్పేయి,తిరుపతి జిల్లా ఎస్పి యల్. సుబ్బరాయుడు,ముఖ్యమంత్రి కార్యక్రమాల కో-ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్,తిరుపతి, చంద్రగిరి, నగరి,శ్రీకాళహస్తి, గంగాధర నెల్లూరు,చిత్తూరు, పూతలపట్టు,సూళ్లూరు పేట, వెంకటగిరి శాసనసభ్యులు పులివర్తి నాని, ఆరణి శ్రీనివాసులు, గాలి భాను ప్రకాష్,బొజ్జల సుధీర్ రెడ్డి,డాక్టర్ థామస్,గురుజాల జగన్మోహన్,మురళి మోహన్, నెలవల విజయశ్రీ,కురుగుండ్ల రామకృష్ణ ,తుడా చైర్మన్ సి.దివాకర్ రెడ్డి, చుడా చైర్మన్ హేమలత, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నర్సింహా యాదవ్, వన్యకుల క్షత్రియ కార్పోరేషన్ చైర్మన్ సి ఆర్ రాజన్,మాజీ ఎమ్మెల్యేలు ఎస్సివి నాయుడు, పరసారత్నం,మోహన్,మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, నాయి బ్రాహ్మణ చైర్మన్ రుద్రకోటి సదాశివం,డిసిసిబి చైర్మన్ అమావాస రాజశేఖరరెడ్డి,తిరుపతి నగరపాలక కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ,తిరుపతి రెవెన్యూ అధికారి రామ్మోహన్, పలువురు ప్రజా ప్రతినిధులు,అధికారులు ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. రంగంపేట హెలిపాడ్ నుంచి రోడ్డు మార్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నారావారిపల్లి లోని తన స్వగృహనికి చేరుకున్నారు.ఇంటిలో తన తమ్ముడు దివంగత నారా రామ్మూర్తి నాయుడు సంవత్సరిక కార్యక్రమంలో భాగంగా బట్టలు పెట్టి పూజలు నిర్వహించారు.అనంతరం స్వగృహం నుంచి కుటుంబ సభ్యులతో కలిసి తన తమ్ముడు దివంగత రామ్మూర్తి నాయుడు జ్ఞాపకార్థం నిర్మించిన స్మృతి వనానికి నడుచుకుంటూ వెళ్లారు. సాంప్రదాయబద్ధంగా రామ్మూర్తి నాయుడు ఘాట్ కి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. పూజలు చేసి, స్మృతి వనాన్ని ప్రారంభించారు. చంద్రబాబు నాయుడుతో సహా కుటుంబ సభ్యులందరూ స్మృతి వనం లో ప్రదక్షణ నిర్వహించారు. స్మృతి వనం నుంచి వెలుపలికి వచ్చి,ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరిస్తూ,అభివాదం చేస్తూ, సంతాప సభ స్థలికి చేరుకున్నారు.సంతాప సభ స్థలి వద్ద ఏర్పాటు చేసి ఉండిన దివంగత రామమూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి,పుష్పాంజలి ఘటించారు.సంతాప సభ నుంచి తిరిగి వినతి పత్రాలు స్వీకరిస్తూ,అభిమానులను పలకరిస్తూ ఇంటిలోకి చేరుకున్నారు.మరో వైపు ఐటి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా అందరితో కరచాలనం చేస్తూ, అభివాదం చేస్తూ, వినతి పత్రాలు స్వీకరిస్తూ గృహానికి చేరుకున్నారు.రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి నారావారిపల్లి కి చరుకున్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు,బంధు గణానికి భోజనాలు ఏర్పాటు చేశారు.పోలీసులు పెద్ద ఎత్తున మొహరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి చర్యలు చేపట్టారు.తిరుపతి ఎస్పి యల్ సుబ్బరాయుడు ఎప్పటికప్పుడు పోలీసు అధికారులకు,సిబ్బందికి తగు సూచనలు ఇస్తూ అంతటా కలియతిరిగారు.

**ఘనంగా చంద్రబాబుకు వీడ్కోలు:**

నారావారిపల్లెలోని తన స్వగృహం నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తిరుగు ప్రయాణంలో ఎ.రంగంపేట సమీపంలోని హేలీ ప్యాడుకు రోడ్డు మార్గంలో చేరుకున్నారు.హేలీ ప్యాడు వద్ద చంద్రగిరి, తిరుపతి,చిత్తూరు,పూతలపట్టు, శ్రీ కాళహస్తి, నగరి,జిడి నెల్లరీరు ఎమ్మెల్యేలు పులివర్తి నాని, జంగాలపల్లి శ్రీనివాసులు ,గురుజాల జగన్మో హన్, మురళీమోహన్, బొజ్జల సుధీర్ రెడ్డి, గాలి భాను ప్రకాష్, డాక్టర్ థామస్,బొజ్జల సుధీర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్,పలువురు జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు ఘనంగా వీడ్కోలు పలికారు.

# సూపర్ జీఎస్టీసూపర్ సేవింగ్స్‌పై విద్యార్థులకు వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు..!

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మరియు జిల్లా విద్యాశాఖ అధికారి సూచనల ప్రకారం, మంగళవారం కేంద్ర ప్రభుత్వం " సూపర్ జివిస్టి-సూపర్ సేవింగ్ పేరుతో చంద్రగిరి లోని ప్రభుత్వ బాలుర ఉన్నతపా ఠశాల మరియు శ్రీ పద్మావతి బాలి కల ఉన్నత పాఠశాల నందుపిల్ల లకు వ్యాసరచన మరియు వకృత్వ పోటీలు నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి చంద్రగిరి మండల విద్యాశాఖ అధికారిని ఎస్. లలిత కుమారి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యతరగతి ప్రజల కోసం భారీగా జివిస్టి రేట్లు అన్ని వస్తువుల మీద తగ్గించడం జరిగిందని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ మరియు చిత్రలేఖన పోటీలను నిర్వహించి మొదటి మరియు ద్వితీయ స్థానాల్లో నిలిచినటువంటి సాయి విశాల్ , శశాంక్, హిమ వర్షిని, శశి లకుబహుమతులు ప్రధానం చేయడం జరిగింది.


# మంత్రి లోకేష్ బాబుకు స్వాగత శుభాకాంక్షలు



ప్రజాభూమిప్రతినిధి – తిరుపతి

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబును తిరుపతి టిడిపి నాయకులు కొండా రామారావు సోమవారం కొండా రామారావు రాత్రి రేణిగుంట విమానాశ్రయం వద్ద కలిసి స్వాగత శుభాకాంక్షలు తెలిపారు. నారావారిపల్లిలో నారా రామ్మూర్తి నాయుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా నారావారిపల్లికి విచ్చేస్తునటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబును రేణిగుంట విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిసి స్వాగత శుభాకాంక్షలు తెలిపామని తిరుపతి తెలుగుదేశం పార్టీ వార్డ్ నాయకులు కొండా రామారావు తెలిపారు.

# 20న శ్రీవారి ఆలయంలో దీపావళి ఆస్థానం



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా అక్టోబరు 20 తేదీన దీపావళి ఆస్థానాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళి నాడు ఉదయం 7 నుండి ఉదయం 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది. ఆస్థానంలో భాగంగా శ్రీమలయప్పస్వామి దేవేరులతో కలిసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారిని కూడా స్వామివారి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తరువాత స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది. కాగా సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

**ఆర్జిత సేవలు రద్దు :** దీపావళి ఆస్థానం కారణంగా అక్టోబరు 20న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు.

# శిథిల అవస్థలో ఓజిలి తాసిల్దార్ కార్యాలయం

ప్రాణాలు అరిచేతులు పెట్టుకుని విధులు నిర్వహిస్తున్న కార్యాలయం సిబ్బంది

ప్రభుత్వాలు మారిన ఈ కార్యాలయం పరిస్థితి ఏమాత్రం మారలేదు అంటున్న సిబ్బంది



ప్రజా భూమి ప్రతినిధి ఓజిలి

తిరుపతి జిల్లా ఓజిలి మండల తాసిల్దార్ కార్యాలయం రోజు రోజుకి శిథిల అవస్థకు స్థితికి చేరుకుంటుందని ఆ కార్యాలయ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు ఇంటి నుండి క్షేమంగా వచ్చి కార్యాలయం నుండి క్షేమంగా పోతామనే నమ్మకం లేదని ఎక్కడ చూసినా భవనంలో స్లాబ్ పెచ్చులు పెచ్చులుగా ఊడి తల మీద పడతాయో అని భయాందోళనకు గురవుతున్నారని కార్యాలయ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా ప్రభుత్వం స్పందించి మెరుగుగా ఉండే భవనంలోకి చేరుస్తారని కోరుతున్నారు

# 14 బస్తాలు అక్రమ రేషన్ బియ్యం స్వాధీనం

నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి: నాగలాపురం





నాగలాపురం మేజర్ పంచాయతీ పరిధిలోని వినోబా నగర్ దళిత వాడ వద్ద ఓ ఇంటిలో నిల్వ ఉంచిన సుమారు 700 కిలోలు బరువు ఉన్న 14 బస్తాల అక్రమ రేషన్ బియ్యాన్ని నాగలాపురం మండల రెవెన్యూ అధికారులు మంగళవారం ఉదయం స్వాధీనం తెలుసుకున్నారు. నింద్ర మండలం కొప్పేడుకు చెందిన మహిళలు వినోబా నగర్ పరిసర గ్రామాలలో రేషన్ లబ్ధిదారుల నుండి తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేస్తున్నారు. ఈ అక్రమంగా నెలలో చేస్తున్న బియ్యాన్ని ఒక్కసారిగా భారీ మొత్తంలో ఇతర ప్రాంతాలకు అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. రేషన్ డీలర్లు లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేయడంతో వారి పని అయిపోతుంది. బియ్యం అక్రమంగా కొనుగోలు చేసే వ్యక్తులు ఇంటింటికి వెళ్లి బియ్యం సేకరిస్తున్నట్లు సమాచారం. ఈ తంతు మండలం పూర్తిగా జరుగుతోందని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ ఆక్రమ బియ్యం దందాను నివారించాల్సిన అవసరం రెవెన్యూ అధికారులు, పోలీసులపై ఉందని చర్చించుకుంటున్నారు.

**అక్రమ బియ్యం నిల్వను కనుగొన్న సిపిఎం నాయకుడు**

నాగలాపురం మండల సిపిఎం కార్యదర్శి మురుగేషన్ వినోబా నగర్ గ్రామంలో ఉపాధి హామీ శ్రామికుల ఫోటోలు తీయడానికి వస్తూ ఓ గదిలో దాచి ఉంచిన బియ్యాన్ని చూసి మీడియాకు అధికారులకు సమాచారం ఇచ్చాడు. దీంతో అధికారులు స్పందించి అక్రమ నిల్వ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆక్రమ బియ్యము వ్యాపారాన్ని అరికట్టాలని మురుగేష్ అధికారులను కోరుతున్నాడు.

ప్రజాభూమి

తూర్పుగోదావరి 12

బుధవారం , 8 అక్టోబర్, 2025

## భారత ప్రధాన న్యాయమూర్తి పై దాడి హేయం

ఆలమూరు ప్రజాభూమి



సుప్రీంకోర్టు భారత ప్రధాన న్యాయమూర్తి డిఆర్.గవాయ్ పై జరిగిన దాడి హేయమయిందని ఆలమూరు పలు వామపక్ష ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం వారి ఆధ్వర్యంలో ఆలమూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద భారత ప్రధాన న్యాయమూర్తి డిఆర్.గవాయ్ పై జరిగిన దాడికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వేమగిరి నరసింహమూర్తి మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానంలో ఉండే ప్రధాన న్యాయమూర్తి పైనే దాడి జరిగితే సాధారణ ప్రజలకు ఏమి రక్షణ ఉంటుందని,ఈ దాడితో యావత్తు భారతం ఆందోళనకు గురైందన్నారు.ఇది భారత రాజ్యాంగం పై దాడిగా అభివర్ణించారు. ఇటువంటి చర్యలు జరగకుండా చూసుకోవాలని దాడికి పాల్పడిన వ్యక్తి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత ఆలోచన విధానాలతో స్వతంత్ర ప్రతిపత్తి కలిగినటువంటి న్యాయవ్యవస్థ పైన న్యాయమూర్తుల పైన దాడులు చేయడం సిగ్గుచేటు అన్నారు. అనంతరం తాసిల్దార్ కేజే ప్రకాష్ బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. అలాగే దీనిలో భాగంగా స్థానిక బారసోసియేషన్ సభ్యులు కోర్టు విధులను బహిష్కరించి తమ నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండే రామకృష్ణ, దడాల చంద్రరావు,దూలి జయరాజు, సాలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన యువనేత నాగేంద్ర 54 బస్తాలు రైస్ వితరణ.

**అయ్యప్ప దీక్ష భూనిన స్వాములకు విరాళం.**

**భిక్ష కోసం డిఎన్ఎఫ్ ద్వారా 75 వేల విలువ చేసే రైస్ అందజేత.**



ప్రజాభూమి,కాజులూరు.

జనసేసేన యువనేత , బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్య నారాయణ తనయుడు దేగల నాగేంద్ర (ఎన్నారై )తాను స్థాపించిన దేగల నాగేంద్ర ఫౌండేషన్ (డిఎన్ఎఫ్) ద్వారా అయ్యప్ప దీక్ష భూనిన స్వాములకు భిక్ష కోసం 54 బస్తాలు రైస్ ని విరాళంగా అందజేశారు.ఈమేరకు మంగళవారం మండల కేంద్రమైన కాజులూరులో 40 రోజులపాటు అయ్యప్ప మాల ధరించిన స్వాములకు నిత్యం బిక్ష చేసేందుకు నాగేంద్ర తనవంతుగా 75 వేల రూపాయలు విలువ చేసే 25 కేజీలు గల 54 పేకట్లు డిఎన్ఎఫ్ ద్వారా అందజేసి తన దాతృత్వాన్ని చాటుకుంటున్నారు.భక్తి, విశ్వాసం, ప్రేమతో నిండిన మనిషిగా అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్న స్వాములకి నాగేంద్ర అందజేశారు.నాగేంద్ర చేసిన ఈ వితరణ చిన్న విరాళం కాదని ,ఇది స్వామి ఆశీర్వాదానికి, భక్తి శక్తికి, ఆధ్యాత్మిక ప్రేమకు ప్రతీకగా స్వాముల సేవకు ఆయన ఈవిధంగా చేసిన వితరణ పలువురుకి మార్గదర్శకం కాగలదని, నాగేంద్రకి ఆస్వామి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలిని ఇలాంటి కార్యక్రమాలలకు నాగేంద్ర భవిష్యత్తులో ఇంకెన్నో సహాయసహకారాలు చేయాలని ఆశక్తి నాగేంద్రకు భగవంతుడు చేకూర్చాలని మనస్పూర్తితో కోరుకుంటున్నట్లు ఇప్పటికే ఆయన ద్వారా సహాయం పొందిన వారితోపాటు ఆయన అభిమానులు, నియోజకవర్గంలో ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రులు, ఇన్సూరెన్స్ సంస్థల్లో అక్టోబర్ 9న ఎస్ జి ఎస్ ఎస్ అవగాహన కార్యక్రమాలు

**జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పుగోదావరి జిల్లాలో అక్టోబర్ 9, 2025 న సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ( ఎస్ జి ఎస్ ఎస్ ) పై అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామ/వార్డు ఆరోగ్య కేంద్రాలు ( విహెచ్సిఎస్ ), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పి హెచ్ సి ఎస్), ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులు, అలాగే ఇన్సూరెన్స్ కంపెనీలు, ఏజెంట్లు స్థాయిలో నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలో ఈ కార్యక్రమాల అమలు, పర్యవేక్షణ కోసం వైద్య మరియు ఆరోగ్య శాఖలో జిల్లా స్థాయి నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు.విభిన్న కేంద్రాలను జి ఎస్ డబ్ల్యూ ఎస్ కోడ్ ఆధారంగా మ్యాపింగ్ చేసి, ఆ వివరాలను సంబంధిత శాఖలకు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఆయా ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకునే దిశగా సిపిఓ ఎల్ అప్పల కొండ వ్యవహరించడం జరుగుతుందని తెలియ చేశారు. అక్టోబర్ 18 వరకు నిర్వహిస్తున్న షెడ్యూల్ క్యాపెనింగ్ వివరాలు ఆయా శాఖలకు ఇప్పటికే తెలియ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమాలలో మెడిసిన్లపై జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు, ఇన్సూరెన్స్ రంగ సంస్కరణల లాభాలు,

జి ఎస్ టీ 2.0 ఆరోగ్య రంగానికి అందించే ఉపశమనం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ఇన్సూరెన్స్ కంపెనీలు, ఏజెంట్లతో కూడిన ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించి జీఎస్టీ సవరణల ప్రయోజనాలు వివరించాలని ఆదేశించారు. జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలలో జి ఎస్ టీ ఛాంపియన్లు ఈ కార్యక్రమాల షెడ్యూలింగ్, డాక్యుమెంటేషన్, వీడియోలు, ఫోటోలు అప్లోడ్ చేయడం వంటి పనులను ఎస్ జి ఎస్ ఎస్ మొబైల్ యాప్ ద్వారా పూర్తిచేయాలని సూచించారు.ప్రతి కార్యక్రమం అనంతరం మినిట్స్ అఫ్ మీటింగ్ వీడియో బైట్స్ లేదా ప్రత్యక్ష సాక్ష్యాలు యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆయన తెలిపారు. జాయింట్ కలెక్టర్ తెలిపారు. "అన్ని పీహెచ్ సి లకు ఆసుపత్రులు, ఇన్సూరెన్స్ సంస్థలు తమ వద్ద కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించి, ప్రజలకు జీఎస్టీ 2.0 సంస్కరణల గురించి అవగాహన కల్పించాలి. అధికారులు, జి ఎస్ టీ ఛాంపియన్లు సమన్వయంతో ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.

## పార్టీ కార్యకర్తల కుటుంబాలకు టిడిపి భరోసా

**మృతి చెందిన టిడిపి కుటుంబ సభ్యునికి రూ. 5 లక్షల బీమా అందజేత.**

**మంత్రి సుభాష్ చేతుల మీదుగా చెక్కు అందజేత**



ప్రజాభూమి,రామచంద్రపురం

రామచంద్రపురంకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఇటీవల అకాల మరణం చెందిన పవన్ సాయి కుమార్ సిద్ధనాటి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం నుంచి మంజూరైన రూ. 5 లక్షల చెక్కును రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. కార్యకర్తల సంక్షేమం కోసం దేశంలో ఏ పార్టీ అందించని విధంగా రూ. 5 లక్షల భీమాను తెలుగుదేశం పార్టీ అందిస్తుందని మంత్రి సుభాష్ అన్నారు. రాష్ట్రంలో కోటి మందికి పైగా తెలుగుదేశం పార్టీ కు రికార్డు స్థాయిలో సభ్యత్వాలు నమోదయ్యాయి అన్నారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను ఏనాడు విస్మరించబోమని, మృతి చెందిన వారి కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యకర్తల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధతో ఇన్సూరెన్స్ బీమాను అమలు చేస్తున్న మంత్రి నారా లోకేష్ కృషి, కార్యకర్తల పట్ల ఉన్న అంకితభావం అభినందనీయం అన్నారు. చెక్కు అందించిన అనంతరం ఆ కుటుంబానికి ఓదార్పు చెప్పి, పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మంత్రి సుభాష్ వెంట ఆయన తండ్రి సత్యం, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు

## కూటమి ప్రభుత్వ హయాంలోనే బీసీలకు పెద్ద పీట - మంత్రి సుభాష్.

**మంత్రి సుభాష్ సమక్షంలో పలువురు టిడిపిలో చేరిక.**

**పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మంత్రి సుభాష్**

ప్రజాభూమి,రామచంద్రపురం.



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గంలోని ఆదివారపు పేటకు చెందిన వైసీపీ ఎంపీటీసీ, గ్రామ కన్వీనర్, ఇతర వైస్సార్సీపీ నాయకులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ సమక్షంలో టిడిపి పార్టీలోకి చేరారు. వీరందరినీ మంత్రి సుభాష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంలు పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు.



టిడిపిలో చేరిన వారిలో ఆదివారపుపేట వైసిపి ఎంపీటీసీ బల్ల సుధాకర్ రావు, గ్రామ కన్వీనర్ అల్లక భాస్కరరావు, పంచాయతీ వార్డు మెంబర్ యర్రా సత్తిబాబు, పిచ్చుక వీరభద్రరావు, మచ్చ వెంకటేశులు, ఉప్పు గంగాధరం, నక్కిన చంద్రరావు, ఏడెళ్ల శ్రీను, వరప్రసాద్ తో పాటు 20 మందికి పైగా తెలుగుదేశం పార్టీలో చేరారు. కూటమి ప్రభుత్వంపై, మంత్రి సుభాష్ నియోజవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలకు ఆకర్షితులమై వైసిపి పార్టీని వీడి తెలుగుదేశంలో చేరామన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సంక్షేమం సమపాళ్ళలో జరుగుతుందని విశ్వసించి, సీఎం చంద్రబాబుపై అపారమైన నమ్మకంతో పార్టీలోకి రావడం సంతోషకరమన్నారు. ఆదివారపుపేటలో ఉన్న చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకొస్తానని అన్నారు. కూటమి ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నా మన్నారు. గత వైసిపి ప్రభుత్వం బీసీల నడ్డి విరిచిందని వారికోసం ఉద్దేశించిన ఆదరణ పథకాన్ని ఎత్తివేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.1000 కోట్లతో ఆదరణ పథకాన్ని తిరిగి పునః ప్రారంభించా మన్నారు. బీసీలకు సంబంధించిన అన్ని పథకాలు ఎత్తివేసి వైసిపి అత్యంత హేయంగా పాలించిందన్నారు. కూటమి ప్రభుత్వం బీసీలకు అండగా ఉండి, వారి అభివృద్ధికి పెద్దపీట వేసి వేశామన్నారు. హామీల్లో భాగంగా మగ్గం ఉన్న ప్రతి చేనేత కార్మికుడికి రూ. 25 వేలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు చందకన్న బాబులు, కొండా పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించిన కలెక్టర్ కీర్తి చేకూరి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మంగళవారం మధ్యాహ్నం సమయంలో జి అండ్ టి రోడ్డులోని ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిని సందర్శించారు.ఈ సందర్భంగా ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవల నాణ్యతపై కలెక్టర్ ఆరా తీశారు. పలు వార్డులు, పరికరాలు, రికార్డులు పరిశీలించారు. మందుల నిల్వలు, పరీక్షల నిర్వహణ, అవుట్ పేషెంట్ రిజిస్ట్రేషన్ విధానాలపై వివరాలు తెలుసుకున్నారు.రోగులకు అందిస్తున్న సేవలపై సవివరంగా చర్చించి, ఎటువంటి రాజీ లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలంటూ కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. రోగులు వైద్య పరీక్షల కోసం బయటకు వెళ్లే పరిస్థితి లేకుండా అన్ని సౌకర్యాలు ఆస్పత్రిలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న వైద్యాధికారుల పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని తెలిపారు. ఆస్పత్రి ప్రాంగణంలో పరిశుభ్రతను మెరుగుపరచాలని, రోజువారీ పరిశీలనతో పారిశుధ్యంపై నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి కావలసిన సౌకర్యాలు, మౌలిక వసతులు కల్పన పై తగిన ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని ఆదేశించారు. అనంతరం జి జి ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ తనిఖీలో జిజీహెచ్ ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ బి. సౌభాగ్యలక్ష్మి, జిజీహెచ్ స్పెషల్ ఆఫీసర్ ఎస్. భాస్కర్ రెడ్డి, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయవాదులు విధుల బహిష్కరణ, నిరసన.

ప్రజాభూమి,రామచంద్రపురం.



భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ రామకృష్ణ గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉండవల్లి గోపాలరావు అధ్యక్షతన మంగళవారం న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈమేరకు మంగళవారం గోపాలరావు మాట్లాడుతూ భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయవ్యవస్థ అతి పవిత్రమైన సర్వోన్నత ఉన్నత స్థాయిన్యాయ వ్యవస్థని రాజ్యాంగ వ్యవస్థకు రక్షకుడని అటువంటి అధిపతిపై రాకేష్ కిషోర్ అనే న్యాయవాది దాడికి యత్నించడం చాలా విచారకరమని ఆ దాడిని ఖండిస్తున్నామని అన్నారు. అతన్ని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి వెంటనే సస్పెండ్ చేసి విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొడ్డు వరాహ నరసింహమూర్తి, జాయింట్ సెక్రటరీలు పి.జానకి, ఎన్. శేషు కుమార్, ట్రెజరర్ చింతపల్లి శ్రీనివాసు, సీనియర్ న్యాయవాదులు ఆర్. ఆర్. కె, కొండేపూడి భరత్ కుమార్, లఖాన్ పద్మ కమల కుమారి, కె వి వి సత్యనారాయణ, సూరంపూడి గంగాధరం, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ములకల శ్రీహరి, దొమ్మాలపాటి సత్యనారాయణ, బొడ్డ పాటి సురేష్ కుమార్, ఎస్. బి ఎస్ కుమార్ స్వామి,కాకినాడ శ్రీనివాస్ రావు, జూనియర్ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు,మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు

## కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి అరుదైన గౌరవం

**జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా 'స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర' అవార్డు**



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

కొత్తపేట – ప్రభుత్వ ఆసుపత్రికి అరుదైన గౌరవం దక్కింది. జిల్లా స్థాయిలో అందించే ప్రతిష్టాత్మక 'స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర' అవార్డును ఈ ఆసుపత్రి కైవసం చేసుకుంది. జిల్లాలో ఈ పురస్కారాన్ని దక్కించుకున్న ఏకైక ఆసుపత్రి ఇదే కావడం విశేషం. ?ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జి. దుర్గాప్రసాద్, జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మెమెంటోతో పాటు ప్రశంసా పత్రాన్ని ఆసుపత్రి సిబ్బందికి అందజేశారు. ఆసుపత్రిలో అందిస్తున్న మెరుగైన సేవలు, పరిశుభ్రత, నిర్వహణకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. ఈ ఘనతపై ఆసుపత్రి సిబ్బంది, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## రావులపాలెంలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ సెలక్షన్స్



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం – మండల స్థాయి స్కూల్ గేమ్స్ నిర్వహణ మండల కోఆర్డినేటర్ సమక్షంలో, రావులపాలెం జడ్పీ బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్లో మంగళవారం ఘనంగా ప్రారంభమైనాయి. ఈ పోటీల్లో రావులపాలెం మండలంలో గల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి సుమారు 350 మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. ఈ పోటీలను జడ్పీ బాయ్స్ హై స్కూల్ హెచ్ఎం, పాఠశాల చైర్మన్, స్థానిక నాయకులు ప్రారంభించారు. మంగళవారం మొదటిరోజు కావడంతో బాయ్స్ అండర్–14, అండర్–17 విభాగాల్లో వాలీబాల్, కబడ్డీ, కోకో, చెస్, బ్యాడ్మింటన్, యోగ మొదలైన విభాగాల్లో విన్నర్స్, రన్నర్స్ సెలెక్టుయ్యడం జరిగిందని, ఈ పోటిల్లో ప్రతిభ కనబరిచిన వారిని సెలెక్ట్ చేసి వారిని మండల టీమ్ ఏర్పాటు చేసి డివిజన్ స్థాయి కి పంపించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నందం సత్యనారాయణ, గర్ల్స్ హై స్కూల్ చైర్మన్ సోమేశ్, ఎంఈఓ శ్రీనివాసరాజు, అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానకి దేవి, జ్ఞానేశ్వరి, ఎండిఓ సుబ్రహ్మణ్యం, కె.వి సత్యనారాయణ రెడ్డి, పడాల బులి కొండారెడ్డి, జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ సూర్యనారాయణ రెడ్డి , ప్రజాప్రతినిధులు చిన్నం శ్రీనివాస్ రెడ్డి , జక్కంపూడి బాలాజీ, బద్రి, పాల్గొన్నారు.

## రావులమ్మ ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ



ఆలమూరు ప్రజాభూమి

మండల కేంద్రంలోని శ్రీరావులమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి మండల కేంద్రానికి చెందిన కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రముఖ పారిశ్రామిక వేత్త వంటిపల్లి పాపా రావు దంపతులు హాజరై భూమి పూజ చేశారు. ఇందుకు శైవాగమ సహస్రాధిక ప్రతిష్టాచార్య పెనికేరుకు చెందిన బ్రహ్మశ్రీ కాళ్ళకూరి దుర్గాప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈయన సోదరుడు ఆలమూరుకు చెందిన కాళ్లకూరి సూరిపండుల బ్రహ్మత్వంలో ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ వేదుల లక్ష్మణ శర్మ నేతృత్వంలో శ్రీరావులమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ నిమిత్తం జీర్ణోద్ధారణ, గణపతి పూజాదిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే అమ్మవారిని బాలాలయంలో ప్రతిష్టించి మళ్లీ నూతన ఆలయంలో ప్రతిష్టించే వరకు ఇందులోనే అమ్మవారికి అర్చనలు, ఉత్సవాలు జరుగుతాయని అర్చ కులు తెలిపారు. ఈ సందర్భంలో అమ్మవారికి పుట్టింటివారు, అత్తింటి వారుగా ఉన్న కుటుంబాల వారు చలివిడి, పానకాలు సమర్పించారు.

## ఆలయానికి ఏసీ బహూకరించిన రిటైర్డ్ హెచ్ఎం

ఆలమూరు ప్రజాభూమి

మండల కేంద్రంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత నవ జనార్ధన స్వామి ఆలయానికి రూ. 65 వేల విలువ గల ఏసీ ని బహూకరించారు. ఆలయ గర్భాలయంలో ఏసీ లేకపోవడాన్ని గుర్తించిన మండలంలోని పెనికేరుకు చెందిన అంగర శ్రీనివాస చార్యులు (రిటైర్డ్ హెచ్ ఎం) ఆలయానికి ఏసి బహుకరించాలని రూ. 65000 తో కొనుగోలు చేసి మంగళవారం ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఆలయ కార్యనిర్వహణాధికారి బి.నరేంద్ర కుమార్ లకు అందజేశారు. ఆలయానికి ఏసి బహుకరించిన శ్రీనివాసా చార్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు అంగర భగవాన్ ఆచార్యులు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు బొబ్బా రాంబాబు, అయినవిల్లి శ్రీనివాస్, ఏలూరు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI NO:APTEL/25/A1219 Phone No. Cell : 9502116677

## అపరిమితమైన విషయపరిజ్ఞానమే తాము ఎంచుకున్న రంగంలో నిష్ణాతులను చేస్తుంది : ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజాభూమి ఏలూరు

అపరిమితమైన విషయఅవరిమితమైన విషయపరిజ్ఞానమే పరిజ్ఞానమే విద్యార్థులను భవిష్యత్తులో తాము ఎంచుకున్న రంగంలో నిష్ణాతులను చేస్తోందని ఏపి శాసన సభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు సూచించారు. ఏలూరులోని ఇండోర్ స్టేడియంలో మంగళవారం కెవిల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యూచర్ లీడర్స్ మీట్ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ జీవితంలో ఎన్నో ఆటుపోట్లు చూశామని, తద్వారా పోరాట పటిమను నేర్చుకున్నామన్న ఆయన విద్యార్థులు కూడా చిన్న వయసు నుండే పోరాటే తత్వాన్ని అలవాటు చేసుకోవాలని హితవు పలికారు. ఓపిక, సహనంతో చేసే ఏ పనైనా సత్ఫలితాన్ని ఇస్తోందని, దానికి కష్టంత ధైర్యాన్ని జోడిస్తే గెలుపు సునాయాసంగా లభిస్తుందని అభిప్రాయపడ్డారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ భావితరాలకు ఆదర్శప్రాయమైన ఆలోచనలను ఆవిష్కృతపరిచే విధంగా యువత ముందుకెళ్ళాలని అవిశ్రాంతంగా తమ ఆకాంక్షల సాధన కోసం నిరంతరం పాటుపడాలని హితవు పలికారు. సినిమాల్లో ట్రిబుల్ ఆర్‌కు ఎంత క్రేజ్ ఉందో ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ ట్రిబుల్ ఆర్‌కు అంతే క్రేజ్ ఉందంటూ వ్యాఖ్యానించారు. రేపటి తరానికి, భావి సమాజానికి నేటి యువత ఆలోచనలెంతో కీలకమని పేర్కొన్న ఎమ్మెల్యే చంటి వయసుతో పాటూ ఆలోచనా స్థాయిని కూడా పెంపొందించుకోవాలని సూచించారు. అభివృద్ధిని విస్తృతం చేసే ఆలోచనలకు అద్దుకట్టే లేదంటూ తనలోని హితోభిలాషను వ్యక్తం చేసిన ఎమ్మెల్యే స్ఫూర్తిదాయకమైన విధానాలు, స్పష్టమైన ప్రణాళికలతో విద్యార్థులు ముందుకెళ్ళాలని సూచించారు. కార్యక్రమంలో కెవిల్ యూనివర్సిటీ డైరెక్టర్ జె. శ్రీనివాస్, శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజిఎం వివి రాంబాబు పాల్గొన్నారు.

## ఎస్టీ కమిషన్ కు ఏజెన్సీ సమస్యలను వివరించిన సిపిఐ(ఎంఎల్) ప్రజా పంథా



ప్రజాభూమి, బుట్టాయగూడెం.

ఏజెన్సీ ప్రాంతంలోని వివిధ సమస్యలను సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. మండలంలోని కోట రామచంద్రపురం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఏలూరు జిల్లా స్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ హాజరయ్యారు. ఈ సమావేశంలో సిపిఐ యం యల్ ప్రజా పంథా ఏలూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ కు పెదవాగు ప్రాజెక్టు గండి నిర్మాణం పూర్తి చేయాలని, 2022గోదావరి వరదలను బట్టిమండలాన్ని యూనిట్ గా, పోలవరం నిర్వాసితులందరికీ అండ్ ఆర్ ఇవ్వాలని, పోడు సాగు దారులకు పట్టాలుఇవ్వాలని, మేడేపల్లి నుండి వసంత వాద వరకు పెదవాగు పరీవాహక గ్రామాల్లో త్రీ ఫేస్ కరెంట్ లైన్ వేసి మంచినీటి సమస్యను పరిష్కరించాలని, రామవరం, నార్లవరం గ్రామ పంచాయితీల ఎర్ర గొడ, గుండ్ల మడుగు గ్రామాలకుఇండ్ల కాలనీ, తాగు నీరు, రోడ్డు, కరెంట్, సమస్య లు పరిష్కరించాలని, అల్లూరి నగర్ పంప్ హౌస్ లో వృధాగా ఉన్న నీటిని లిఫ్ట్ ద్వారా మేడేపల్లి, రామవరం గ్రామ పంచాయతీ గ్రామాలభూములకు సాగు నీరు ఇవ్వాలని, కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ యం యల్ ప్రజా పంథా ఏలూరు జిల్లా కమిటీ కార్యదర్శి ఎస్.కె గౌస్ మాట్లాడుతూ, 2022సం. ప్రాతిపదికగా 18సం.. లు నిండిన పోలవరం ముంపు యువతకు ఆర్, అండ్ ఆర్ వర్తించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోను అమలు చేయాలని, అనేక సం.. లు గా సాగుచేస్తున్న పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని, గుండ్ల మడుగు గ్రామానికి మంచినీరు, రోడ్డు, కరెంట్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సిరికొండ రామారావు, గద్దల ముత్యాల రావు, పోలవరం డివిజన్ పార్టీ కార్యదర్శి కట్టం ముత్యాల రావు, మేడేపల్లి సర్పంచ్, తుర్రం తమ్మయ్య, పి ఓ డబ్ల్యు, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శులు మున్ని, తుర్రం నవీన్, మిరియాల సీతారాముడు,కట్టం అర్జున్, పాయం వెంకయ్య, కలుముల దుర్గా రావు తదితరులు పాల్గొన్నారు

## గిరిజనుల సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలి
### జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్.



ప్రజాభూమి, బుట్టాయగూడెం.

గిరిజనుల సమస్యల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి వెంటనే స్పందించాలని జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ అధికారులను ఆదేశించారు. కోటరామచంద్రాపురంలోని ఐటిడిఏ సమావేశపు హాలులో మంగళవారం గిరిజనులు, గిరిజన సంఘాల ప్రతినిధుల నుండి అర్జీలను హుస్సేన్ స్వీకరించి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం కోసమే జాతీయ ఎస్టీ కమిషన్ పనిచేస్తుందన్నారు. ఇక్కడ తనకు అందిన అర్జీలలో ఎన్నో సంవత్సరాల నుండి అధికారుల చుట్టూ తిరిగినా తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని ఎక్కువమంది గిరిజనులు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఈ విషయంపై హుస్సేన్ స్పందిస్తూ గిరిజనులు తమ సమస్యలను అధికారులకు తెలియజేస్తే పరిష్కారిస్తున్న నమ్మకంతో ప్రభుత్వ కార్యాలయాలకు వస్తుంటారని, వారి సమస్యలు పరిష్కరించకుండా పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం సరికాదన్నారు. అర్హత కలిగి, నిబంధనల మేరకు పరిష్కరించే సమస్యలను వెంటనే పరిష్కరించాలని, అలాకాక గిరిజన సమస్యల పట్ల అలసత్వం వహించే అధికారులపై తగువిధంగా చర్యలు తీసుకుంటామని హుస్సేన్ హెచ్చరించారు. ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ కు అందిన అర్జీలలో ఎక్కువ శాతం పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు సంబంధించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సక్రమంగా అమలు కాలేదని, ఏలూరు జిల్లాలో పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి అమలు చేసేందుకు జూన్, 2017 నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండిన వారిని అర్హులుగా గుర్తిస్తున్నారని, కానీ అల్లూరి మన్యం జిల్లాలో 10. 10.. 2022 నాటికి 18 సంవత్సరాలు వయస్సు నిండిన యువతను ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి అమలుకు అర్హులుగా గుర్తిస్తున్నారని, ఏలూరు జిల్లాలో కూడా అదే విధానాన్ని అమలు చేయాలని కోరారు. గిరిజన గ్రామాలలో భూ సేకరణ సమస్యలు, గిరిజన, గిరిజనేతర భూ తగాదా సమస్యపై ప్రజలు కమిషన్ సభ్యులకు అర్జీలు అందించారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు తగురీతిన న్యాయం చేసి, అర్హులందరికీ పూర్తిస్థాయిలో ఆర్ అండ్ ఆర్ అమలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులను హుస్సేన్ ఆదేశించారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాలకు 2024 జులై లో వచ్చిన వరద ఉధృతికి పెదవాగు ప్రాజెక్ట్ కు గండి పడడంతో ఎన్నో కుటుంబాలు ఇళ్ళు, పాడిపశువుల ఆస్తుల కోల్పోయ్యారని, వారికి నష్ట పరిహారం అందలేదని, దెబ్బతిన్న పెదవాగు ప్రాజెక్ట్ కు మరమ్మతులు చేయించాలని కోరగా, హుస్సేన్ స్పందిస్తూ పెదవాగు ప్రాజెక్ట్ కు సంబంధించి 80 శాతానికి పైగా ఆంధ్రప్రదేశ్ లో ఉందని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టారని, త్వరలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటారన్నారు. కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ రాములు నాయక్, జంగారెడ్డిగూడెం ఇంచార్జ్ ఆర్డీఓ ఎం. ముక్కంటి, ట్రాన్స్కో ఎస్‌ఈ సాల్మన్ రాజు, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యనారాయణ, భూసేకరణ అధికారులు, గిరిజన ప్రాంతాలకు చెందిన తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఐక్యంగా ఉరుసు జరుపుకోవడం అభినందనీయం
### -మున్సిపల్ కమిషనర్, డి.ఎస్.పి లు-ఆకట్టుకున్న ఖవ్వాలి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణ సమీపంలోని లేపాక్షి మండలం నాగేపల్లి వద్ద వెలసిన పీర్ భక్తర్ వలి ఉరుసు మహోత్సవాలను కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి ఐక్యంగా జరుపుకోవడం అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, డి.ఎస్.పి కెవి మహేష్ లు పేర్కొన్నారు. గత మూడు రోజులుగా ఉరుసు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా సోమవారం రాత్రి ముగింపు కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్, డీఎస్పీ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పీర్ భక్తర్ వలి కమిటీ అధ్యక్షులు మక్బియార్ ఖాన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 23 సంవత్సరాలుగా కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి ఉరుసు ఉత్సవాలను నిర్వహించుకోవడం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమన్నారు. ముఖ్యంగా కమిటీలో ముస్లిం సోదరుల కన్నా హిందూ సోదరులే ఎక్కువగా ఉన్నప్పటికీ వారు కూడా ఎంతో భక్తి శ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొని విజయవంతం కావడానికి కృషి చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇదే సందర్భంగా పోలీసు శాఖ తరఫున దర్గా కమిటీ సభ్యులందరినీ డి.ఎస్.పి మహేష్, సిఐలు అబ్దుల్ కరీం, జనార్దన్ లు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు. అదేవిధంగా పెనుకొండ బాబాయ్ స్వామి వంశీకులు సయ్యద్ అబ్దుల్ రహమాన్ సాబ్ గురువును ఘనంగా సన్మానించారు. అనంతరం దర్గా కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమానికి పాల్గొన్న ముఖ్య అతిథులకు, కార్యక్రమం విజయవంతానికి సహాయ సహకారాలు అందించిన వారందరికీ ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగా కర్ణాటక రాష్ట్రం టూంకూరు కు చెందిన అర్షియానాజ్, బెంగళూరుకు చెందిన షాబాజ్ దరాజ్ వారిచే ఏర్పాటు చేసిన ఖవ్వాలి అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ ఉపాధ్యక్షులు వెంకటరమణప్ప, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, మహమ్మద్ షరీఫ్, సమీవుల్లా, బాబాజాన్, క్రిష్ణప్ప, నరసింహప్ప, ఆయిల్ సున్నతుల్ జమాత్ అధ్యక్షులు మహబూబ్ దౌలా, డాక్టర్ వారిస్, షబ్బీర్, జబీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన..తమ్మిశెట్టి అమర్,కిరణ్ సాయి
### తిరిగి పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో సొంతగూటికి చేరిన తమ్మిశెట్టి అమర్, కిరణ్ సాయి

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం 37వ వార్డుకు చెందిన తమ్మిశెట్టి అమర్,కిరణ్ సాయి లు కొన్ని అనివార్య కారణాలవల్ల గత వైసీపీ పార్టీ లో చేరడం జరిగింది. అయితే వారికి వైసీపీ పార్టీలో వారికి అక్కడ సముచిత స్థానం లేకపోవడంతో తిరిగి టిడిపి ధర్మవరం నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది.పార్టీలో చేరిన అనంతరం పరిటాల శ్రీరామ్ ను ఘనంగా సత్కరించిన తమ్మిశెట్టి అమర్, కిరణ్ సాయి, అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీలో ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని భరోసా కల్పించారు. అనంతరం తమ్మిశెట్టి అమర్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ కోసం నా వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో చారు గుండ్ల ఓం ప్రకాష్,స%%దా రాఘవ,కొత్తపేట అది,బిల్లే రామకృష్ణ,బిల్లే శివకృష్ణ,లక్ష్మణ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ వారియర్' అవార్డు గ్రహీతకు అభినందనలు

ప్రజాభూమి,గుంతకల్లు ప్రతినిధి:



స్వచ్ఛ వారియర్ అవార్డును అందుకున్న స్థానిక మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుడు ఎం. లింగమూర్తిని మున్సిపల్ కమిషనర్, అధికారులు, సిబ్బంది అభినందించారు. ఈ మేరకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో సోమవారం అనంతపురం నగరంలోని అలెగ్జాండర్ లగ్జరీ హోటల్లో స్వచ్ఛ వారియర్ జిల్లాస్థాయి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, అనంతపురం నగర కార్పొరేషన్, జిల్లాలోని పలువురు మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుంతకల్లు మున్సిపాలిటీలో పారిశుద్ధ కార్మికుడిగా పనిచేస్తున్న ఎం. లింగమూర్తి స్వచ్ఛ వారియర్ అవార్డును ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని లింగమూర్తిని మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ నయూమ్ అహ్మద్, అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీదేవి, అధికారులు, సిబ్బంది అభినందించారు.

## ఆశ వర్కర్ల సమస్యలపై ధర్నా..

పోలవరం,ప్రజాభూమి ప్రతినిధి :



మండలంలో ఎల్ ఎన్ డి పేట, వింజరం పిహెచ్ సి ల్లో ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ మంగళవారం ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించి, వైద్యాసిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు కె.పోశమ్మ మాట్లాడుతూ పాలక ప్రభుత్వం ఆశా వర్కర్లకు కనీస వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చి 17 మాసాలైనా నేటి వరకు వేతనము పెంపు జరగలేదని, ఈ కాలంలో పని భారం ఒత్తిడి వల్ల అనారోగ్యాలు పాలై ఆశా వర్కర్లు మరణిస్తున్నారన్నారు. మరణించిన ఆశ వర్కర్లకు మట్టి ఖర్చులు ఇవ్వాలని కోరారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ఏజెన్సీ ప్రాంతాల్లో గత ముప్పై ఏళ్ల నుండి ప్రజలకు సేవలు అందిస్తున్నారని,ఆశ వర్కర్ల తో పాటు సమానంగా సేవలందిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అతి తక్కువ వేతనాలతో చాకిరీ చేయించుకుంటుందని ఆమె అన్నారు. సమావేశాల పేరుతో అనేక సందర్భాల్లో పీహెచ్ లకు రప్పిస్తున్నారని, తమకు వచ్చే వేతనాలు ప్రయాణాల ఖర్చులకే ఎక్కువ అవుతుందని, పెరిగిన ధరల భారంతో చాలీచాలని వేతనాలతో ఆశ వర్కర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధంలేని పనులు తో 24 గంటలు విధులకే పరిమితమై సేవలందిస్తు అనారోగ్యాల పాలైన కనీసం సెలవుల కోసం అధికారులు ఎం చెప్తే ఆ పని చేయాల్సివస్తుందని ఆమె అన్నారు.ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్ లు వేతన పెంపుదల, మరణించిన ఆశ వర్కర్లకు మట్టి ఖర్చులు, రాజకీయ తొలగింపులు, వేధింపులు ఆపాలని, ఆశ వర్కర్ల నియామకాల్లో రాజకీయ జోక్యం లేకుండా మెరిట్ లిస్టు ప్రకారంగా వర్కర్లను విధుల్లోకి తీసుకోవాలని, రికార్డులు, ఇవ్వాలని ఈ సందర్భంగా ఆమె డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు కుసుమ, రామలక్ష్మి, భవాని, బంగారు తల్లి, వెంకటలక్ష్మి, జయలక్ష్మి, వీరలక్ష్మి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం నిలబడిన వారికి అండగా ఉంటాం
### – కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి భరోసా

ప్రజాభూమి, వేంపల్లె



కష్టకాలంలో పార్టీ కోసం నిలబడిన ప్రతి కార్యకర్తకు ఎల్లవేళలా అండగా ఉంటామని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి భరోసా ఇచ్చారు. సోమవారం మండలంలోని ఇడుపులపాయ గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు ఎంపీ అవినాష్ రెడ్డిని కలిశారు. అనంతరం ఎంపీని శాలువతో ఘనంగా సత్కరించారు. అలాగే తమ గ్రామంలో నెలకొన్న ఆయా సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎంపీ ఆయా సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు కావలి క్రిష్ణతేజ, పోతిరెడ్డి శ్రావణ్, గోపీనాథ్, సుకరణ, సుధాకర్, చంద్రశేఖర్, రామాంజీ, లోకేష్, అంజీ, శివశంకర్, కృష్ణయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యాన్ని అరికట్టడంలో కూటమి ప్రభుత్వం విఫలం
### - వైసిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షుడు వై. రాజశేఖర్ రెడ్డి ధ్వజం



ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:

కల్తీ మద్యాన్ని అరికట్టడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైసిపి ఐటివిభాగం జిల్లా అధ్యక్షుడు వై. రాజశేఖర్ రెడ్డి ధ్వజమెత్తారు. ఈ మేరకు మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్రంలో కల్తీమద్యం ఏరులై పారుతోందన్నారు. గుంతకల్లులో కల్తీమద్యం తాగి పెద్దన్న మృతి చెందాడన్నారు. ఈయన మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.గుంతకల్లు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో కల్తీమద్యం ఏరులైపారుతుందని అన్నారు. ఇది ముమ్మాటికి కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వలన జరిగిందన్నారు. తక్షణమే ఎక్సైజ్ శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.అడుగడుగునా బెల్టు షాపులు తెరిచి అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు సాగిస్తూ ప్రభుత్వం దగ్గరుండి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే మొలకల చెరువు వద్ద టీడీపీ నాయకుల అక్రమ కల్తీ మద్యం తయారీకేంద్రం వెలుగు చూసింది.. దీన్నిబట్టి రాష్ట్రంలో కల్తీ మద్యం ఎంత విచ్చలవిడిగా దొరుకుతోందో ఇట్టే అర్థమవుతుందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచి ప్రజల ఆరోగ్యం కోసం ఆసుపత్రులను బాగుచేయాలని కోరారు.కల్తీ మద్యం తాగి చనిపోయిన వ్యక్తుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు నారప్ప, ఏకాంత రెడ్డి, వెంకట్ నాయక్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బస్ స్టాండ్ పరిసర ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు

జంగారెడ్డిగూడెం ప్రజాభూమి



జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ నేరాల నియంత్రణ మరియు అనుమానాస్పద కార్యకలాపాలను అరికట్టే లక్ష్యంతో జంగారెడ్డిగూడెంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీలను జంగారెడ్డిగూడెం డీఎస్పీ యు. రవిచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. వి. సుభాష్ ఎస్ఐ జబ్బార్ మరియు ప్రత్యేకంగా డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు ప్రధానంగా జంగారెడ్డిగూడెం బస్ స్టాండ్ పాటు పరిసర ముఖ్య ప్రాంతాలలో ఈ తనిఖీలు చేపట్టారు డాగ్ స్క్వాడ్‌ను ఉపయోగించి బస్ స్టాండ్‌లోని ప్రయాణికుల లగేజీలు పార్సిల్ ప్రాంతాలు మరియు అనుమానాస్పద వస్తువులను క్షుణ్ణంగా పరిశీలించారు ప్రజల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు బస్ స్టాండ్ పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులను ఆపి విచారించడం జరిగింది భద్రతా చర్యలు ప్రజలలో భద్రతా భావాన్ని పెంపొందించడం నేరాల నివారణ ముఖ్యంగా రవాణా కేంద్రాలలో జరగడానికి అవకాశం ఉన్న అసాంఘిక కార్యకలాపాలు మాదక ద్రవ్యాల రవాణా మరియు దొంగతనాలను నివారించడం పోలీసు సిబ్బందిని ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంచడం మరియు డాగ్ స్క్వాడ్‌ను సమర్థవంతంగా వినియోగించడం పోలీస్ ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ తనిఖీలు శాంతిభద్రతల పర్యవేక్షణలో ముఖ్యంగా రద్దీ ప్రాంతాలలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తాం అని జంగారెడ్డి గూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం సుభాష్ తెలియచేసినారు

## అక్టోబర్ 11, 12 తేదీల్లో ఛాంబర్స్ కళాశాల స్వర్ణోత్సవ సంబరాలు
### అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలి
### కళాశాల చైర్మన్ కె. వి. ఆర్ నరసింహారావు

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు



పాలకొల్లు పట్టణంలో ప్రముఖ విద్యా సంస్థగా పేరుందిన ఛాంబర్స్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు ఈనెల 11, 12వ తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహించను నట్టు కళాశాల కమిటీ చైర్మన్ కెవిఆర్ నరసింహారావు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు చాంబర్స్ కళాశాల ల సమావేశ భవనంలో మంగళవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో చైర్మన్ నరసింహారావు మాట్లాడారు. ఈ ఉత్సవాల సందర్భంగా కళాశాల సాధించిన ప్రగతిని వివరించడం, అభివృద్ధి కృషి చేసిన దాతలు విశ్రాంత ప్రిన్సిపాల్లను, అధ్యాపకులను ఘనంగా సత్కరించడం జరుగుతుందని నరసింహారావు తెలిపారు. ఈ వేడుకలకు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, స్థానిక మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ,ఎమ్మెల్సీ పాక సత్యనారాయణ, ఎమ్మెల్యేలు బొమ్మిడి నాయకర్, పితని సత్యనారాయణ ముఖ్య అతిథులుగా ఆహ్వానించినట్లు తెలిపారు. కళాశాల ప్రాంగణంలో రూ. 2.50కోట్ల తో నిర్మించిన గోల్డెన్ జూబ్లీ కాంప్లెక్స్ ను మంత్రి లోకేష్ తో ప్రారంభోత్సవం, రూ. 2 కోట్లతో నిర్మించనున్న పెరల్ జూబ్లీ బిల్డింగ్ కు కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ చేత శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చైర్మన్ నరసింహారావు వివరించారు. 8వ తేదీన 2: 30 గంటలకు పాలకొల్లు గాంధీ బొమ్మ సెంటర్లో స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందని నరసింహారావు వివరించారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పూర్వ విద్యార్థులు, అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నరసింహారావు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కరస్పాండెంట్ నాగేంద్ర కుమార్, దేవరపు లక్ష్మీనారాయణ, కొమ్ముల మురళీకృష్ణ, డాక్టర్ పి బి ఎస్ మూర్తి, ఎం సీతారామారావు, వట్టం గణేష్, ప్రిన్సిపాల్ డి వెంకటేశ్వరరావు, కేవిన్ నరసింహారావు, యాతం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 14

బుధవారం , 8 అక్టోబర్, 2025

## వాల్మీకి మహర్షి జీవితం స్ఫూర్తిదాయకం

**ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

**ప్రజాభూమి ఏలూరు జిల్లా ప్రతినిధి**




కృషి ఉంటే మనుషులు ఋషులౌతారు, మహాపురుషులవుతారన్న మాటలకు వాల్మీకి మహర్షి జీవితం ఒక ప్రత్యక్ష నిదర్శనం అన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ మాట్లాడుతూ రామాయణ మహా కావ్యాన్ని రచించిన వ్యక్తిగా ప్రతి హిందువు పూజించాల్సినమహా ఋషి వాల్మీకి అని, అయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం తెలిపారు.వేట వృత్తిగా అడవుల్లో బోయవాడిగా జీవిస్తున్న సమయంలో.. ఒక ప్రాణం తీయడం ఎంత తప్పో తెలుసుకుని ఘోర తపస్సు చేసి, ఋషిగా మారిపోయిన వాల్మీకి చరిత్ర అందరూ తెలుసుకోవాలన్నారు. మహర్షిగా మారిన తర్వాత 23 వేల శ్లోకాలు, 4 లక్షల ఎనభైవేల పదాలతో రామాయణ మహా కావ్యాన్ని రచించి, కోట్లాదిమంది భారతీయులకు ఇదిగో, ఇదీ రాముడంటే, ఇదీ రాముని చరిత్ర అని తెలియచేసిన గొప్ప మనిషి వాల్మీకి. ధర్మం, నీతి, స్నేహం, కుటుంబ విలువలను మనకు నేర్పే ఒక అద్భుత పాఠం రామాయణం. అటువంటి మహా గ్రంథాన్ని కోట్లాది హిందువులకు కానుకగా ఇచ్చిన ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నట్లు తెలిపారు.వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించి, నిర్వహిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బోయ, వాల్మీకి కులస్థుల విజ్ఞప్తి మేరకు యువనేత నారా లోకేష్ గారు హామీ ఇచ్చిన విషయం, అందుకు అనుగుణంగా గత ఏడాది అక్టోబర్ లో ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన విషయాన్ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## అనంత కలెక్టర్ దృష్టికి రాప్తాడు నియోజకవర్గ సమస్యలు

**మూడు మండలాల పరిస్థితిని వివరించిన ఎమ్మెల్యే పరిటాల సునీత**

**ప్రజాభూమి, అనంతపురము**



రాప్తాడు నియోజకవర్గంలోని సమస్యలను ఎమ్మెల్యే పరిటాల సునీత అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆనంద్ తో ఆమె మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాల సమస్యలను వివరించారు. ఇటీవల పెండింగ్ లో ఉన్న పనుల గురించి కూడా కలెక్టర్ కు తెలిపారు. హంద్రీనీవా ద్వారా నీరు అందించాల్సిన ప్రాంతాల గురించి, ఇళ్ల నిర్మాణం, కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు వంటి వాటి గురించి కలెక్టర్ తో చర్చించారు. అన్ని అంశాల మీద కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలని ఎమ్మెల్యే సునీత కలెక్టర్ ను కోరారు.

## అలరించిన నాట్యం..ప్రశంసలు అందజేసినమంత్రి

**ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి**




శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి లో శిల్పారామం లో జరిగిన స్వచ్ఛ అవార్డ్స్ కార్యక్రమంలో ధర్మవరం పట్టణానికి చెందిన మానస నృత్య కళా కేంద్రం అధ్యక్షురాలు ఆర్. మానస వినాయకుని పాటతో నృత్యం చేసిన వైనం అధికారులను అందరినీ ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, కలెక్టర్ శ్యాం ప్రసాద్ లు నాట్యం చేసిన విద్యార్థినీలను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి,ఎమ్మెల్యే, కలెక్టర్ మాట్లాడుతూ, ఇంత చిన్న వయసులో చదువుతోపాటు నృత్యాన్ని కూడా అలవర్చుకొని ఎంతోమందికి ఈ కళను నేర్పించడం నిజంగా అభినందించదగ్గ విషయమని వారు తెలిపారు.ఇప్పటికే కళాకారిని మానస జిల్లాలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా మంచి గుర్తింపు పొందడం పట్ల వారు ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటివారు జిల్లాకే గర్వకారణం అని తెలిపారు. గురువు మానస మాట్లాడుతూ, మాకు కలెక్టర్, మంత్రి,ఎమ్మెల్యే ఇటువంటి అవకాశాన్ని కల్పించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.

## మెరిట్ విద్యార్థులకు బహుమతి ప్రధానం

**శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల యాజమాన్యం**

**ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి**



2వ మరియు 4వ సెమిస్టర్ ఫలితాల నందు మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల యాజమాన్యం బహుమతి ప్రధానం చేసింది.ఈ సందర్భంగా కళాశాల నందు కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి,ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్టాటిస్టిక్స్ సీనియర్ అధ్యాపకులు నరేష్ అతిథిగా హాజరై విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, కళాశాలలో విద్యార్థులను ప్రోత్సహించే విధానాన్ని మొదటగా ప్రవేశ పెట్టిన స్టాటిస్టిక్స్ అధ్యాపకులు నరేష్ మరియు కంప్యూటర్ అధ్యాపకులు శామీర్ భాష అని, ఈ సాంప్రదాయాన్ని మున్ముందు కూడా కొనసాగిస్తామని వారు తెలిపారు. మార్కులతో పాటు సబ్జెక్ట్ నాలెడ్జ్ పెంచుకున్నప్పుడే ఈ పోటీ ప్రపంచంలో మనుగడ సాగించడం సాధ్యం అవుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ రమేష్,అధ్యాపకులు కృష్ణయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యాన్ని అరికట్టుటలో అధికారులు మరింత కృషి చేయాలి

**అనంతపురం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ సూపర్డెంట్ శ్రీరామ్**

**ప్రజాభూమిధర్మవరం ప్రతినిధి**



అక్రమ మద్యాన్ని అరికట్టుటలో అధికారులు మరింత కృషి చేయాలని అనంతపురం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ సూపర్డెంట్ శ్రీరామ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు ధర్మవరం పట్టణంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.తదుపరి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం కార్యాలయంలో అధికారులతో, ఇబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. తదుపరి వారు మాట్లాడుతూ, స్పూరియస్ లిక్కర్ ఎక్కడ ఉన్న కేసులు నమోదు చేయాలని, ఎన్డిపిఎల్ కేసులు, నాటు సారా కేసులు నమోదు చేయాలని, దాడులు విరివిగా చేయాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ చంద్రమణి,సబ్ ఇన్స్పెక్టర్ చాంద్ భాష ,సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## నారాయణ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**–ఎంఈఓకు విన్నవించిన పి.డి.ఎస్.యూ.**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



విద్యార్థులకు స్కాలర్ షిప్పులు ఇస్తామని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఈ నెల 5న పరీక్ష నిర్వహించిన నారాయణ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్ యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం పీడీఎస్ యూ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి గంగప్పకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ, ఈ నెల 5న నారాయణ పాఠశాల పరీక్ష కేంద్రంగా విద్యార్థులకు స్కాలర్ షిప్ లు ఇస్తామని, మంచి మార్కులు వస్తే నారాయణ విద్యాసంస్థల్లో అడ్మిషన్ చేసుకుంటామని ఈ పరీక్ష నిర్వహించడం చాలా దారుణమన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాల, యాజమాన్యాలు ఇతర పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎలాంటి పరీక్షలు నిర్వహించకూడదని, అయితే నిబంధనలకు తుంగలో తొక్కి పరీక్ష నిర్వహించడం సరికాదన్నారు. విద్యార్థుల మొబైల్ నంబర్లు, అడ్రస్ కోసమే నారాయణ విద్యాసంస్థలు ఈ పరీక్ష నిర్వహించిందన్నారు. విద్యార్థులకు ముందస్తు అడ్మిషన్లు సంస్థలో నిర్వహించడం కోసం, విద్యాసంస్థల ప్రచారాల కోసం ఈ రకంగా విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించి వారి వద్ద వేల రూపాయల డబ్బులను ఫీజుల రూపంలో గుంజుకోవడం జరిగిందని ఆరోపించారు. ఈ రకంగా విద్యార్థులకు పరీక్ష నిర్వహించి అడ్మిషన్లు, ప్రచారాలు నిర్వహిస్తున్న నారాయణ విద్యాసంస్థలపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ఈ రకంగా నారాయణ పాఠశాలలోనే ఇతర పాఠశాల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ముందస్తు అడ్మిషన్ల క్యాంపెయిన్ నిర్వహించిన వారి పైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు నందీష్, నాగేంద్ర, లక్ష్మీపతి, మంజునాథ్, నాజీర్ తదితరులు పాల్గొన్నారు.

## మహర్షి వాల్మీకి విగ్రహానికి హరీష్ బాబు నివాళులు



**మహర్షి వాల్మీకి యావత్ సృష్టికే ఆదర్శప్రాయుడు**

**వాల్మీకి బోయ సమాజ సమస్యలను మంత్రి సత్యకుమార్ దృష్టికి**

**వాల్మీకి ఆచారాలు ఈ రోజూ సమాజానికి దారిదీపాలు**

**వాల్మీకి మహర్షి బోధనలు మానవతా మార్గం చూపుతున్నాయి..హరీష్ బాబు వ్యాఖ్యలు**

**ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి**

రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఉన్న మహర్షి వాల్మీకి విగ్రహానికి ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి యావత్ సృష్టికే ఆదర్శప్రాయుడు అని,ఆయన మనకు కుటుంబ విలువలు, మానవతా సూత్రాలు నేర్పిన మహానుభావుడు అని అన్నారు. భారతీయ సంస్కృతికి, హిందూ సమాజానికి మూల స్తంభంగా నిలిచిన మహర్షి వాల్మీకి ఆచారాలు, ఆలోచనలు ఈ రోజు కూడా సమాజానికి దారిదీపాలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. మహర్షి వాల్మీకి ఆది కవిగా విశ్వప్రసిద్ధి చెందారని ఆయన రచించిన రామాయణం మానవజీవితానికి ధర్మబోధనలను అందించే ఆదికావ్యమని తెలిపారు. రత్నాకరుడు నుండి మహర్షిగా మారిన వాల్మీకి జీవితం మనకు పశ్చాత్తాపం, తపస్సు,సత్యనిష్ఠ ద్వారా వ్యక్తిలో మహత్తర మార్పు సాధ్యమని నిరూపించిందని అన్నారు.ప్రతి మనిషిలోని మంచితనాన్ని వెలికితీయగల శక్తి వాల్మీకి బోధనల్లో నిక్షిప్తమై ఉందని, ఆయన ఆలోచనలు నేటి తరానికి స్ఫూర్తినిచ్చే మార్గదర్శకాలు అని అభిప్రాయపడ్డారు.

?రాయలసీమ ప్రాంతంలో వాల్మీకి వారసులు (వాల్మీకి /బోయ కమ్యూనిటీ) దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లి ఈ సమాజానికి న్యాయం జరిగేలా వాల్మీకి బోయ సమాజ అభ్యున్నతికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.సమాజం అభివృద్ధి చెందాలంటే విద్య, ఉపాధి,సామాజిక సమానత్వం ముఖ్యమని,ఈ దిశగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.మహర్షి వాల్మీకి బోధించిన ధర్మం,సత్యం,సేవా భావం మన ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలో ఉండాలని హరీష్ బాబు పిలుపునిచ్చారు. ఆయన ఆలోచనలు శాశ్వతమైనవని, భారతీయ సంస్కృతిలో వాల్మీకి గారి స్థానం అపూర్వమని పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి చూపిన మార్గం మన దేశానికి ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా బలాన్ని ఇస్తుందని అన్నారు.వాల్మీకి సమాజ అభివృద్ధి కోసం ఇండియా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని హరీష్ బాబు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, పోతుకుంట రాజు, చిన్న లింగమయ్య, చింతలపల్లి కొండయ్య, లక్ష్మీనారాయణ, జింకల రాజన్న, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**ప్రజాభూమి,లేపాక్షి**



మండల కేంద్రమైన లేపాక్షిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ నిసార్ అహ్మద్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కన్వీనర్ నిసార్ అహ్మద్, మండల ఉపాధ్యక్షులు ఆంజనరెడ్డి మాట్లాడుతూ, వాల్మీకి మహర్షి అడుగుజాడల్లో నేటి యువత నడవాలన్నారు. వాల్మీకులను బీసీ జాబితా నుండి ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వాల్మీకులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు మల్లన్న, చలపతి, రామాంజి, నరసింహులు, శివప్ప, శ్యాం ప్రసాద్ రెడ్డి, రవీంద్రారెడ్డి, తిప్పన్న, ఆన్సర్, వెంకటేష్, రామకృష్ణారెడ్డి,మాధవరెడ్డి,ఈడిగ శ్రీనివాసులు తో పాటు పలువురు వైకాపా నాయకులుతో పాటు పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఐచర్

**ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు**

**ప్రజాభూమి, పులివెందుల**



పులివెందుల పట్టణంలోని జేఎన్టీయూ సమీపంలో ద్విచక్ర వాహనాన్ని ఐచర్ ఢీకొనడంతో మోహన్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు ఐ వి ఆర్ సి ఎల్ పనిచేస్తున్న మోహన్ అనే వ్యక్తి తన భార్య అనంతపూర్ నుంచి పులివెందులకు రావడంతో ఆమె కోసం మోహన్ ఆర్టీసీ బస్టాండ్ కు బయలుదేరాడు. అయితే ఐవిఆర్సిఎల్ నుంచి ప్రధాన రహదారిలోకి రావ డంతో రాయలపురం నుంచి పులివెందుల వైపు ఐచర్ వాహనం అతివేగంతో వచ్చి ద్విచక్ర వాహ నాన్ని ఢీకొనంది ఈ ప్రమాదంలో మోహన్ కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న ట్రాఫిక్ సిఐ హాజీవల్లి సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదంలో గాయపడిన మోహన్ ను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మోహన్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ హాజివల్లి తెలిపారు.

## పెండింగ్ లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలి

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



హిందూపురం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలు, వాచ్ మెన్, స్వీపర్లకు పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షులు వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఎంజీఎం పాఠశాలలో ఆయాలు, స్వీపర్లు, వాచ్ మెన్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ పాఠశాలల ఆయాలకు మూడు నెలల నుండి జీతాలు రాలేదని చెప్పారు. అలాగే పాఠశాలల వాచ్ మెన్ లకు నాలుగు నెలల నుంచి జీతాలు పెండింగ్ లో ఉన్నాయని, వారికి వెంటనే వారి ఖాతాలో జీతాలు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయాలకు రూ.6వేల నుండి రూ.12వేలకు జీతం పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి, స్కూల్ ఆయాలు, స్విపర్స్ యూనియన్ నాయకులు నజీర్, మునిరత్న, మాబున్ని, అశ్విని, రేష్మ, తదితరులు పాల్గొన్నారు.

## గుట్కా, హాన్స్ మత్తు లో వరదయ్యపాలెం

**వరదయ్యపాలెం మండలం బత్తలవల్లం కేంద్రంగా గుట్కా, హన్స్ రవాణా**

**ప్రజాభూమిప్రతినిధి – వరదయ్యపాలెం**



తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం బత్తులవల్లం కేంద్రంగా ఓ కాలనీలో ఒక గ్రామస్థుడు కాసులకు కక్కుర్తి పడి గుట్కా వ్యాపారస్తులకు ఇంటిని, గోడౌన్ కు లీసు ఇవ్వగా సదరు గుట్కా వ్యాపారస్తులు భారీ ఎత్తున మత్తుపదార్థాల నిల్వలు చేసి అక్రమ రవాణా బత్తలవల్లం నుంచే తమిళనాడు తిరుపతి నెల్లూరు జిల్లాలకు సరఫరా చేస్తున్నారు.నెలకి నాలుగు ఐదు కంటైనర్లో ద్వారా కోట్లల్లో వ్యాపారం సాగిస్తున్నారు. ఇంత జరుగుతున్న మామూళ్ల మత్తులో అధికారుల మౌనంపై అనుమానాలు సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమిళనాడులో గుట్కా, హాన్స్ లపై నిషేధంతో అధికారుల అండగా రాష్ట్ర సరిహద్దులో జోరుగా మత్తు పదార్థాల విక్రయాలు జరుగుతున్నాయి. సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం బత్తులవల్ల%శీ% గ్రామం కేంద్రంగా మత్తు



పదార్థాల విక్రయాలు అక్రమ రవాణా అధికారుల అండగా మూడు పువ్వులు ఆరు కాయలుగా జోరుగా సాగుతోంది అని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ ఓ గిడ్డంగిలో మత్తు పదార్థాల నిల్వ చేసి, ఇక్కడ నుంచి అటు బెంగళూరు తమిళనాడుకు ఇటు తిరుపతి నెల్లూరు జిల్లాలకు రోజూ సరఫరా చేస్తున్నారు. నిత్యం లక్షల్లో గుట్కా హాన్స్ వంటి మత్తు పదార్థాల వ్యాపారం జరుగుతోంది. తమిళనాడులో గుట్కా హాన్స్ లపై నిషేధం ఉండటంతో సరిహద్దులో శ్రీసిటీ సమీపంలో గల బత్తులవల్లం వద్ద గుడౌన్ లో ఇక్కడ డంప్ చేసి అధికారుల అండదండలతో అన్ని ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు అని గుసగుసలు వినిపిస్తున్నాయి. పట్టపగలే ఇంత భారీ స్థాయిలో నిల్వలు ఏర్పాటు చేసి, ఇక్కడ నుంచి నిత్యం అక్రమ రవాణా చేస్తున్నా అధికారులు మౌనం వహించడం ఈ అనుమానాలకు బలం చేకూరుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏపీలో గుట్కా హాన్స్ లపై నిషేధం లేదని అధికారులు తప్పించుకున్నా, ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తున్న మత్తు పదార్థాల విక్రయాలు అక్రమ రవాణాను చట్ట ప్రకారం అరికట్టే అధికారం, అవకాశం ఉన్నా, అధికారులు మాత్రం దీనిపై చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తుంది. నేరస్తులపై ఉక్కుపాదం, అక్రమాలపై కొరడా అక్రమరవాణాపై దాడులు అంటూ సామాజిక మాధ్యమాల్లో అనుకూల వారితో ప్రచారం చేసుకోవడం తప్ప ఆచరణలో మాత్రం ఒట్టిదే అని ప్రజలు బహిరంగంగా చెబుతున్నారు.ఇకనైనా అధికారులు మామూళ్ల మత్తు విడనాడి, మత్తు పదార్థాల విక్రయాలు అక్రమ రవాణాను నివారించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## అనేపూడిలో క్లిష్టమైన వీధి సమస్యను పరిష్కరించిన ఎంపీడీవో గోవర్ధన్

**ప్రజాభూమిప్రతినిధి(కోకొల్లు సురేష్) – దొరవారిసత్రం**



దొరవారిసత్రం మండలం ఆనేపూడి గ్రామంలో ప్రాథమిక పాఠశాల వెనుక నుండి కొకొళ్ళు వెంకటేశ్వర్లు, మోహన్, హరి ఇళ్ల మధ్య పాటిమిట్టకు వెళ్ళే వీధి విషయంలో మూడు కుటుంబాల మధ్య గొడవలకు కారణమైంది. ఈ గొడవ జిల్లా అధికారులకు ఫిర్యాదుల వరకు వెళ్లి ఒక వర్గం పీజీఆర్ఎస్ లో ఫిర్యాదులు చేయడంతో ఎంపీడీవో లాగిన్ కు రావడంతో సదరు ఫిర్యాదు పై స్పందించిన దొరవారిసత్రం ఎంపీడీవో గోవర్ధన్ సోమవారం గ్రామంలో గొడవలకు కారణమైన ఆనేపూడి గ్రామంలో వీధి వద్దకు చేరుకొని ఇరువర్గాల సమక్షంలో ఆనేపూడి సర్పంచ్ లింగారెడ్డి మురళి రెడ్డి, ఆనేపూడి పంచాయతి కార్యదర్శి మౌణిక , మీజూరు పంచాయతీ కార్యదర్శి మధు, సర్వేయర్ బాలకృష్ణ సహకారంతో క్లిష్టమైన వీధి సమస్యను ఇరువర్గాల ఆమోదయోగ్యంతో ఎంపీడీవో గోవర్ధన్ పరిష్కరించారు. సమస్య పరిష్కరించడంతో గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీడీవో గోవర్ధన్ వెంట మిజూరు పంచాయతీ సెక్రెటరీ మధు, పూలతోట విఆర్వో సుబ్రహ్మణ్యం, సర్వేర్ బాలకృష్ణ, కొత్తపల్లి పంచాయతీ డిడిఓ మాధవి, సర్పంచ్ మురళిరెడ్డి, సీనియర్ టిడిపి నాయకులు మోహన్ రెడ్డి, ఉపాధిహమి ఫీల్డ్ అసిస్టెంట్ ధన, గ్రామస్తులు పాల్గొన్నారు.

**సూపర్ జీఎస్టీ తగ్గింపు పై కరపత్రాలు పంపిణీ**

వీధి సమస్య పరిష్కరించిన అనంతరం ఎంపీడీవో గోవర్ధన్ ఆధ్వర్యంలో కొత్తపల్లి డిడిఓ మాధవి సూపర్ జీఎస్టీ తగ్గింపు పై ఆనేపూడి గ్రామస్తులకు కరపత్రాల పంపిణీ చేసి జీఎస్టీ తగ్గింపు పై ప్రజలకు కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై క్షుణ్ణంగా వివరించారు. జీఎస్టీ తగ్గింపు వలన సామాన్య ప్రజలకు నిత్యావసర సరుకులు ధరలు తగ్గుముఖం పట్టాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల అభివృద్ధికై కట్టుబడి ఉన్నాయని ఈ సందర్భంగా కొత్తపల్లి డి డి ఓ మాధవి తెలిపారు.

## టీడీపీ సీనియర్ నాయకుడు నాగరాజు ను పరామర్శించిన ఎమ్మెల్యే ఆదిమూలం

**ప్రజాభూమిప్రతినిధి – వరదయ్యపాలెం**



వరదయ్యపాలెం మండలం పెద్ద పాండూరు గ్రామానికి చెందిన తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సమాధి నాగరాజు అనారోగ్యంతో బాధపడుతూ తిరుపతి బర్డ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మంగళవారం సాయంత్రం తిరుపతి బర్డ్స్ ఆసుపత్రికి చేరుకొని చికిత్స పొందుతున్న నాగరాజు పరామర్శించారు. నాగరాజు ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి వైద్యుల ద్వారా ఎమ్మెల్యే ఆరా తీశారు. బాధితునికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆదిమూలం సూచించారు. నాగరాజు త్వరగా కోలుకొని మళ్లీ ప్రజా జీవితంలోకి రావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఇలంగోవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.